R. No 1182

Local Records

R. No. 1182

No 35

Contents

[illegible]	౧
మమై వుంన్నది - - - - - -	
కంద్నవోలు తాలూకు శ్రీశైలం	౧
యొకటి కైఫియ్యతు - - - -	
కోయిలకుంట తాలూకు లెక్క సరకైఫియ్యతు	౧ 11
	3

Narrain Rows Callection

in the Ceded Districts

1 Tur Kyfeat of the Camalapur District

2 - - - do - - of the Kalcoontla District

3 Kyfeat of Sreesylum in the Kurnool District

శ్రీ ౨

క్షేత్ర మహత్మ్యము: కమలాపురం

అభినవ జంబూద్వీపమునకు దక్షిణ వారాశి కర్ణాటక దేశమున్కు విఖ్యాతమై వున్నట్టువంటి శ్రీశైల మహాక్షేత్రమునకు దక్షిణ ద్వారంబైన పుష్పగిరి మహాక్షేత్రం పంచక్రోశమధ్యమ సహ్యాచల పర్వతానకు పశ్చిమం మూడు పరువుల దూరమున పాపఘ్ని ౧ పింగళాభ అనే నదికి వృషనామం సామాన్య జనులవల్ల వాడుకోబడిన పాగేరు యీ వుభయ నదుల మధ్యప్రదేశమున కమలాపురం అనే గ్రామము కలదు పుష్పగిరిలో వున్న బ్రహ్మదేవునివల్ల ప్రతిష్ఠితంబైనట్టువంటి కమలేశ్వరుని పరితరాన్కంగా యివ్వేత గ్రామం కట్టించి ఆ దేవున్కి యీ గ్రామం సమర్పించిది గన్కు యీ గ్రామానకు కమలాపురమనే సార్థకనామము ప్రశస్తం అయ్యినది యిందుకు స్కాంద పురాణంలో చెప్పబడినది యేమంటే పూర్వమున బ్రహ్మదేవుడు ప్రజా శ్రిష్టికోరకై ప్రారంభం చేశే సమయమందు యీశ్వరుని మూర్తి తపస్సు శాయడాన్కి నిశ్చయం చేసినవాడై యే స్థలమున తపస్సు చేస్తే త్వరగా సిద్ధి పొందునని విచారించినంత్త యీ ప్రదేశమందల్లి పినాకిని ౧ పాపఘ్ని ౧ కుముద్వతి ౧ పింగళాభా ౧ వల్కలా యీ పంచనదుల సంగమం. యిందుకు తూర్పు కుసుమాచలం అనే అభిధానం కలిగిన పర్వతము యిట్టువంటి దివ్యక్షేత్రము చూచినవాడై సంతోషభరితుండై యీ స్థలమున తపస్సు చేసినట్టైతే సకలమైనట్టువంటి యిష్టార్థములు సాఫల్యమౌతున్నవి యీ స్థలమున తపస్సు చేస్తూ వుండగా యితని వొక్క తపస్సుకు యీశ్వరుడు మెచ్చినవాడై ప్రత్యక్షమై నీకు కావలశ్ని వరము యిస్తాను అనినంత

బ్రహ్మదేవుడు మనవి చేశాడు. సృష్టి చేయడానికి సామర్ధ్యము నాకున్నా,
అయ్యోలాంగున నన్ను తమరు యీస్థలమందు నివాసం చేయవలెన్నది అని బహు
విధాలగాను స్తోత్రం చేశినంతట అదే ప్రకారం యీశ్వరుడు వరము యిచ్చి ఆస్థల
మున యీశ్వరుడు నివాసం చేశినందు చాత యీశ్వరునికి కమలేశ్వరుడనే
నామం కలిగినది యీ దేవుని దేవాలయం మేరుమాచల పర్వతంపై వున్నది.
ఆ దేవునికి పడమరగాను కమలాపురమనే పట్నాం నిర్మాణం చేశి యిచ్చి
నారు మరికొన్ని దినములకు దైత్యులు ప్రాబల్యులై యాగాది క్రియలు జరగ,
కుండా బహువిధాల వుపద్రవములు చేస్తు దేశం ఆక్రమించి వుండగాను దేవ
తలున్ను మునులు రాక్షసుల వుపద్రవానకు నిర్వహించలేక బ్రహ్మదేవుని వద్ద
మొరపెట్టగాను మళ్లా బ్రహ్మదేవుడు యీ రాక్షసుల యొక్క వుపద్రవం పరి
హారం అయ్యేకొరకు యీశ్వరుని కూర్చి దుష్ట నిగ్రహ శిష్ట పరిపాలన కావలెన్నది.
అని తపస్సు చేయగాను యీశ్వరుడు ప్రత్యక్షమై యీశ్వరుడు తనయొక్క
గణములు సహితముగాను వచ్చి దైత్యులతో యుద్ధం చేశె. అంతట్లు దైత్యులు
మహాబలిష్టులై సకలమైన దేవతాసైన్యమును పరాజయాన్ని పొందించి యీ
శ్వరునికిన్ని వుపద్రవం చేశె వేళకు యీశ్వరుడు నిర్వహించలేక పాతాళ
లోకానుకు పోయినందు చాత యీ కమలాపురం గ్రామానికి పడమర పాతా
ళ సోమేశ్వరుడు అని యీశ్వరు నిలయం దేవాలయం కలిగినది మళ్లా
బ్రహ్మదేవుడు యీశ్వరుని కూర్చి యీ దైత్యుల సంహారం యే విధముల చాత
ఆయ్యాని అని మనవి చేయగాను యీశ్వరుడు సంతోషించి నిర్వాకం లేదు
శ్రీ మహావిష్ణు శ్రిష్టి స్తితి సంహారం చేయడానికి కర్తగాడు అతని విచా
రించి రెండోవారి చాత సామర్థ్యం లేదన్ని బ్రహ్మదేవుడు దేవేంద్రుడు

సూర్యచంద్రులు మొదలైన దేవతలున్ను యీశ్వరుడు సమేతముగాను వుత్తరం క్షీరసముద్ర శ్వేతద్వీపానక్కు పోయి శ్రీమహావిష్ణును కొరాచర్చి స్తోత్రం చేశి తమయొక్క యావద్వృత్తాంత్తము మనివి చేశినంత్తట శ్రీమహావిష్ణు సంతుష్టుండై నేను అవతారము చేశి దైత్యులను సంహారం చేశి మీ యొక్క వుపద్రవము పరిహారం చేస్తున్నానని వరము యిచ్చి మీరు మీమీ స్వస్థళం మార్చి పోవలశ్నది అని శెల్వు యివ్వగాను దేవతలు తమ తమ యొక్క స్వస్థళానక్కు ప్రవేశించ్చిన వారైరి. తదనంత్తరం శ్రీ మహావిష్ణు పంచనది సంగమానక్కు పశ్చిమం కమలాపురానక్కు తూర్పున ఆవిర్భూతుండై దైత్యులను తనయొక్క స్వయం పరాక్రమం చాత చక్ర వల్ల దైత్యులను సంహారించి యథాప్రకారం దేవతలుక్కు నిరోపాధిగా చేశి అక్కడ నివాసం చేశ్శినవల్లను శ్రీవరదరాజస్వామి అనే నామాంక్కిత కలిగినది. యీప్రకారం కొంన్నికాలము జరిగిన తరువాత దేవాలయములు మొదలైనవి ఖిలమై పోయును.

2. తరువాత కలియుగములో జనమేజయమహారాజు రాజ్యం పరిపాలన చేస్తువుంది సర్పయాగం యొక్క దోషం పరిహారం కాకొరకు ఆ ఆ మహాక్షేత్రములయందు విష్ణుశివప్రతిష్టలు చెయిస్తు దక్షిణంప్రదేశమున వుండేటువంటి దివ్యమహాక్షేత్రములు శేవించ్చె నిమిత్త్యం కుసుమాచలపర్వతానక్కు ప్రాకృతంవల్ల పుష్పగిరి అనే పర్వతక్షేత్రానము

వచ్చి వ్యాసప్రోక్తమయిన పురాణము మూలంగా శ్రవణమై ఆ పర్వతము యందు చెన్నకేశవస్వామిని ప్రతిష్ఠచేసి ఆ స్థలమున బ్రహ్మవల్ల ప్రతిష్ఠితంబైన కామేశ్వరుడు మొదలైన దేవాలయములున్న జీర్ణోద్ధారం చేయించి కామలాపురానకు తూర్పు వున్న వరదరాజస్వామి దేవాలయమును జీర్ణోద్ధారం చేయించి కమలాపురం గ్రామం యీ వరదరాజస్వామికి కొంత భూమి యితరమైన యీ స్థలమున వుండే దేవాలయములకు కొంత భూమి పోగా కద్మ యావత్తు పుష్పగిరి స్థలమున వుండే కామేశ్వరుని సర్వమాన్యంగా నడుస్త వుండెను.

3. తరువాత మరికొన్ని దినములకు కళికాల చోళమహారాజున్ను అతని వంశమైన కాశ్యపగోత్ర కళికాళాన్వయ-చోళ మహారాజు దేశమందలి కొన్ని హరిహరాదుల దేవాలయములున్ను నవీనం ప్రతిష్ఠచేయించి కొన్ని ప్రాచీనమైనటువంటి దేవాలయములు జీర్ణోద్ధారము చేయిస్త వచ్చినారు. యీ గ్రామములో వుండే దేవాలయమున్న చోళరాయలు జీర్ణోద్ధారము చేయించినారనే వాడుక కలదు. యీ కామలాపురం తాలూకా గ్రామములలో యీ చోళరాయలనాటి ప్రాచీన హళెకన్నడ అక్షరాల శాసనములలో విస్తరించి వున్నది అవి చదవడానకు బహుకఠినము అందులో వొక్క శాసనం తాలూకు తుంజకూరు కామలాపురానకు యీశాన్యం మూడు పరువుల దూరమున తాలూకు మజకూరు మిదతూరు అనే గ్రామానకు తూర్పుగానున్నారు


తాలూకు ఘటమలదిన్నె అనే గ్రామం పొలమేర యీ పొలిమేర
కందున విడదూరు గ్రామ సంమధ శాసనం వుంచెది దిగువ వ్రాశినాను

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

ప్రాచీన నాపాత్రీ చక్రవర్తుల యొక్క పూర్వ చరిత్ర

ఈ శాసనంలో పరిశోధించి చూచినంతట నా బుద్ధికి తోచినది
దినకర కులనందన కాశ్యపగోత్ర కళికాళాన్వయ శ్రీ చోళమహారాజు
రాజాధిరాజ మహారాజా కాళంగపురవల్లభున మహారాజున శు॥ ౧
నిన్న కొండతూరు రాజధాని అనిన్ని వున్నది జనులు చెప్పేది ఈ గ్రామం చో
ళరాయవర్మలనాడు శ్రీ పుష్పగిరి హస్తిశైలమున వుండె వైద్యనాథస్వామి పతితరాన్కి
నడుస్తూ వుండ్రేనని చెప్పుతున్నారు గాని ఈ శాసనంలో దేవునికి నడిచినట్టు
అగపడలేదు ఈ శాసనంలో శక సంవత్సరం లేదు. ఇదిగాక ఇటువంటి
అక్షరాల శాసనం కామలాపురం తాలూకు కసుబా మహదువంర పడిపరవుల
దూరమున వుప్పలూరికి వుత్తరం అరపరువున కానపల్లె చెబరాళు గ్రామకై
త్రమందు శాసనం వున్నది అందులో నున్న దివాకర కులనందన కాశ్య
పగోత్ర కళికాళాన్వయ శ్రీ సిద్ధి చోళ మహారాజు మిరతూరి రాజధాని
అని వ్రాసి వున్నది గాని శకం లేదు ఇదిగా ఇంకొక వఖ శాసనం ఈ
శాసనం వద్దనే రెండో శాసనం అక్షరం శిథిలమైనది అందులో నున్న
దినకరకులనందన కాశ్యపగోత్ర కరికాళాన్వయు అని వున్నది ఇదిగాక
కామలాపురానికి నైఋతి అయిదు పరువులు తాలూకు మజరా ఇందుం
కూరు గ్రామానికి వుత్తరం ఈశ్వరుని దేవాలయం వద్ద ఇటువంటి అక్షరాల
శాసనమె వున్నది అందులో నున్న దినకర కులనందన కాశ్యపగోత్ర కరి
కాళాన్వయు అని వున్నది అందులో నున్న శక సంవత్సరం లేదు. ఈ
గ్రామంలోనె రెండో శాసనంలో ఈ అక్షరాలవె శాసనం శిథిలమైనది

అందులోనున్న చోళమహారాజు యిరిగపద్ము(లవే శాసనం శిధిళమైనది)
గరాబు అని వున్నది. యిదిగాక వుప్పుటూరికి తూర్పు అరపరువున తాలూ
కు మజకూరు కొంవలి అనే గ్రామాన యిటువంటి అక్షరాలవే శిధిళమైన
శాసనములు అందు వక్క దానిలో చోళమహారాజు అనిన్ని రెండోవాటి
లో యరికా బ్రిమతురాజు అని వున్నది. యిదిగాక యీ గ్రామానికి
తూర్పున తాలూకు మజకూరు వెలదుర్తికి వురటూరు యీ రెండు గ్రామ
ములలో శిధిళమైన శాసనములు విక్రమాదిత్య మిరమహారాజు అనివున్నది
యరికా బ్రిమ్మసురాజు అని వున్నది. యీ వురటూరు గ్రామానికి వుత్తరం
నాల్గు పరువుల దూరమున తాలూకు మజకూరు పొటదుర్తి గ్రామానికి ప
శమర పొలవెరలలో యిటువంటి అక్షరాల శాసనం శిధిళమైనది అందు
సారు మహారాజు అని వున్నది యీ యరికా బ్రిమతురాజు శాసనం కావు
లాపురానికి పడమర రెండు పరువుల దూరమున తాలూకు మజకూరు యిర్ర
గుడిపాడు అనే గ్రామాన చెన్నకేశవస్వామి దేవాలయానికి వుత్తరం స్తంభ
ములో వుండె శాసనం దిగువ వ్రాసినాను. యీ అక్షరాలు జానెడేసి నిడివి
వున్నది.



[illegible]

యీరాతికి రెండో పక్కను వుండేది—

[illegible]

[illegible]

[illegible]

యిందులో యిరికాబ్బి మరురాజు అని భూనవ అద్రి అని వున్నది

యిందుకు శకం ౭౯౦ అవుతున్నది

యీపైన వ్రాశిన గ్రామాలలో వుండే శాసనములు శాసనం వహాలో వ్రాశి వున్నది అది కన్నడిలో వుంటే జయునద్రత్న యప్పగారికి చూపి వివరంగా తెలిశినట్టు అయితే దాని లు శాయువలశ్నది నా బుద్ధికి తెలిశ్ను మట్టుకు అర్థయం వ్రాశినాను

తరువాత మరి కొంన్ని దినములకు పల్లవశీర మురళీలయప్పరి అనే రాజు రాజ్యం పరిపాలిస్తు వుండ్గాను శాలివాహన నృప ౪౦ ధాతు సంవత్సరం ప్రవర్తమాన సంక్రాంతి నాడు అని యీకసుబా కామలాపురాన్కు పడమర పాలాళసోమేశ్వరుని దేవాలయం యెదుట పాతికొన్నది అక్షరాల శాసనం శిధిలమై వున్నది యీశాసనంలో వుండే అక్షరాలు పైన వ్రాశిన అక్షరాల వలె కాదు కొంత్త తెలిశే అక్షరాలు ఆశాసనంలో శిథిలమైనది పోగా వున్న అక్షరాలు దిగువ వ్రాశినాను.

స్వస్తి శకే నృప కాలాతీత సంవత్సర సతంగళు నాల్వత్త ఐనేయ ధాతు సంవత్సరద ప్రవర్తమాన తదక్షాత్ర తకద్ధ కాయును సంక్రాంతి యవతిష్టెశ్వరాయ లనదావా భట్టా రన్నయ శ్రీమన్మహా మండ్లేశ్వర దివాళభున

డాది పురవధీర ప్రస్తనషి శాస్త్రద్రాయ ప్యా హాసిసా సళభ స్వద్ర

యికద అక్షరాలు శిథిళమైనది

యీ రాతికి రెండు పకేలను వుండెది

స్వస్తి సమస్త భువనాశ్రయ శ్రీపృథివీవల్లభ రాజాధిరాజ పరమేశ్వర పరభట్టారక కొత్తిధికత్తాతార వృద్ధికప్రవర్ధమాన విజయ మహారట్ట పాళేంద్ర సరేంద్రవరాజ్యసళ్ళత్తిరెపల్లవధీర వమళ ళయ్యాబవ నాళుత్తి ః స్వస్తి సమధిగత పంచమహాశబ్దమహాసామంత విక్రాంత రామస్వామ్ సంత్తధీమ - యిక్కడ అక్షరాలు బొత్తిగా పోయినది.

యీ దేశానకు ముళికినాడు అనె సౌగ్గం కేందు ——

౫ తరువాత భానెకమల్లరాజు ప్రభుత్వం చేశెను

౬ తరువాత త్రైలోక్యమల్లదేవ మహారాజు యీ రాజుకే త్రైలోక్యవల్లభ రాజు అనిన్ని పేరుగలదు యీ రాజు రాజ్యం పరిపాలన చేయుచుండగాను యీ కామలాపురాన్ని ప్రావేశ్యాగమున రెండు పరువుల దూరమున వల్లూరి ప్రతినామం తనపేరులో త్రైలోక్యవల్లభాపురి అనె పట్టణమున్ను కోట కట్టించ్చి పుష్పగిరి స్థళమున పూర్వం జనమేజయ ప్రతిష్ఠితంబైన చెన్నకేశవదేవాలయం శిథిళమై వుండగాను యితని ప్రధాని తిమ్మయ్య శకం ౧౦౦౨ సిద్ధార్థి సంవత్సర మాఘ శు ౧౧ బృహస్పతివారము నాడు మళ్ళా ఆ చెన్నకేశవుని దేవాలయం ప్రతిష్ఠ చెయించ్చి ఆదివెళం వద్ద సోపానాలపైన హాళెకన్నడ అక్షరాలతోనున్న గ్రంథాక్షరాలతోనున్న శిలాశాసనం వున్నది. ఆ శాసనం దిగువ వ్రాశనాను.

స్వస్తి సమస్త ప్రశస్త సహితం శ్రీమన్మహామండ్ళేశ్వరం త్రైలోక్యమల్ల మల్లదేవ మహారాజరు వల్లూరి నెలవీడినల్లు సుఖసం

కథా వినోదదిం రాజ్యంగె యుత్తమిరలు తత్పాద పద్మోపజీవిగళ

ప్పు శ్రీమన్మహాప్రధానం గోత్ర పవిత్ర భార్గవద శ్రీమత్తింమ్మణ్ణంగళు

శకవర్ష సాసిరదయివత్తనెయ శిద్ధార్థి సంవత్సరద మాఘ శు ౧౧

బృహస్పతి వారదందు శ్రీ పుష్పగిరిన రుద్రపాద దక్షిణ భాగదల్లి

కేశవ దేవర ప్రతిష్టేయం మాడి దేవాలయమం మాడిసి దేవర త్రికాల

పూజ నైవేద్యం సంధ్యాదివికగం కొటవల్లూరు పడువట్టిశి దేవర

త్రికాలపూజ నైవేద్యం సంధ్యాదివినెగం కొటవల్లూరు పడువలు)

అరుమిరిపాళ బటెయ బడగలు బారలు నిగం మత్తరు హంనెరడు

అంకదు-డాళమత్తరు ౧౨ వంకొట్టరిత ధర్మప్రతిపాళిసవరు

యిందుకు దిగువ గ్రంథాక్షరం వ్రాశి వున్నది

యిదిగాక యీ రాజు యీపుష్పగిరి పంచక్షోశమధ్యమందు కొంన్ని

వారి పారాదుల దేవాలయములు జీర్ణోద్ధారణంబ్బు చెయించ్చినారు

అప్పుడు వల్లూరికి ప్రతినామంబైన త్రైలోక్యవల్లభపురి పట్టణం

రాజధానిగా వుండెను. యీ వల్లభాపురి పట్టణాన్కి యీ హొమలా

పురి గ్రామం సామీప్యం గనుకె నుంన్ను వల్లూరిపట్టణాన్కు వియ్యమై

వుండేది గనుక్కు నుంన్ను ఆరాజు ఆరాజు బహు ధర్మిష్టుడై నందున

యీహొమలాపురంగ్రామములో వున్న ప్రాచీనమైనషు వంటి దేవా

లయమున్ను చెయిచ్చి వుండును. యీ హొమలాపురాన్కి పడమర

చెర్వున్ను గ్రామాన్కి పడమర వంట కోట కొప్పుగా కట్టించ్చి వుండెను

యీ వల్లూరి పట్నంలో వున్నవారు బుట్టుపూన్నవారు వారి

వుద్యోగ నామములతో పల్లెలు అయినవివరం వటూరి పట్నానకు చుట్టు వుండే పల్లెలవివరం.

౧ తూర్పు వఖ పరువున కొటలో వున్న గొట గస్తివారు అక్కడయిండ్లు కట్టుకొని వుండేవారు గనుక అందుకు గొటూరు అనె నామము కలిగినది

౧ వుత్తరం పినాకినీ నదికి వుత్తరదరిన కొట కట్టిన కామాట్లు వుండేవారు గనుక అందుకు కొటూరు అనె నామము

౧ యీ కొట్టూరికి వుత్తరం అరపరువున తుడుములు వాయించే వారు వుండే స్థళం గనుక అందుకు తుడుములదిన్నె అనె నామాభిధానము కలిగినది

౧ యీ కొట్టూరిగ్రామానికి పడమర వఖపరువున కొంమ్ములు వాయించ్చే వారు వుండేది గనుక అందుకు కొంమ్మటూరు అనె నామము అయివున్నది

౧ వటూరికి పడమర వఖపరువున తప్పెట్లు వాయించ్చేవారు వుండేది గనుక అందుకు తప్పెట అనె నామము.

౧ యీ తప్పెట గ్రామానకు దక్షిణం రాజశ్రీ లకు సయిరధ్య ప్పం తాశె కొప్పులు ముడిచె వారు వుండేవారు గనుక అందుకు కొప్పొలు అనెనామము.

౬ యిందులో గుటూరు కొట్టూరు తుడుముల దిన్నె యీ మూడుగ్రామములు చంన్నూరి తాలూ వద్ద మూడుగ్రామములు పామలాపురం వా॥ యీ ఆరు గ్రామములు అక్కడ అక్కడ వుండే వారికే సర్వమాన్యంగా నడుస్తూ వుండేది యీ వట్టూరి కైఫీయతు వివరంగా ఆగ్రామం కైఫియతులో వ్రాశివున్నది యీ తైలో వేమల్ల రాజురాజ్యం చేయుచుండ

గాను భువనైకమల్ల సజీవుండై వుండినందున ఆరాజువల్లారంగా
వచ్చు శాసనం వెయించినాడు అది రాయి పగలి పోయినది అందులో ని
భువనైకమల్లరాజు అనిమాత్రం తెలుస్తు వుంన్నది. యీత్రైలోక్యమ-
ల్లరాజు శాసనం తాలూకు మజకూరు వస్తాజై యిందుకురుగ్రామాన్కు
వుత్తరం యీశ్వరుని దేవళం వద్ద నిలవరాతి శాసనం వుంన్నది అని-
దిగువ వ్రాశినాను

స్వస్తి సమస్త ప్రశస్త సహితం శ్రీమన్మహామండలేశ్వరం త్రైలోక్య-
మల్ల హెమ్మాడిదేవ మహారాజర్ స్వస్తి శ్రీమత్భువనైకమల్లదైవత్త
నాల్కనెయ దుర్మతి సంవత్సర పౌష్య శు ఎకాదశి బృహస్పతివార
దుత్తరాయణ సంక్రమణామియందు శ్రీమతు యిందుపుర భోగేశ్వర
దెవర నలగె వేయువారి ముదియణ భోగకెందు మత్తర ౧ దెవర భోగకె
ఒ గద్దెయుం కొట్టరొ సిలసాసనమాన్స ——

తరువాతను కావణ వొందయులు పృథివీ రాజ్యం శెయుచుంర
గాను అంగ్గ జాలబు బయ్యనాయనిగార్కి తల్పనూరు గ్రామం వుంబళిగా.
వుంటగాను ఆగ్రామాన వుంన్న శివాలయాన్కు కొంత్త భూమి మాన్య
యిచ్చినట్టుగా ఆశల్పనూరి గ్రామాన్కి వుత్తరం శిలమైన శివాలయం
వద్ద శిలా శాసనం వుంన్నది అవి దిగువ వ్రాశినాను తాలూకు మ
మూరు –

స్వస్తి శ్రీ జయాభ్యుదయ శకవరుషంబులు ౧౧౨౦ అగునేంటి
శౌభకృతు సం॥ జేష్ట శు ౧౫ గు శ్రీమన్మహామండలేశ్వర అరి
రాయ విభాడ భాశగె తప్పు వరాయర గండ ఘూర్జర పశ్చిమ దక్షిణ

సముద్రాధిపతియం వీరశ్రీ మారణ వ్రోలయలు పృథివి రాజ్యం శేయు
చుండ్ఘగాను తల్పనూరను అంగజాల బయని నాయని గారు వ్రోలయలు
కంప రాజు కుంన్ను వంగ్గాదేవి లంమ్మ గారికిం న్ని తమ తండ్రి పెరుమ
గారికిం తమ తల్లి నాగమ్మ గారికిం న్ని పుణ్యం గాను తల్పనూరి
మూల స్తానేశ్వర దేవరకు అంగ్గరంగ్గ భోగాలుకుగాను అరివద్ధుముం

యికడ అక్షరాలు శిధిళమైనందు బాత తెలియవేదు.

౧ తరువాత గణపతి దేవ మహారాజులుంగారు వోరంగంట్టి పట్టణా
ముందు శింహ్వాసనాధిశ్వరుండై రాజ్యం శేయుచుండ్ఘగాను యీ
కొమలాపురాన్కి యీ శాస్నం రెందుపరువుల దూరమున తా॥ మజ
మూరు గంగవరం అనె గ్రామమందు గురుదేవర శ్రీపుష్పగిరి వైద్యనా
థుని అంగరంభోగాన్కి ధారాపూర్వకం చేశియిచ్చి వుంధిరి యింద్కు
దాఖలా యీ పైన వ్రాశ్ని గంగాపురం గ్రామాన బైటలో శిథిళమై
వున్న చంన్న కేశవ విగ్రహం వద్ద్గె నిలవరాతి శాసనం వుండెను దిగువ
వ్రాశినాను

ఒనమః శివాయః॥ నమస్తుంగ శిరశ్చుంబి చంద్ర చామర చారవె
త్రైలోక్య నగరా రంభ్బా మూల స్తంభాయె శంభవె॥ స్వస్తి సమస్త మ
హా మండ్ఘలెశ్వర రాజాధిరాజ రాజపరమేశ్వర ప్రమహేశ్వర కాల
శేము దేవ పాదిశ్వర శ్రీ స్వయంభుదేవ దివ్య శ్రీపాద పద్మారాధకులైన
సమత్రైగండ్ఘ మూరురాయ జగదాళరాయని నిజకె రత్న గణపతి
దేవ మహారాజులు విజయ రాజ్యోదయం స్వస్తి శ్రీమన్మ
హామండ్ఘలెశ్వర మండ్ఘలికె బ్రహ్మరాక్షస సేవిత స్వస్తి శ్రీ గణపతిరాయ

దేవ మహారాయ మయారురాయ జగదాళ శ్రీమతు గండ్ర పెండ్యార సంస్తా
ను సాహిసి తస్త్రాపుర లక్ష్మీకామలాది సక వరుషంబులు
౧౧౨౯ అగునేటి పింగళ సంవత్సర వైశాఖ శు ౧౨ బుధవారము నాడు
పుష్పగిరి వైద్యనాథ మహాదేవరకును అంగభోగానుకు మురికి నాటి
సీమలోని గంగాపురము ఇశాంన్య గురుదేవర హస్తాన ధారా పూర్వకం
బ్బు సెసిరి సర్వబాధా పరిహారముగాను స్థానకు అనేక కాలాంత్త
రానకుంన్న వృత్తి వాం గురుదేవర దీక్షాపుత్రు బడయుళా నడపంగల
వారు ప్రతిష్ట సమయమందు వృత్తి వెతెంచ్చి కొంన్న మహాజనాల నా
మాంకితము.

యిశద వ్రాయనెవేదు——

యీ ప్రదేశానుకు మురికినాడు అనే సౌగ్న యీప్రదేశము వుదయగిరి
రాజానుకు చెల్లుతువుంది ఘుంది కోట దుర్గానుకు అనుకువ అయి
వుండెను యిందుకు అనేకమైన శిలాశాసనములలో దాఖలా వుంన్నది

౯ తరువాత వోరగంటి పట్టణమందు శింహ్వాసనాధీశ్వరుండైన
కాకతియ్య ప్రతాపరుద్ర దేవ మహారాజు పృథివి రాజ్యం శేయుచుండ్గా
గాను ఘుంది కోట యీప్రదేశం మంన్డలేశ బ్రహ్మరాక్షస అంబ్బదేవ మహా
రాజు ఘుంది కోటదుర్గమున వుండి రాజ్యం చెస్తు వుండెను యిందుకు
దాఖలా శామలాపురానుకు పడమర అయిదు పరువుల దూరమున తా॥
మజకూరు—పెద్దనపాడు అనె గ్రామాన గోపినాథుని దెవాలయానుకు
యీపుర్వ బైటలో దిగువవుండె శాసనం దిగువ వ్రాశినాను స్వస్తిశ్రీ

శకవరుషంబులు ౧౨౨౨ వెయిన్ని నూట ఇరువై రెండగు శార్వరి సంవత్స
ర శ్రావణ బహుళ ౧౫ సోమవారము సోమగ్రహణ పుణ్యకాలమందు స్వ
స్తిశ్రీ మన్మహామండలేశ్వర మండలీక బ్రహ్మరాక్షస గండపెండార త్రింబ
దేవమహారాజు ఘంఢి కోటను రాజ్యం చెయుచుండి అగస్త్యేశ్వరుని కోమా
న్యముగా శివపురము నాచంద్రార్క తారకముగా దత్తము సెసిను వెం
సిద్ధుని పురమునకు విఘ్నం మెవ్వరు దలిచ్చినను గంగ కరతం గవిలం బొది
చినవారు॥ స్వదత్తం పరదత్తం వా యో హరేతి వసుంధరా షష్టి వర్షస
సహస్రాణి విష్టాయాం జాయతే క్రిమిః॥

౧౦ తరువాత మండలీక బ్రహ్మరాక్షస గండపెండార త్రిపురాంతక
దేవ మహారాజు వల్లూరి పట్టణమందు రాజ్యం చెస్తువుండి కామలాపురా
నకు ఆఙ్ఞేయం వఖపరువ్వ దూరమున ఉన్నా॥ మజరూరు వెంబాక గ్రా
మాన వుంన్న అలాదనాథునిక్కి ఆగ్రామములో కొంత భూమి శ్రోత్రియ
ముగాను యిచ్చి ఆ వెంబాక గ్రామానుక్కి తూర్పు కంచ్చి దరదరాజు
దేవళం యెదుట రాతికి శాసనం వెయించ్చినది దిగువ వ్రాశినాను

స్వస్తిశ్రీ శకవరుషంబులు ౧౨౨౬ అగు నేటి క్రోధి సంవత్సరాన
స్వస్తిశ్రీ మన్మహామండలేశ్వర మండలీక బ్రహ్మరాక్షస గండపెండా
రక త్రిపురారిదేవ మహారాజులు ములికినాటి వల్లూరి పట్టణాన
పృథివి రాజ్యం చెయుచుండగాను వైశాఖ శు ౬ గురువారము
నాండు వెంబాక అలాకనాథదేవరకు శ్రోత్రియ సర్వమాన్య వృత్తి
గాను తథా గ్రామాన వేటి కాల్వ పొలము పందుముంను వెలిచెను లి

లను దిసామూరు తాపడి దమదు మూను ఆచంద్రార్కస్థాయి
గా యిస్తిమి ॥ మంగళ మహాశ్రీశ్రీశ్రీ

౧౧ తరువాత పైన ప్రాశ్న త్రిపురారిరాజు ప్రబలుడై ప్రతాపరుద్రమ
హారాజు యొక్క ఆజ్ఞకు వ్యతిరిక్తంగాను నడిచినందు చాత ప్రతాపరుద్ర
రాజు చతురంగ్గబల సమేతుండై విజయలక్ష్మి కాంక్ష చాతను యెత్తివచ్చి
వజ్జిరి ప్రతి నామమైన వజ్రపురి కోటలో పొత్త్యరాయల వంశమైన
వారు వుండగాను వారితో ప్రతాపరుద్ర మహారాజు యుద్ధము చెసి
విజయలక్ష్మిని కైకొని తన సుపుత్రుండైన బుజ్జయుల్లంక్క గొంక్కార
(నితో యుద్ధము చెశి విజయలక్ష్మిని కైకొని తన సుపుత్రుండైన) ద్విఘు
త్తికోట మరికి నాం దేశానక్కు పట్టాభిశంక్తలం జెశెను యింద్దుక్కు దాక్షి
లాచంనూరికి దక్షిణం అరపరువు దూరమున పాడుగా వున్న నాగేశ్వ
రుని దేవాలయం వద్ద శిలాశాసనం శకవరుషంబులు ౧౨౩౬ అగు
నేటి ప్రమాదిచ సం॥ శ్రావణ శు ౧౨లు ఆచంనూరు గ్రామం పూర్వ
ప్రకారం పరామరిశించ్చి బ్రాహ్మలక్కు ధారాగ్రహితంగా యిచ్చి శా
సనం వెయించ్చినారు అందులో పొత్తిరాయ దిశాపద్ధశవణాధట్టి
విభాళ అనిన్ని బిరుద బ్రహ్మరాక్షస ఘుందికోట దుర్గ విభాళ మళ్లి
దేవపల గొండ్డు గండ్డ అని వ్రాశి వుంన్నది—
యీ కామలాపురం తాలూకువు దగిరికి చొళ్లె ఘుందిరాజ్యానకు చెల్లు
తు వుండేను

౧౨ తరువాత విద్యానగర పట్టణమందు బుక్కరాయ మహారాయ,
వజ్రసింహ్వాసనాధీశ్వరుండై పృధివిరాజ్యం చెయుచుండగాను

కామలాపురానిక్కి నైరుతి అయిదు పరువుల దూరమున తా॥
మజకూరు కొండూరు అనే గ్రామం బ్రాహ్మలు సర్వమాన్య అగ్ర
హారంగా శాలివాహన శకవరుషంబులు
చంద్రభూషణాచార్యుల మహ క్షాంత్రం యిచ్చి తామ్ర శాసనం వ్రాశి
యిచ్చి వుంతగా ఆశాసనం రాజకం వల్ల పోతే నాటి నకలు
ఆ అగ్రహారికుల వంశికుల వద్ద కాగితంపైన వ్రాశివుంన్న నకలువహీ
లో వ్రాశినాను అప్పుడు కొండూరికి ప్రతినామం దేవేశపురం యీ
కాగితంలో గీర్వాణ శ్లోకాలతో వ్రాశి వుంన్నది యీవూరికి నాటి శీమ
లోని వుదయగిరికి చెల్లేష్టుండి కొట శీమలోని అని వ్రాశి వుంన్నది—

తరువాత బుక్కరాయల కొమారుడు హరిహర దేవమహారా
యులు. విజయనగరమందు పృథివిరాజ్యం శెయుచుండగాను
కామలాపురానిక్కి పడమర అయిదు పరువుల దూరమున తా॥ మ
జకూరు తల్పనూరు అనే గ్రామం బ్రాహ్మలుకు శాలివాహన శకవ
రుషంబులు ౧౩౧౭ శ్రీముఖ సంవత్సర కార్తీక శు ౧౫ బుధ
వారము నాడు ధారాగ్రహీతంగా యిచ్చి తల్పనూరికి ప్రతినామం
హరిహరపురమనే నామాభిధానము చేశి బ్రాహ్మలుకు తామ్ర
శాసనం వ్రాశి యిచ్చి వుండగాను ఆ ప్రతిగ్రహం చేశ్న బ్రాహ్మల వంశి
కుల వద్ద కాగితంపైన సంస్కృత శ్లోకాలతో వ్రాశి వుంన్నది
అవి వహీలో వ్రాశినాను యిందులోనుంన్న యీవూరికి నాటి శీమలోని
వుదయగిరికి చెల్లేష్టుం కొట శీమలోనివని వ్రాశి వుంన్నది—

యితని కొమారుడు దేవరాయలు కొన్నిదినములు ప్రభుత్వం చేశినారు

౧౫ తరువాత యితని కొమారుడు విజయదేవరాయలు కొంన్నాళ్ళనములు ప్రభుత్వం చేశినారు —

౧౬ తరువాత ప్రౌఢదేవరాయలు యితనికె దేవరాయలు అనే నామము కలదు యీరాజు విజయనగరమందు శింహాసనాధీశ్వరుండై రాజ్యం శెయుచుండగాను యీ కామలాపురం తాలూకాలో బ్రాహ్మణులకు అగ్రహారము న్ను దేవాలయాలకు యిచ్చిన గ్రామముల వివరం శాసన సారాంశం —

౧ యీ కామలాపురానకు నైరుతి నాల్గు పరువుల దూరమున శింగాల గ్రామం. శాలివాహన శకం ౧౩౩౫ అగునేటి ఖర సం॥ కార్తీక శు ౧౫లు శింగాలమ్మ ప్రతి నామం శింగరయ్యపుర మనే గ్రామాభిధానము చేసి సోమకుంటల శింగానార్యులనే బ్రాహ్మణునికి సర్వమాన్య అగ్రహారంగాయిచ్చి తామ్రశాసనం వ్రాశియిచ్చి వుండగా ఆ తామ్ర శాసనము కలాపంగా వాగియున్నది గనుక్కు వాటి నకలు అగ్రహారికుల వంశికుల వద్ద కాగితంపైన గీర్వాణ శ్లోకాలతో వుండేది వహీలో వ్రాశినాను

౧ కామలాపురాన్కు పడమర పది పరువుల దూరమున వుప్పటారు అనే గ్రామం బ్రాహ్మలు సర్వాగ్రహారంగా యిచ్చి ఆ వుప్పటారు గ్రామాన్కు వుత్తరం పొలిమేర సందులో గుంట్ల వలయవావున ముద్ర చక్రం అందు పైన వ్రాశి వుండేది

దేవరాయ సముద్రం అగ్రహారాన్కు వాయవ్యం పొలిమేర కుంభం అని వ్రాశి వున్నది గాని శక సంవత్సరం తెలియవేదు —

౧ కామలాపురాన్కు నైరుతి మూడు పరువుల దూరమున అల్లదాన

అనే గ్రామం ల్యాటపల్లె అనే గ్రామం యీ రెండు గ్రామములున్ను శాలి
వాహన శకవరుషంబులు ౧౩౩౨ మన్మధ సంవత్సర మాఘ శు ౨ ఆది
వారం అల్లిదాన గ్రామాన్కి ప్రతినామమైన దేవరాయపురం అగ్రహారం
బ్రాహ్మలకు సర్వాగ్రహారంగా నాగరం అక్షరాలతో తాంమ్ర శాసనం యీ
కుఫలకలపైన వ్రాశివుండేది ఆ అగ్రహారికుల వంశములవద్ద తాంమ్రశా
సనం హాజరువున్నది వాటినకలు వహిలో వ్రాశినాను

యీ శాసనములలో ముసికినాటి శీమలోని వుదగిరి రాజ్యాన్కి చెల్లె
ఘండికోట శీమలోని అని వ్రాశివున్నది యీమాడున్ను బ్రాహ్మలకు
సర్వాగ్రహారము యిదిగాక శ్రీశైలపర్వత శ్రీమల్లికార్జున స్వామికి నిత్య
మధ్యాహ్న అవసరం నైవేద్యాన్కి చిన చెప్పల్లి గ్రామం సర్వమాన్యంగా
జన్నయదేవ మహారాజుల కొమారుడు సామయదేవ మహారాజులుయిచ్చి
ఆ చిన చెప్పల్లి గ్రామాన్కి తూర్పు బసవంన్న రాతికి శాసనం వ్రాశ్నది
దిగువ వ్రాశినాను

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు ౧౩౭౩
అగునేంటి విభు సంవత్సర మాఘ బ ౧౪ గు శ్రీమన్మహారాజాధిరాజ
రాజ పరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీప్రౌఢ దేవరాయ మహారాయలు విద్యా
నగరమందు వజ్ర శింహాసనారూఢుండై పృథివిరాజ్యం చేయుచుండ
గాను శ్రీమత్పర్వత శ్రీలింగ చక్రవర్తి శ్రీమల్లికార్జున మహాదేవుని
శ్రీమన్మహామండలేశ్వర మీసర హంన్నిబ్బర గండ మన్నె గజపతి సం
జీవన జంన్నయ్య దేవమహారాజుల కొమారుడు సామయదేవమహా

రాజులు తథా తిథి శివరాత్రి పుణ్యకాలమందు శ్రీ మల్లికార్జునపర్వత దేవునికి నిత్యకృత్యం మధ్యాహ్నం అవసరనైవేద్య కట్టణ సార్వకాలమున్ను నడిచెటట్లుగాను సర్వోపబాధాలకున్ను తమకు చెల్లే ముర్కినాటి లోపలి చిన చెప్పలి గ్రామం. చతుశ్సీమ లోపలను తూరుకాలువ చెరువు మెట్టకాలువ బందిత క్షేత్రాలు ఫలవృక్షాలు నిధి నిక్షేప జలపాషాణ అక్షీణి ఆగామి సిద్ధ సాధ్యము సహితముగాను అశేష చెప్పలి పురప్రజలు సహితమై అష్టభోగ తేజస్వామ్య సహితంగాను ప్రౌఢదేవమహారాజులకు పుణ్యంగానున్ను తమ తండ్రి జంన్నప్పదేవ మహారాజులకున్ను పుణ్యంగాను యీ తథాతిథి పుణ్యకాలమందు శ్రీమత్పర్వత మహాదేవునికి సర్వమాన్యంగాను సమర్పించ్చి యిచ్చిన శిలాశాసనం ఆచంద్రార్కస్థాయిగాను సమర్పిస్తిమి — యికెద అక్షరాలు పోయ్యినది —

యీ రాయల నాడె యీ చెప్పలి గ్రామానకు ఉత్తరం పడమర దూరమున జంగాంపల్లె అనె గ్రామం జంగాలకు సర్వమాన్యంగా నడుస్తు వుండెను అని చిన చెప్పలి గ్రామస్థ వాడుకవున్నారుగాని శిలాశాసనముల దాఖలా లేదు యివి గాక యీ రాయల గారే శాలివాహన శకవరుషంబులు ౧౩౯౩ అగునేటి సౌమ్య సంవత్సర కార్తీక శు ౧౩ లు శ్రీమన్మహామండలేశ్వర అవుబళదేవ మహారాజు అధికార దక్షుండై వుండి చాలుమాని సింగమ నాయుడున్ను కామలాపురం రెడ్డికరణాలున్ను యీ కామలాపురానకు పడమర వక్క పరువు దూరమున చదిపిరెల అగస్త్యేశ్వరు

అఖండ్డదీపాన్కి క్రయముగా కొంన్న ససకాణం రాయ టంకాలు

౬౦ టంకాల్కి చెను ౨॥౦ పందుము చెను క్రయముగా కొని యిచ్చి

కామలాపురం గ్రామాన్కి పడమర బ్బారా మార్గణ సాటవ నాటమ

వుత్తరం వర్రిమళ్లలో ప్రాపమాని దగ్గర నిలవరాతి శాసనం వెయించ్చి

నారు.

తరువాత విజయనగరమందు నృశింహ్వదేవమహారాయలు శింహ్వా

సనాధీశ్వరుండై పృధివి సాంబ్రాజ్యం శేయుచుండగాను యీ కామలా

పురం తాలూకులో చెశ్ని ధర్మం యేలాకే వివరం శాసన సారాంశం

౧ యీ నృశింహ్వరాయల ప్రతిహాసమైన నరసా నాయక వొడయలు

అధికారదక్షుడై రాజ్యం పాలిస్త వుండ్డగాను పాపరాశు పండి నెయని

కొమారుడు దేవినాయన్కి ముంకి నాటి శీమలోని ఘుండికోటమ చావ్లి అ

గ్లిదొన గ్రామాన కపాలశిద్ధ చిత్తము చెస్త యిచ్చి అప్లిదాన గ్రామాన

పూరిబావి వద్ద శిలాశాసనం వెయించ్చినారు అందులో శాలివాహన

శకవరుషంబులు ౧౪౨౨ శిద్ధార్థి సంవత్సర కార్తీక శు ౧౫ లు

అని వున్నది ———

౧ కామలాపురాన్కి ఆగ్నేయం ౧॥౦ దూరమున శ్రీమన్మహామండ

లేశ్వర రెరాజు తింమ్మరాజు గారికి కొప్పొలు గ్రామం నాయంకరాన్కి పా

లించ్చి వుండ్డగా ఆ గ్రామాన వుంన్న చంన్నకేశవస్వామికి స్థళసుకేళం సూ

ర్యగ్రహణ పుణ్యకాలమందు తమ తండ్రి శింగరాజు తమ తల్లి దెవమంమ్మ

పుణ్యాముగాను శాలివాహనశకం ౧౪౮౮ అగునేటి అక్షయసం
వత్సర పుష్యబ ౩౦లు సమర్పించ్చి కొపాలగ్రామాన మశిది అరు
గున శాసనం వుంన్నది—.

౧. పెదచెప్పల్లిలొ చెల్లె దేవరసపల్లె యీ నృశింహ్వరాయలవారి
వల్ల దత్తమైనది. యిందుకు దాఖలా సదాశివరాయల ప్రభుత్వంలో
విప్రవినోదులు అనే యక్షిణివిద్యలు ఆడే బ్రాహ్మలు తమకు మురికినాటి
శీమలోని వుదయగిరికి చెల్లెషుంది కొట శీమలోని చెప్పల్లికి చెల్లెది
వీరనృశింహ్వదత్తమైన దేవరసపల్లె అగ్రహారమందు వుంన్న తిరువెం
గళనాధుని మాను అగ్రహారికులు యిచ్చె వర్తనదేవునికి సమర్పిం
చ్చి శాలివాహనశకవరుషంబులు ౧౪౭౨ సాధారణసంవత్సర
కార్తీక శు ౧౨లు శిలాశాసనం వేయించ్చినారు ఆశాసనం చెప్పలిగ్రా
మానికి దక్షిణం కొనేరు రాతికి వేశివుంన్నది.

౧. రామలాపురాన్కు పడమర పరువ్పు దూరమున చదిపిరెల అనే గ్రా
మం కౌండంన్యగోత్రం యజుశాఖాధ్యాయులైన రాచిరాజుగారి కొ
మారుడు గోవింద్దరాజుగారికి వీరనరశింగ్గరాయులు నాయంకరాన్కు
చెల్లెషుంది కొట దుగ్గానకు చెల్లె మురికినాటిశీమలోను చదుపురెల
గ్రామం అగస్త్యేశ్వరునికి సోమగ్రహణ పుణ్యకాలమందు సహిరణ్యోదక
దానధారాపూర్వకంగాను ఆచంద్రార్క స్థాయిగాను సమర్పించెను
యిదిగాక షంబ్బం యెనుములు ౫౦॥౹ యెనుపొతులు ౫౦౧౦ యెద్దులు

లో౧॥ ఆప్పుకు లో౧౦ గుర్రానికి పగ ౧౦కి లో॥ పొంపెకు గ౧కిలో= పెండ్లికి ఆడబిడ్డకు పెండ్లికి లో౧ మొగబిడ్డవారు కిచ్చి వ్యయం లో౩ యీమర్యాదను పాలిస్తిమి ॥ గోవిందరాజు వ్రాలు ॥ యీప్రకారం శాలివాహనశకవరుషంబులు ౧౭౩౦ అగునేటి విభవసంవత్సర మార్గశిర శు ౧౪లు చదిపిరెల గ్రామాన వుంన్న అగస్తీశ్వరుని దేవాలయం యెదుట శిలాశాసనం వుంన్నది —

తరువాత యీనృసింహదేవ మహారాయల కొమారుడు శ్రీకృష్ణదేవ మహారాయలు విద్యానగరమందు వజ్రసింహాసనారూఢుండై పృధివిసాంమ్రాజ్యము శేయుచుండ్డగాను తా॥ మజకూరిలో బ్రాహ్మలకు సర్వమాన్యంగా యిచ్చి అగ్రహారాలున్న వారివారికి నాయంకరాన్కు యిచ్చినది అప్పుడు యీ రామలాపురం తాలూకు మరికి నాటి శీమలోను వుదయగిరికి చెల్లెటుండి కోట దుర్గాన్కు అమరం అయివుండెను శాసనసారాంశం —

౧ రామలాపురాన్కు వుత్తరం వక్క పరువున సంమ్మటూరు గ్రామం పంపరి గోత్రం దేవినాయుడు యెర్రమనాయని కొమారుడు పాకుతివెమ్మానాయని గారికి శ్రీకృష్ణదేవమహారాయల సర్వప్రధానులైన సాళువ తింమ్మరుసయ్యం గారి కార్యకర్తులైన సోమయ్యంగారు మాకు పాలించ్చిన సంమ్మటూరును చెల్లెకెం తాతమరెడ్డిపెట సుంకేసుల సంమ్మటూరి చెంన్నకేశవస్వామికి అఖండదీపారాధనకు తింమ్మయ్యంగారికిన్ని, సోమరసయ్యంగారికిన్ని మాతండ్రి దేవినాయని యెఱమనాయనింగారికిన్ని పుణ్యముగాను సమర్పించ్చి శాలివాహనశకవరుషంబులు ౧౭౩౨ ప్రమోదూత స॥

జ్యేష్ఠ శు ౧౫ సోమవారాగ పుణ్యకాలమందు శిలాశాసనం సం
మటూరి గ్రామానకు సోపుర యిబ్రామపురం పొలిమెర చెనులో
దిగువ రాతిశాసనం వున్నది —

౧ కామలాపురానకు వాయువ్యం ౫ పరువుల దూరమున పొట్లదుర్తి
అనెగ్రామం శ్రీమన్మహామండలేశ్వర యర్రగుడి గద్దమరాజు కొమారుడు
రాచిరాజుగారికి శ్రీకృష్ణదేవమహారాజుల వారికున్న బంట్లు కొలువు
లకు యిచ్చిన పొట్లదుర్తి నాయంకరంలో చెన్నకేశవస్వామికి
పూట అవసరం సాగించెటందుకు —

యితర అక్షరాలు పోయినది

యిందులో వుండేది శాలివాహన శకవరుషంబులు ౧౪౩౫ అగునేటి
శ్రీముఖ సం॥ శ్రావణ బ ౮ గురువారాన సదరి పొట్లదుర్తి గ్రామాన
చెన్నకేశవుని దేవాలయం యొక్క ప్రాకారంలో తట్టున యీశాన్య
భాగమందు నిలవరాతిశాసనం వున్నది

యీరాతికే రెండో పక్కను వ్రాశివుండేది —

చెన్నకేశవ పెరుమాళకు పద్మనాయకులో గద్దించిన మన్నెనికొ
వరాళ్ళు మల్లిశెను తోటయ్య సాష్టాంగదండము సమర్పించి యిచ్చి
న చెను ఖ ౧ మరి ఖ॥ సమర్పించెను

యీరాతికి నాలుగో పక్కను వుండేది —

శ్రీమన్మహామండలేశ్వర గద్దం దేవమహారాజుల కొమారుడు రాచి

రాజు చెంన్నకెశవస్వామికి పొట్లదుత్త్రి స్థళ సుంకం సమర్పించెను

౧. కామలాపురానకు దక్షిణం మూడు పరువుల దూరమున హైంది కొటువ

అనే గ్రామం గోవిందరాజుగారికి వుంబళిగా వుండ్నగాను శాలివాహన

శకవరుషంబులు ౧౪౩౬ అగునేటి ధాతు సంవత్సరాన చెంన్నకెశవస్వా

మికి చెను ఖ। మడి ఖ। వృశ్చయం ఖ ॥ సమర్పించెను ——

౧ కామలాపురానకు పడమర వక్షు పరువు దూరమున చదిపిరెల

అనే గ్రామం బ్రాహ్మలకు సర్వాగ్రహారం యిచ్చి శిలాశాసనం చదిపిల

గ్రామాన అగస్త్యేశ్వర ప్రాకారం లోతట్టు రాతికి శాసనం వుంన్నది

అవి అక్షరాలు శిథిళమైనది అందుగా ఆ బ్రాహ్మల గోత్రం సూత్రం వారి

గ్రామ నామ మున్ను వారి వారి నిర్ణయించి వృత్తులు మధ్య మధ్య అక్షరాలు

శిథిళమై వుంన్నది గ్రామస్తులు కృష్ణదేవమహారాయుల నాడు ధారాగ్రహీత

మైన అగ్రహారమని వాడుతుంన్నారు

యీ చదిపిరెల గ్రామానికి దక్షిణం జంమ్మాపురం అనే గ్రామము ంన్న కృష్ణ

దేవ మహారాయుల నాడె బ్రాహ్మలకు అగ్రహారం యిచ్చినది అని వాడుకె వేలదు

యిందుకు వక్షు దాఖలా వుంన్నది యేమంటె యీ గ్రామం యెల్లకు పొలి

మేరలలో రాళ్లపైన వ్రాశి వుంచినది జంమ్మాపురానకు ప్రతినామమైన శ్రీ

రామానుజాపురం పొలిమేర అని వుంన్నది ——

౧ కామలాపురానకు వాయవ్యం ౧॥౦ పరువు దూరమున కొవటం

అనే గ్రామం కొవటానకు ప్రతినామం పూర్వం వేమలాంబాపురమనే నామము

పాలిమెరళ్లో వలయ వాహన సముద్ర రాళ్లపైన వ్రాశివుంన్నది అవి జయసింగ్గు మహారాజు వకొట కమలాజీ అనేవాడు అగ్రహారం చెయుంచి యిచ్చినారు అని స్థళికులు వాదుతున్నారు తరువాత శ్రీకృష్ణదేవమహా రాయులవారు అల్లసాని పెద్దన్న అనే ఆంధ్రకవిశ్వరుడైన నందవైదిక బ్రాహ్మడు బహుప్రశిద్ధిగా మనుచెరిత్ర అనే ఆంధ్ర ప్రబంధం చెశినా డు ఆకవిశ్వరునికి కృష్ణదేవ మహారాయులు యీకొకట మనెగ్రామము సర్వమాన్య అగ్రహారంగా యిచ్చి కొకటానుకి ప్రతినామం శఠగోపపుర మని యిగ్రామాన వాకిటవద్ద యింకి రాతికి వ్రాశివుంన్నది యిదిగాక యీకవిశ్వరుడు యీగ్రామాన చంన్నకేశవుని దెవాలయంలో నిలవరాతి కి వెయుంచ్చిన శాసనం అస్వయం సారాంశం

శాలివాహనశకవరుషంబులు ౧౪౪౦ అగునేటి బహుధాన్య సం॥ వైశాఖశు ౧౫లు అల్లసాని చొక్కరాజుంగారి కొమారుడు పెదయ్యంగారు కొకటం సకలనాథుని లింగానకు యిచ్చిన్న భూదానధర్మ శాసనము శ్రీకృష్ణదేవ మహారాయులు వారికును షుండికోట శీమ లొను వుంబళికి పాలించ్చినవధ రించ్చిన కొకట గ్రామమంద్దును సకలేశ్వరదేవుని నైవెద్యానకుంన్ను దీపారా ధనకుంన్ను చెను ఖ౨ నుంన్ను సర్వమాన్యంగా కృష్ణాతీరమంద్దును బెజ వాడ మల్లికార్జునదెవుని సంన్నిధిని సోమగ్రహణ పుణ్యకాలమంద్దు సహిరణ్యోదక దానధారాపూర్వకంగాను ధారవొయిస్తిమి అనివ్రాశివుంన్నది

రియింద్కు దిగువ వుండెది॥ శ్రీ మన్మహాదేవుని నగరు కోకటం స్థళకరణం
శెట్టిము మంత్రాజు తిప్పన కొడుకు యెుంమత్రాజు కోకటం సకళేశ్వరుని నగ
రు యీ బహుధాన్య సంవత్సరానను పునఃప్రతిష్ట శ్రీకారం మూలాంగను
చెయించెను॥ అనిత్యాని శరీరాని విభవోనైవ శాశ్వత నిత్యం సంన్నిహి
తో మృత్యు కర్తవ్యం ధర్మసంగ్రహం॥

యిదిగాక యీశాసనం వద్దనె వుండె రెండొ శాసనం యీ శక సంవత్స
రంలొ యీ కవిశ్వరుని నాడె కార్తిక బ౧౨ కోకటం చెన్నకెశవపె
రుమాళ్లకు అళ్లసాని బొక్కయ్యంగారి పుత్రుండు పెదయ్యంగారు యి
చ్చిన భూదాన ధర్మశాసనము క్రమమెట్లున్నను కృష్ణదేవమహారాయలు
పురంధికోట శిమలోను మహాను వుంబళిగా యియ్యనవధించ్చిన కోకటా
నను దెవుని నైవేద్యానకున్ను దీపారాధనకున్ను మొదట ఉత్థానద్వాదశి
పుణ్యకాలమందు సమర్పించ్చిన భూచతుర్మార్గం చెను ఖ ౪||౦ అని
వ్రాశియున్నది

౧ పెదచెప్పల్లి అనె గ్రామం బ్రాహ్మలకు సర్వాగ్రహారంగా యిచ్చెను యిం
దుకు దాఖలా ఆగ్రామానకు పడమర పొలిమెరలొ వుండె శాసనం పెదచెప్ప
ల్లికి ప్రతినామమైన కృష్ణరాయసముద్రం అని వ్రాశి వున్నది యిదిగాక
యీ చెప్పల్లి అగ్రహారం ప్రతిగ్రహించిన బ్రాహ్మణుడు అహోబళయజ్వ
లు గనుక అహోబళయజ్ఞపురమని నామాభిదానము కలిగ వుండెను
అని ఆగ్రామంలొ వున్న అగ్రహారికులవంశీకులైన బ్రాహ్మలు వాడు
తున్నారు —

౧ యీ చెప్పల్లి గ్రామానుకు పడమర 3 పరుగుల దూరమున యిందుపురానకు జనుల అపోహ్యాతం వల్ల పాడుకాబడిన యిందుపూరు గ్రామం శిద్ధవటం యిష్టకామేశ్వర భైరవేశ్వరలుకు సర్వమాన్యంగా వదుస్తువుండెను యిందుకు దాఖలా యీ యిందుపూరు గ్రామానుకు చతుర్దిక్కుల యందున్న రాళ్లపైన వ్రాసివుండెది —

శ్రీ కృష్ణదేవమహారాయలు సిద్ధవటం యిష్టకామేశ్వర భైరవేశ్వరులకు ధారపోసి యిచ్చిన యిందుపురం ———

యీ ప్రకారం చతుర్దిక్కుల యందు రాళ్లపైన వ్రాసి వున్నది —

౨ యీ యిందుపూర గ్రామానుకు వాయువ్య పక్కు పరుగు దూరమున వూరిటూరు అనే గ్రామం అగ్రహారం బ్రాహ్మలు వుండెను ఆగ్రామం పొలిమెరలో వలయు వామన ముద్ర రాతికి వుండెది ——

శ్రీ మహాలక్ష్మీపురం పొలిమెర దక్షిణ స్తంభం

యీ ప్రకారం చతుర్దిక్కుల యందు వున్నది యీ గ్రామం కృష్ణరాయల నాటి అగ్రహారం అని ఆగ్రామస్తులు పాడుతున్నారు ——

౧ యీ వురటూరి గ్రామానుకు తూర్పు రెండు పరువుల దూరమున కోడూరు గ్రామం ఘుజవాచపల్లె గ్రామం శ్రీకృష్ణరాయలకు గొడుగు పెట్టె వొడ్డు బూమరాయుడు అనె ఆయన కోడూరు గ్రామానుకు ఆగ్నేయం సాహిమాష్యమునకే తనపేరుతో పల్లె కట్టించి తెలకచెర్ల గోపాలాచార్యులుకు ఏకభాగ సర్వమాన్య అగ్రహారంగా యిచ్చెను

యిందుకు దాఖలా యీ భూమి పల్లె పొలిమేరలలో వలయు వామన
ముద్ర చెక్కి దిగువ వ్రాసి వుంటేది
శ్రీమతే రామానుజాయనమః తెలుకచర్ల గోపాలాచార్యులకు
ఏక భాగపు సర్వమాన్యం అగ్రహారమైన భూమా నాయుని పల్లెకు
ప్రతి నామమైన వేదాంతాచార్య పురానకు వలయు శాసనం వామనము
ద్రస్తంభం ॥

యీ ప్రకారం వ్రాశి వున్నది ——

౧ యీ కొడూరు గ్రామానికి దక్షిణం ౧॥ దూరమున తల్లమూరు
అనే గ్రామం పూర్వ హరిహరరాయుల నాడు బ్రాహ్మలకు సర్వాగ్రహా
రంగా యిచ్చి వుండ్గా గాను మధ్య బిలహెం వుంటె కృష్ణరాయులు వార్లు
బ్రాహ్మలకు సర్వాగ్రహారంగా యిచ్చి అప్పుడు తల్లమూరు గ్రామానకు
కృష్ణరాయసముద్ర అగ్రహారం అని నామాభిధానము చేయించి నారు
యిందుకు దాఖలా సదాశివరాయుల నాడు ఆ తల్లమూరి గ్రామానికి
వుత్తరం ఆంజనేయుల దేవాలయం వద్ద శిథిలమైన శాసనం వున్నది
అందులో వుండ్యేది శాలివాహన శకవరుషంబులు ౧౪౭౭ విశ్వావసు
సం॥ మాఘ శు ౧౫లు, సదాశివరాయలు రాజ్యం చేయుచుండ్గాను
తల్లమూరి ప్రతి నామమైన కృష్ణరాయపురం చెన్నకేశవస్వామికి ఆత్రే
యస గోత్రోద్భవులైన శ్రీమన్మహామండలేశ్వర నంద్యాల నారప్ప దేవ
మహారాజుల కొమారుడు చిన నారప్పరాజులుగారు యిచ్చిన ధర్మశాసన

క్రమమెట్టంన్నను సదాశివదేవ మహారాయలు మా నాయంకరానక్కు-
పాలించ్చిన ఘండికోట శీమలో చెల్లే

యికడ అక్షరాలు శిథిళమైనది ——

౧ కామలాపురానక్కు ఆగ్నేయం రెండుపరువు లదూరమున కొప్పో-
లు అనే గ్రామం కృష్ణరాయలతో చదరంగం ఆడి గెలిచిన తింమ్మన్న
ఆంధ్రకవీశ్వరుడు బ్రాహ్మణికి సర్వమాన్య అగ్రహారంగా యిచ్చిరి యిం
దుకుదాఖలా యీ కవిశ్వరుడు చెప్పిన పదపద్యాలలో వుంన్నది యిది
గాక సదాశివరాయలు రాజ్యం శెయుచుండ్డగాను శ్రీమద్వజనాదిష
ట్కర్మనిరతులైన కొప్పోల్కు ప్రతినామమైన కృష్ణరాయపురం స్తితా
శేష విద్వత్ మహాజనాలకుంన్ను శ్రీమన్మహామండ్డలేశ్వర నంద్యాల
తింమ్మయ్యదేవ మహారాజులు తిప్పరాజుంగారి అనతిన కాశ్యపగోత్రం
ఆపస్తంభ సూత్రం యిజుశాఖాధ్యాయులైన అందగుల పర్వతరాజు
పుత్రుండు పెదమలపురాజుంగారు ధారవోశి యిచ్చిన శాసనక్రమమె
ట్లంన్నను కృష్ణదేవమహారాయలు మీ కొపోలు తిప్పులూరి గ్రామాల
ను గ్రామకట్నం సుంకం స్థావరాలు సహా సర్వమాన్యం అగ్రహారాలు
గాను తాంమ్ర శాసనం పూర్వకంగాను సదాశివదేవ మహారాయలు
నంద్యాల తింమ్మరాజు నారపరాజుగారికి నాయంకరానక్కు ఘండికోట
దుర్గ్గం పాలిస్తెను ఆ తింమ్మరాజు నారపరాజుగారు పూర్వం మర్యాద
కొప్పోలు తిప్పులూరు గ్రామకట్నం సుంఖం స్థావరాలు అడుకోలు
సర్వమాన్యంగాను తమకు పుణ్యంగాను మానితిమి అని శాలివాహన

శకవరుషంబులు ౧౪౬౬ అగునేటి క్రోధిసంవత్సర ఆషాఢ శు ౧౫
లు శిలాశాసనం కొప్పొలుగ్రామాన శిద్ధేశ్వరుని దేవాలయం వద్ద నిలవ
రాతికి శాసనం వేయించ్చినారు ——

కామలాపురానకు మూడు పరవులు పడమర తిప్పలూరు అనేగ్రామం
కృష్ణరాయుల వద్ద వుంన్న అష్టదిగ్గజకవిశ్వరులకు సర్వమాన్యం అగ్ర
హారంగా యిచ్చిరి యిందుకు దాఖలా పైనవ్రాశ్ని శాసనంలో వుంన్నది

౧ కామలాపురానకు దక్షిణం మూడు పరవుల దూరమున పైంది
కాలువ అనేగ్రామం బ్రాహ్మలకు సర్వమాన్య అగ్రహారంగా యిచ్చి
కృష్ణరాయపురమనే నామాభిధానము చేశి వుందిరి యిందుకు దాఖలా
పైంది కాలువ గ్రామానుకు పడమర కోటలో చంన్నకేశవస్వామి గర్భ
గుడిరాతికి వుండేది శాలివాహన శకవరుషంబుల ౧౪౪౫ అగునేటి
చిత్రభాను సంవత్సర చైత్ర బ ౩౦లు కృష్ణరాయపుర అగ్రహారాన కాం
మ్మలుగా యిచ్చె వత్తరాన దొంమ్మలుగా పైంది కాల్వ చంన్నకేశవస్వామికి
సమర్పించ్చిరి అని వుంన్నది ——

౧ కామలాపురానకు పడమర నాల్గుపరవుల దూరమున యెర్రగుంట
అనేగ్రామం కంద్దనవోలి పెంన్నప్ప నాయని కొమారుడు నాగప్పనా
యునిగారికి అమరానుకం పాలించ్చిన రామేశ్వర పాదటూరి శేమలూనే
యర్రగుంట్ల గ్రామం నాగప్పనాయనింగారు దేవప్ప కొనప్పగారికి వుం
బ్బళి పాలించ్చిన యర్రగుంట్లను వెంది కొండ తైయ్యగుడి ముందరను
చలివిందిరికి నీళ్లు పోశెవారికి చేను ౨౪ మాన్యం యిచ్చి శాలివాహన

శకవరుషంబులు ౧౪౮౪ అగునేటి ప్రమాది సం॥ ఆషాఢ శు ౧౧లు
శిలాశాసనం వెయింపించినది యిత్రగుంట్ల గ్రామాన వూరుబావది అరగుమ
శాసనం వున్నది యీ శాసనంలో యీ శకాన్కు చిత్రభాను సం॥వ్రం
అవౌను ప్రమాది సంవత్సర అని వ్రాశివుండెది స్పష్టంవిత్పాసంగా వున్నది—

౧ కామలాపురాన్కు నైరుతి అయిదు పరువుల దూరమున పొడ
దుత్తి అనె గ్రామం యీ పైన వ్రాశ్ని కంద్లనవోలి పెమ్మన్నప్ప నాయని
కొమారుడు నాగప్ప నాయునికి కృష్ణదెవమహారాయలు నాయంకరాన్కు
పాలించ్చిన గుదిబాటికి చెల్లె పొడదుత్తి గ్రామాన కృష్ణరాయులుకు పుణ్యం
గ్యాం గాను అశ్వలాయన సూత్ర వశిష్ఠ రుశాఖాధ్యాయులైన పరు
వత భట్ల కొమారుడు సర్వాపరున్కు చెను బ॥ పదిర౪ వ్రుభయం
౩ ॥౪ యిచ్చి శిలాశాసనం శాలివాహన శకవరుషంబులు ౧౪౪౧
అగునేటి చిత్రభాను సంవత్సర ఆశ్వీజ శు ౧౦ సోనాడు వెయించినారు
ఆ శాసనం పొడదుత్తి గ్రామాన్కు దక్షిణం అరపరువు దూరమున
మజరా వెంకటాపురం పొలం లో దుక్కి లోను రాయి వున్నది—

౧ కామలాపురాన్కు పడమర రెండుపరువుల దూరమున
తురకపల్లె మజరా అగస్తి లింగయపల్లె అనె గ్రామభూమి పూర్వం చది
పిరెల పొలం వుండ్నగాను కృష్ణరాయలవారు శాలివాహనశకవరుషం
బులు ౧౪౪౨ పార్థివ సం॥ చదిపిరెల అగస్తినాథుని చదిపిరెలకు
పడమర పొండవ బీడు చెను బ౪ కృష్ణరాయలుకు పుణ్యంగాను
యిస్తిమి అని వున్నది యిందులో అక్షరాలు కొంత శిథిలమైన యీ
శాసనం అగస్తిలింగపల్లెకు తూర్పు చెనులో వున్నది।

యీ నాల్గు పుట్ల భూమి చదిపిరెల అగస్తీశ్వరునికి యిచ్చిన తరువాత కొంపుల చేరి యిండ్లు కట్టుకుని భూమి సాగు చేశినందు చాత ఆగ్రామానకు అగస్తి వింగయపల్లె అనె నామాభిధానము ప్రశిస్తమైనది —

యీ గ్రామానికి వుత్తరం ఉరువు దూరం కొమలాపురానకు పడమర రెండు పరువులు పందిళ్లపల్లె అనె గ్రామం కృష్ణదేవమహారాయలు అయ్యవారసయ్యగారికి వుండి కొట శివభోగాని పందిళ్ల పల్లెగ్రామం నాయంకరానకు పాలించ్చి వుండ్డగాను అయ్యవారసయ్యవారి కొమరగిరి నాయని రంగప్ప నాయునికి అమర నా... వరానుకు పందిళ్లపల్లె గ్రామం యిచ్చి వుండగాను రంగప్పగారు కృష్ణదేవమహారాయులకుంన్ను రాయసం అయ్యవారసయ్య కుంన పుణ్యాంగాను శాలివాహనశకవరుషంబులు ౧౪౪౨ అగునెటి సర్వధారి సం॥ కార్తికశు ౨ స్థిరవారము నాడు చంన్న కెశవస్వామికి వుంరంగం చెశె డోలు నాగసరాల వారికి చేను ౨॥౦ తోట ౧౦ పెరుమాళ్ల సంకీర్తనలో ౧౧ శబాసరికి చేను ౧౨ యిచ్చి పందిళ్ల గ్రామానకు దక్షిణం చంన్న కెశవుని ద్వారం వద్ద శిలాశాసనం వెయించినారు —

యిందులో యీ శకానకు సర్వధారి సం॥ అనిప్రాశివుంన్నది యీ శకానకు పార్థివ సం॥ అవుతుంన్నది గనుక స్వల్పం విద్యా ...ంగా వుంన్నది ————

౧ కొమలాపురానకు వాయివ్యం అయిదు పరువు లదూరమున పొట్లదుర్తి గ్రామం పూర్వం చంన్నతాబాబాలో అనుభవ అయి

వుండగాను యీ పల్లమల్లానాయని నాయంకరాన్కి చెల్లుతువుండ్డే
గాను పొట్లదుర్తి అగస్త్యేశ్వరునికి డెబు నాగసరం వారికి చెను ౧౪
మడి ౨ ౧ వుభయం. ఖి। యిచ్చి శాసనం పొట్లదుర్తి గ్రామాన్కి
వుత్తరం పాడు గా వున్న అగస్త్యేశ్వరుని దేవాలయంవద్ద శిలాశాస
నం వేయించినారు పాటి సారాంశం దిగువవ్రాశినాను

శాలివాహన శకవరుషంబులు ౧౪౪౨ అగునేటి పార్థివ సం॥ జ్యేష్ఠ
౧౫ సో। శ్రీమత్పార్వతీ వదనారవిందగ కందళిత దినకరప్రభా భాస
మాన మన్మథగర్వ పర్వత నిర్వాపణ సుపర్వరాజ దౌవారరాజమాన
వజ్రాయుధ సకల దిక్పాలక మౌళి మణి మరీచి ప్రభయుద్ది గుణిత
పాదాంభోరుహానష్టాగ్ర మంత్రాల అనేక కోటి బ్రహ్మాండ మండల
గర్భీకరణా నిజ బహుబాదండ సంపాదిత కీర్తి కర్పూర రహిత
పద్మభవాండ అండకే నిశాట విపాటన పాటవ క్రియా కుశల శూలా
యుధ వర అనంత సూర్య తేజో విరాజిత సకల దేవతా సార్వభౌము
లైన పొట్లదుర్తి అగస్త్యేశ్వర లింగానకు శ్రీమద్విప్పర్లాదిత్యమహా
మాను కలాల కరవాళ భైరవ గండర గండ గండభేరుండ వుదండ
పులియవారోలు గండ కటకవానిబ్బర గండ పాత్తుమ్పుర గండ
తెరా సామంత బారా మండ వీకర గండ రక్తచ్ఛత్రా ద్యనేక బిరుద ప్ర
సిస్త సహితులైన జూపల్లి రామానాయంగారి ప్రపౌత్రులు శింగమ
నాయనింగారి పౌత్రులు రామానాయనింగారి పుత్రులు చల్లమాంబా
గర్భ పుణ్యోదయులైన ముల్లానాయనింగారు సమర్పించియిచ్చిన
భూదాన ధర్మ శాసనం క్రమము మానాయంకరాన్కు కృష్ణదేవ

మహారాయలు పాలించ్చ నవధరించ్చిన చెన్నూర్గరు శివము చెళ్లి పొట్లదుర్తి గ్రామానను అగస్తీశ్వరుని దేవాలు నాగసరాలవారికి చెను ౧౧ పుట్టయుం ౩౧౦ సమర్పిస్తిమి అని వ్రాసి వున్నది —

౧ పైన వ్రాశిన తిప్పలూరు గ్రామం అష్టదిగ్గజ కవిశ్వరులకు సర్వాగ్రహారంగా యిచ్చినందుకు రెండో దాఖలా తిప్పలూరి గ్రామాన్కు తూర్పు సొప్పు వాముగా వున్న శాసనం శాలివాహనశక వరుషం బులు ౧౪౫౦ అగునేటి సర్వజిత్తు సం॥ శ్రావణ బ ౩౦ సౌ శ్రీ కృష్ణదేవ మహారాయలవారు అష్టదిగ్గజ కవిశ్వరులకు ధారవోసి యిచ్చిన తిప్పలూరి అగ్రహారమందు దొంమ్మలుంకవు యిచ్చి వున్న యీ గ్రామాన వున్న శివ విష్ణు దేవాలయాల వెరావరు ఆరగింపులకు సమర్పించ్చిరి ——

యీ కృష్ణదేవ మహారాయలు ప్రభుత్వం చెశ్నిది శాసనముల వెరావరు దాఖలా ప్రకారం శాలివాహన శక వరుషంబులు ౧౪౩౧ శుక్ల సంవత్సరం ఆరభ్య శాలివాహనశక వరుషంబులు ౧౪౫౧ వరకు యిరువై రెండు యెండ్లు ప్రభుత్వం చెశిరి యిందుకు హంపి విరూపాక్షంలో శాసనముల దాఖలా వున్నది —

౧౯ తరువాత కృష్ణరాయల కొమారుడు అచ్యుత దేవమహా
రాయలు విజయనగరమందు వజ్ర సింహాసనారూఢుండై పృథివి
సాంమ్రాజ్యం శేయుచుండ్దగా కామలాపురం తాలూకులో బ్రాహ్మణ్లు
యిచ్చిన అగ్రహారాలున్ను వారి వారికి నాయంకరాన్ను యిచ్చిన వివరము
౧ కామలాపురానకు వాయివ్యం అయిదు పరుల దూరమున పొట్ల
దుర్తి అనే గ్రామం శ్రీమన్మహా మండలేశ్వర సంకరాజు పెదతిరు
మలరాజుంగారికి పాలించ్చు నవధరించ్చిన చెన్నూరు శీమలోని పొట్ల
దుర్తి శ్రీమన్మహామండలేశ్వర నందనవోలి రామరాజు శ్రీరంగరాజు
తిరుమలయ్య దేవమహారాజులు వుంబ్బళి పాలించ్చిన పొట్లదుర
తును మూలస్థానేశ్వరునికి పూర్వాన చెల్లే చేను ఖ౧౦ గాక శాలివాహన
శకవరుషంబులు ౧౪౭౪ అగునేటి నందన సంవత్సర మాఘ శు౧
ఆదివార పుంణ్యకాలమందు అచ్యుతరాజుంగారికి పుణ్యంగాను
నైవేద్యానకు చేను ఖ౧౦ వుభయం ఖ౧౦ వడి మడి త్రితాన చెల్లేటి
ఖ ౧౹౨ గాక మడి ఖ ౦౹౨ వుభయం మడికి పుష్పాలతోటమ ౧౹
వుభయం చేను ఖ౹ మడి ఖ౨ తోటమ ౧౹౦ యిందులో అభిషేకా
నకు వుదకం తెచ్చేటప్పుడు గొడుగుపట్టేవాన్కి చేను ఖ ౪౧ గాక నివి
చినది దేవునికి యిరాంత్రపాకం శాసనం పైన వ్రాశ్ని పొట్లదుర్తి గ్రా
మాన వుత్తరం ఖిలమై వున్న మూలస్థానేశ్వరుని దేవాలయంవద్ద
శిలా శాసనం వుంన్నది ——

౧ కామలాపురానకు పడమర నాల్గు పరువుల దూరమున పెద్దన

పాదు అనే గ్రామం తాటికొప్పు పాపానాయున్ని సకలరాజు పెదతిమ్మ
య్యరాజు గారు ఘంటికోట శీమలోని పెద్దన పాటి గ్రామం వృంబళి
పాలించ్చి వుండ్డగాను పాపానాయుడు యీ గ్రామాన మారకాపురం
చెంన్నరాయున్కి నైవేద్యానుచెను ౹౹ సమర్పించ్చి శాలివాహనశకె
వరుషంబులు ౧౪౫౨ అగునేటి మన్మధ స॥ పుష్య శు ౧ గురువారాన
శిలాశాసనం గ్రామానికి దక్షిణం మారకాపురం చెంన్నరాయుని దేవా
లయం శిలమై వుంన్న వాటివద్ద వెయించ్చినారు ——

౧ తాళ్ళపాకం వారు అనె యింటి పేరుగలిగిన నంద్దవైదీకి బ్రా
హ్మాడు కవీశ్వరున్కి సర్వమాన్యంగా యిచ్చిన గ్రామముల వివరం —

౧ కామలాపురాన్కి దక్షిణం నాల్గు పరుపుల దూరమున మా
చనూరు గ్రామము

౧ యీ గ్రామాన్కి పడమట పరువు దూరమున పూర్వం ప్రౌఢ
దెవరాయల నాడు అల్లిదాన అగ్రహారికులకు యిచ్చివెంటపల్లి గ్రామం

౧ యిందుకు నైరుతి ౧ దూరమున యింవ్వలూరు గ్రామం

౧ యిందుకు వుత్తరం పొదమత్తి గ్రామం

౪

౧ దువ్వూరు తాలూకె కామనూరు గ్రామం

౧ చిటివెలు తాలూకు తంగటూరు ——

౬

యీ ఆరు గ్రామములు ఉంన్ను తాళ్లపాకవారికి సర్వమాన్యంగా నడుస్తువుండెనని ఆ గ్రామస్తులు వాడుకువుంన్నారు గాని శిలాశాసనముల రుజు అగపడలేదు. యీ తాళ్లపాకవారు కవిశ్వర్లున్ను బహు ప్రఖ్యాతిగా జనులు వాడుకొనేదికలదు —

కామలాపురానకు పడమర వక్కపరువు దూరమయిన పాకగులపాడు అనే గ్రామం శాలివాహన శకవరుషంబులు ౧౪౫౮ అగునేటి దుర్ముఖి సం॥ మార్గశిర శు ౧౦ సోమవారము నాడు గండికోట శీమలోను చదిపిరెంతు వుత్తరాన పందిళ్లపల్లె యీశాన్యం యెర్రగుడిపాడు తూర్పు కొకటూనకు ఆగ్నేయం సంమటూరికి దక్షిణం కామలాపురానకు పడమర మధ్యప్రదేశమైన పాకగులపాడు గ్రామం [illegible] నవుండే తిరువెంగళనాధునికి పెనుగొండ వీరపంణాంగారు ధారవోయ యిచ్చి ఆ దేవాలయం శిలాశాసనం వేయించినారు —

౩ పుష్పగిరిలో వుంన్న వైద్యనాధునికి సర్వమాన్యంగా నడుస్తు వుంన్న గ్రామముల వివరం -

౧ మొటూరు ౧ మిడమూరు ౧ గంగవరం

అంత్తు కామలాపురం తా॥ గ్రామములు 3 యిదిగాక చంగూర తా॥ సరువనపల్లె అంత్తు వైద్యనాధునికి నడిచెడి చంన్నకేశవస్వామికి చినమాచుపల్లె కృష్ణరాయదత్తం పాపారెడ్డిపల్లె త్రితీయాంశం యిదిగాక కొటవల్లూరు ౧

యీప్రకారం నడుస్తువుండగా దాఖలా పుష్పగిరిలో వెలసిన నా
థుని దేవళం వద్ద శాసనంలో శాలివాహన శకవరుషంబులు ౧౪౬౩
ప్లవ సం॥ వైశాఖ బ ౩ గురువారం నాడు శాసనం వేయించినారు

౧౯ యీ అచ్యుతరాయుల ప్రభుత్వం చెప్పేది శాసనముల యొకటి
దాఖలా ప్రకారం శాలివాహన శకవరుషంబులు ౧౪౫౩ ఆరభ్యం శాలి
వాహన శకవరుషంబులు ౧౪౬౩ పర్యంతం ౧౧ యేండ్లు

౨౦ తరువాత సదాశివదేవ మహారాయులు విజయనగరమందు వజ్ర
సింహాసనారూఢుండై పృధివి సామ్రాజ్యం చేయుచుండగాను యీ
తాలూకు వుదయగిరి రాజ్యానకు చెల్లెపుండికోట సీమలోని అని
వున్నది యీ రాయల ప్రభుత్వంలో పుండికోట నంద్యాల తిమ్మ
రాజు గారికి నాయంకరానకు చెల్లుతు వుండెది యీ పుండికోట
నంద్యాల తిమ్మరాజు తరువాత నారప్పరాజు వెలసిన నంద్యాల
రాజులకు పుండికోట సీమ నాయంకరానకు చెల్లుతువుండెను యీ
సదాశివరాయల ప్రభుత్వంలో యీ కామలాపురం తాలూకులో చెన్న
ధర్మ సర్వమాన్యపు అగ్రహారాలున్ను వారి నాయంకరానకు
(చెల్లుతు వుండెను యీ సదాశివరాయల ప్రభుత్వంలో యీ కామలా
పురం) నడుస్తు వున్నది శాసనముల సారాంశము—

౧ కామలాపురానకు వుత్తరం ఆరు పరుగుల దూరమున సంమటూరు
అనే గ్రామం శాలివాహన శక వరుషంబులు ౧౪౬౫ శోభకృతు సం
వత్సరాన బ్రాహ్మలకు సర్వమాన్య అగ్రహారం అయ్యింది తరువాత

శాలివాహనశకవరుషంబులు ౧౪౨౩ అగునేటి విరోధికృతు సం
వత్సర చైత్ర బ౧౦లు శ్రీమన్మహామండలేశ్వర సం...ల్యాలనరశింగ్గ
దేవమహారాజులగారి కొమారుడు నారపదేవమహారాజులుంగారి
సదాశివదేవమహారాజులుంగారు మామ నాయంకర్రానుగ్గా పాలిం
చిన వుదయగిరి చావడికి చెన్ని ఘుండికోట శీమకు చెల్లి వయిలికొం
ట శీమలోని సంమటూరికిన్ని గద్దమయ్యపల్లెకున్ను శ్రీభాష్య
పురమనేటి సర్వమాన్య అగ్రహారము చంన్నరాయనికిన్ని ఆయి
గార్లకున్ను కృతం పైనవున్న శోభకృతు సంవత్సరాన ద్వార
హొర్ని శాసనాలున్ను దానపత్రాలున్ను యిచ్చి గరాసుంబ వృత్తులు
ఏర్పరచి చేశి చరుం... ౧౫౮ ప్రకారంచేశి నడుస్తున్నందువల్ల గాను
చంన్నరాయని వారున్ను ఆయుంగార్లున్ను గృహారామక్షేత్రాల
నిమిత్తమై కలపొంచ్చి వుభయవాదులు మెదిం...బాంటికేరాంగా
ను విచారించ్చి కలహాలు మాని శుష్కరోత్తరమై ఆచంద్రార్కమై
వుండేటట్టుగాను సావర్ణం చేశి ఖండవి...గాను గృహారామక్షె
త్రాలు పంచ్చిపెట్టి వివరంగా వ్రాశి సంమ్మటూరు గ్రామాన చంన్నరా
యనిదేవళంలో నిలరాతికి శిలాశాసనం వెయుంచినారు.

. యీ గ్రామందేవ నికె శాలివాహనశకవరుషంబులు ౧౪౨౫
ప్రమాదిచ సంవత్సర మాఘశు ౫లు శ్రీమన్మహామండలేశ్వర సం
ద్వాల హొబళప్ప దేవమహారాజుల కొమారుడు చినహొబళప్పదేవ
మహారాజులుగారు సంమ్మటూరికి పతినామమైన శ్రీభాష్యపురం
కేశవపెరుమాళ్లకు ప్రతిసంవుమందు ఆచంద్రార్కస్థాయిగాను

తిరుకోనేటిలోను తెప్ప తిరునాళ్ల మహోత్సవం అవధరించ్చేటందుకు
వరహాలక్షేత్రమున్ను తిరువధ్యాయనం తిరునాళ్లకు పధిగ ౧౦
వరహాలక్షేత్రమున్ను పుష్యయం రెండు తిరునాళ్లకున్ను పధిహేను
వరహాలకున్ను వచ్చిన క్షేత్రం ఖ ౧ చెనున్ను సదాశివదేవమహారా
యుల ధర్మ నాయంకరానకు పాలించ్చిన వుదయగిరి చావడికి చెల్లె
షుండికోట శీమకు చెల్లె ముగికినాటి శీమలోని బదిపిరెల గ్రామమందు
మల్లి శాధుని కాలువచెని స్థలం సముపిర్పించ్చి పైన వ్రాశ్ని శాసనాను
దక్షిణంగా శిలాశాసనం వేయించ్చినారు.

యీ దేవునికె శాలివాహన శకవరుషంబులు ౧౭౨౪ ౧౭౯౧
నేటి పింగళ సం॥ అశ్వీజ ౨ శు శ్రీమన్మహామండలేశ్వర పైనవ్రా
సండ్లాల అవుబళేశ్వర దేవ మహారాజుల కొమారుడు చిన అవుబళే
శ్వర దేవమహారాజులు సంప్రతి టూరికి ప్రతినాముమైన యీరాగాప్ప
పురం చెన్న కేశవ పెరుమాళ్లకు ఆశ్వీజ మాసమందు తిరునాళ్ల
మహోత్సవానకు గ౹ వరహాలక్షేత్రమున్ను చైత్ర మాసమందు
శ్రీ బాష్యగార్ల తిరునాళ్లు వైశాఖ మాసమందున్ను తిరునాళ్లు
అవధరించేటందుకు గ ౧౦ వరహాలక్షేత్రమున్ను వరవల మండపన్ను
మండపం మీదను తిరువిసం ఆరగించేటందుకు గ ౩ వరహాలక్షేత్ర
మున్ను వెండిగ౹౦ యీరాక్షై వరహాలక్షేత్రమున్ను మాన్య సదా
శివదేవమహారాయులు నాయంకరానకు పాలించ్చిన వుదయగిరి
చావడికి చెల్లె షుండికోట శీమకు చెల్లె ముగికినాటి శీమలోని

చదిపిరాల గ్రామమందు కొమూరుని కొల్వ బత్తుని కొల్వు చెనిస్థలాలు
రెండున్ను ఖ ౧॥ ౩।౭ అక్షరాలాను వ్రుటెంచ్ని పదముత్తముంన్ను
తుంచెదుంన్ను రెండు ఖుంత్రలు చెను సమర్పించ్ని పైన ప్రాశ్న చంన్న
కేశవుని గర్భగుడి శాసనం వెయించినారు

౧ కొమలాపురానకు పడమర పది పరువుల దూరమున కొలవలి
అనె గ్రామం శ్రీమన్మహా నాయకాచార్యులైన వరాంనవ్రుల దాదినాయని
పెదపాపి నాయనింగారికి అమర నాయంకరానకు ఝుండి కోట శీమ
లొని కొలవలి గ్రామం నడుస్తువుండ్నగాను శాలివాహన శకవరుషంబు
లు ౧౪౭౮ అగునెటి ప్లవంగ సం॥ ఆశ్వీజ శు ౨ గురువారము
నాడు పాలకొండ అనె కాపు నరాతి తొవించినందుకు దసవంధం మాన్యా
యిచ్చి గ్రామాన వూరు చావడి వద్ద అరగున శాసనం వెయించినారు —

౧ యీ కొలవలి గ్రామానకు తూర్పు వక్షు పరువు దూరమున వెల
దుర్తి అనె గ్రామం మానవ్రులి ఇంమ్మడి బసివి నాయనిగారికి ఝుం
డికోట శీమలొని వెలదుర్తి గ్రామం నాయంకరానకు చెల్లుతు
వుండ్నగాను ధర్మం చెశి శాలివాహన శకవరుషంబులు ౧౪౭౭
అగునెటి సౌమ్య సంవత్సురాన వెయించిన శాసనమునకు వివరం —

౧ యీ శకంలొనె ఆషాఢ శు ౧౧లు చంన్నరాయుని దివ్యమహా
వ్రువాను కుంన్ను దశమి వుత్సవాలకున్ను డొళ్ల నాగసరాల గావ
చెసె మంగల చంన్నాజులకు చెను ఖ॥౭ తొట మ ౧ యిచ్చి వెల
దుర్తి గ్రామానకు వుత్తరం చంన్న కేశవుని దెవాలయం యెదుట

ద్వారం వద్ద శాసనం వుంన్నది ————

౧ యీ దేవాలయం ప్రాకారం లోతట్టు యీ శకం లోనె యీదెల లోనె రెండో శాసనం చెంన్నకేశవ స్వామికి దక్షిణ మహాద్వారానకు ప్పాట సంవత్సరం సమర్పించ్చినారు

౨ యీ దేవాలయానకు తూర్పు పాడుగా వుంన్న శివాలయం వద్ద యీ శక సం|| లోనె పొల్లగాను ౧౧ఖ శివార్చకులైన తంమ్ముళ్ళ వాండ్లకు చెను ౫౹౹౦ యిచ్చినారు

౩ కామలాపురానకు పడమర రెండు మైళ్ళదూరమున యిర్ర గుడిపాటి గ్రామం సంబ్బాల నారప్పరాజు గారికి వుండికోట శీమ ... చి వుండ్డగాను శ్రీమన్మహా మండలేశ్వర ఆత్రేయస గోత్ర పవిత్రులైన ప్రత్తి కొండ్ర కొండ్రాజు దేవమహారాయల కొమారుడు వరదరాజుగారు తమకు నారప్ప రాజుగారు వుంచ్చుకొ పాలించ్చిన వుండికోట శీమను చెల్లె యిర్ర గుడి పాటి గ్రామాన శ్రీ చెంన్నకేశవ మూర్తికి అరగింపుకు నారపరాజుగారికి పుణ్యంగాను ధారవోశి యిచ్చిన పొలంబ్బున్ను శ్రీముఖ ప్లవ సంవత్సరాన దళవాయి సోమరసం తిరుమలయ్య గారు సమర్పించ్చి యిచ్చిన పొలం ౫రన్ను వ్యవసాయం ౫ ఽ పొలము కుంన్ను చతుస్సీమ యేర్పరించ్చిన వివరం దక్షిణానకు తిప్పలూరు సరిసల పొలిమెర పడమటికి యిర్రగుంట్ల పొలిమెర వుత్తరానకు కొవటం పొలిమెర తూర్పున సెసి యీ చతుస్సీమ కుంన్న వలయమాన ముద్రలవేశి శ్రీ కేశవమూర్తికి నారపరాజు

గారికి పుణ్యంగాను సమర్పించ్చి శాలివాహనశకవరుషంబులు ౧౪౬౫ అగునేటి శోభకృతు సం॥ మాఘ శు ౧౫ లు ఉద్ర గుడి పాటి గ్రామాన చెన్నకేశవుని దేవాలయంలోనిలవరాతికి శాసనం వేయించ్చినారు

తరువాతను శ్రీమన్మహామండలేశ్వర నంద్యాల తిమ్మరాజు గారు పుండిదుర్గం పాలిస్తు వుండ్గాను శాలివాహనశకవరుషంబులు ౧౪౬౯ అగునేటి ప్లవంగ సం॥ భాద్రపద శు ౧౫ లు సదాశివదేవ మహారాయల ఆనతిని పుండికోట సీమలోను యీ గుడిపాటి గ్రామాన మంగలవాండ్లు మంగలవాండ్లు అచ్చె పన్నుకానికెలు సిద్దాయం కానికెలు వెట్టివెము త్రయకేడ్దాయం కేసుధ నాయని వాలు దాంమ్మూరి పంన్ను సహాగాను మనించ్చి యీ దేవాలయానకు పడమర గరుడస్తంభం వద్ద శాసనం వేయించ్చినారు ——

తరువాతను యీ గ్రామం మోటువెంట తిమ్మరాజులగారి నాయంకరా చెల్లుతు వుండ్గాను చెన్నధర్మం

౧ శాలివాహనశకవరుషంబులు ౧౪౭౧ అగునేటి సౌమ్య సం॥ పుష్య బ ౩౦ లు ఆత్రేయ గోత్రం ఆపస్తంభ సూత్రం యజుశ్శాఖాధ్యాయులైన సోమవంశాద్భవులైన మోటువెంటి తిరుమలయ్యదేవమహా రాజులుంగారి పుత్రులు తిమ్మరాజుంగారు అనివెమల శ్రీకొండసింగరి శ్రీనృసింహదేవునికి మధ్యాహ్నం అవసరానకు గావేపావన శ్రీనృ సింహదేవుని సంన్నిధిని యిచ్చిన భూదానధర్మశాసనక్రమమెట్లున్నదనగా

సదాశివదేవ మహారాయలుగారు నంద్యాల తిమ్మయ్యదేవమహా
రాజులుంగారికి నాయంకరానకు పాలించ్చ నవధరించ్చిన ఘండి
కోట సీమలోను మాకు వంబళికి చెల్లె యెఱ్ఱగుడిపాటి గ్రామములు
లోను తథాతిథి సూర్యగ్రహణ పుణ్యకాలమందు చెను ఖ॥
ధారవోశి సమర్పించ్చి యీచెన్నకేశవస్వామి ప్రాకారం లోతట్టు
న దక్షిణం ప్రాకారం రాతికి శాసనం వేయించ్చినారు —

యీప్రాకారాను ఉత్తరం తట్టున రాతికి శాసనం వుండేది
శాలివాహనశక వరుషంబులు ౧౪౭౩ అగునేటి విరో॥ వృతుసు॥
నిజ భాద్రపద శు ౧౨లు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకులు
వైన చతుర్దశ భువనాధీశ్వరుండైన అహోబళేశ్వరుల సంన్ని
ధిని కొండ మీదను సంపూర్ణ శ్వారి కొవిలను దినం ౧కి శ్రీవైష్ణ
వులు ౧౨ ఆరగించెటట్టు కట్టడ చేశి యిచ్చిన భూదానధర్మశాస
నక్రమమెట్లంన్నను ఆత్రేయ గోత్ర ఆపస్తంభ సూత్ర యజుశా
ఖాధ్యాయులైన సోమ వంశోద్భవులైన కొండవీటి తిమ్మయ్యదేవ
మహారాజులుగారి పౌత్రులైన తిమ్మయ్యదేవ మహారాజులుంగారి పు
త్రులైన తిమ్మయ్యవారి నాయంకరానకు పాలించ్చ నవధరించ్చి
న ఘండికోట శీమలోన వరాకు వంబళికి యిచ్చిన యెఱ్ఱగుడిపాటి
గ్రామాన చెను ఖ౧న్ను యీ తథాతిథి పుణ్యకాలమందు పినాకిని
నదీతీరమందు శ్రీలోకపావన శ్రీనృసింహదేవుని సంన్నిధిని
ధారవోశి సమర్పిస్తిమి అని వ్రాశి వుండేది ——

౧ కసుబా కామలాపురం శ్రీమన్మహామండలేశ్వర రామరాజు పాప తిమ్మయ్య దేవమహారాజులంగారి నాయంకరాన్కు పాలించ్చిన పౌరగ్రామం శీమలోని కామలాపురగ్రామానను యీ గ్రామం వద్ద వుంన్న కంచ్చి వరదరాజు పెరుమాళ్లకు రామరాజు పాప తిమ్మయ్యరాజుగారి కార్యకర్తృలైన దళవాయి తిమ్మరాజుగారు యిచ్చిన ధర్మశాసనక్రమము వరాకు తిమ్మయ్యరాజువారు వుంబ్బళికే పాలించ్చిన కామలాపురంలోను మూర్తిరెడ్డి కాలువకు జెల్లెఘుడిగా నుండ్డిన దేవబ్రాహ్మణ స్థానమాన్యాలు గాకెగుత్తకు నిలిచినమడి ఖ ౩॥ న్ను దీపారాధనమొదలైన వాటికి సమర్పించ్చి శాలివాహనశకవరుషంబులు ౧౪౨౩ అగునేటి విరోధికృతు సం॥ అధిక భాద్రపద బ ౧౦ లు పైన వుక్ష్ని వరదరాజస్వామి దేవాలయం ప్రాకారంలో తట్టుగాను ఆంజనేయుల దేవాలయం రాతికి శాసనం వేయించ్చినారు

౧ కామలాపురాన్కు వుత్తరం రెండు పరువుల దూరమున వెదరూరు అనే గ్రామం సదాశివరాయులు కందాళం వరదాచార్యుల వారికి సర్వాగ్రహారంగా యిచ్చి ఆగ్రామాన్కు తూర్పున్ను పడమర పొలిమేరలో శాసనం వెయించ్చినది —

వెదరూరుకి ప్రతినామమైన సదాశివరాయపురం కందాళం వరదాచార్యుల వారి అగ్రహారం ——

యీ ప్రకారం వ్రాశ వుంన్నది శకె సం॥ తెలియవెదు సర్వళీకులు యీ

గ్రామం అగ్రహారంగా వుండెను అని వాడుతున్నారు——

౧. కాములాం పురానుకు పడమర నాల్గు పరువుల దూరమున కొడూరు అనే గ్రామం నంద్యాల తిమ్మరాజు ఘండికోట దుర్గం యేలుతు వుండగాను యీ గ్రామం ఘండికోటలో చెల్లుతువుండగాను అళిరామ రాజుల అనతిని కొడూరి మంగలవాండ్లు అప్పై పంన్ను వాన్లింప్పి శాలివాహన శకవరుషంబులు ౧౪౭౯ ప్లవంగ సం॥ మార్గశిర శు ౧౫ లు గ్రామానికి దక్షిణాం విఘ్నేశ్వరుని దేవళం వద్ద శాసనం వేయించ్చినారు——

తరువాత యీ నంద్యాల తిమ్మరాజు గారికి ఘండికోట దుర్గ నాయంకేరు రానుక్కు చెల్లుతువుండగాను యీ కొడూరు గ్రామానికి అందిరాజు కొడూరు అనివాడికే వలదు యెందుకు కారణం అందిరాజు అనే రాజు తు యీ గ్రామం పూర్వ్ర నడుస్తువుండెను అని వాడుతున్నారు ఎలా నంద్యాల తిమ్మ రాజుల గారి దినములలో శ్రీమన్మహా మండలేశ్వర పసుపుల తిమ్మరాజు గారికి ఘండికోట సీమలోని అందిరాజు కొడూరు గ్రామం వుంబళిగా పాలించ్చి వుండగాను యీ గ్రామానవుంన్న చంన్న కేశవ స్వామికి గ్రామ సంబంధ దశమి మహా పునాదుకుంన్న శ్రీరామ జయంత్తి సంక్రాంత్తి మొదలుపాలు సమర్పించ్చి శాలివాహన శకవరుషంబులు ౧౪౨౦ లగునేటి కీలక సం॥ శ్రావణ బ ౧౧లు శాసనం అంజనేయుల దేవళం వద్ద వేయించ్చినారు

యీ పై నవ్రాశ్న పసుపుల తిమ్మరాజు గారే శాలివాహన శకవరుషంబులు ౧౪౨౧ సౌమ్య సంవత్సర మాఘ శు ౧౨ లు యీ కొడూరి

గ్రామానికి వుత్తరం యీరాజు పేరటను మాంకినాయని వెళ్ళినాయునితో
మారుదు బసవప్ప అనే వాడు పాళెం కట్టించినందువల్ల అతనికి మాన్యం
చేను ౧ ౧ గ నన్ని ఆ పాళ్యానికి అయిదు యేండ్లకు శిద్దాయం న్యూకౌలుంన్న
పాండవ బీడు మందర బీడు దుంన్ని నందుకు మొదటి యేడు ౧ ౧కి ౬॥౦
రెండోయేడు ౧ ౧కి ౬॥ మూడోయేడు ౩ ౧కి ౬॥। నాలుగోయేడు
౨ ౧ కి ౬ ౧ అయిదోయేడు ౨ ౧ కి ౬ ౧॥ యీ ప్రకారం నిర్ణ
యించె శిలపై నవ్రాశ్ని శాసనాన్కి దక్షిణాం శాసనం వేయించ్చినారు.

యీ శక సం॥ లోనే నంద్యాల అవుబళరాజుగారు చెంన్నకేశవ
స్వామి ధర్మం చెశ్ని శాసనం వుండెది శిధిలమైనది——

యీ పసపుల తింమ్మరాజుగారి శాలివాహన శకవరుషంబులు
౧౪౩౫ అగునేటి ప్రమాదిచ సం॥ కార్తీక శు ౧౫లు నంద్యాల తింమ్మ
రాజుంగారి దివయులగా. అందిరాజు కొడుకు రెడ్డెయరెడ్డి కొమారుడు
చలమరెడ్డికి పొలిమేర మాన్యం చేను ౨ ౩ యిచ్చి విశ్వేశ్వరుని
దేవాలయం వద్ద శాసనం వేయించ్చినారు.

యీ గ్రామాన చెంన్నకేశవస్వామి దేవళం స్తంభంపైన శాలి
వాహన శకవరుషంబులు ౧౪౨౮ అగునేటి నళ సం॥ పుష్య బ ౧౦లు
శ్రీమన్మహామండలేశ్వర నంద్యాల తింమ్మరాజుగారికి యుండి కోట
సీమ నాయంకర రాజ్యం చేలుతు వుండ్డగాను యీ గ్రామాన వుం
న్న చెంన్నకేశవస్వామికి కొంత్త భూమి మాన్యం యిచ్చినట్టు వుంన్నది
శాసనంలొ కొంన్ని అక్షరాలు శిధిలమైనది. గనుక భూమి యిచ్చిన

నిర్ణయం యిచ్చుటవేదు —

1 యీ కొదూరి గ్రామానకు వాయువ్యం అరపరువు దూరమున దొండ్డపాడు అనే గ్రామం శ్రీమన్మహామండలేశ్వర రామరాజు పినతిమ్మరాజు గారిచేం అమరనాయంకరానకు పాలించ్చిన అవ్వుమసీమ లోని పెదరగ్రామం దొండ్డపాడును శ్రీమద్విఫలా దీక్షా మహామానవరాల వీరవాళ భైరవ గండర గండ్ల గండడు వుదండ్ల పృథివియ మాళ్వలు గండ్ల శపహానిబ్బర గండ్ల హొత్తము వ్వొరగండ్ల తెరా సామంత బారా వండ్ల వీరగండ్ల దివిచూరవెండ్ల రక్తచ్ఛత్రాద్యనేక బిరుద ప్రసిస్త సహితులైన దూపల్లి రామయ్యం యునింగారి కొమారుండు మల్లానాయనింగారు దొండ్డపాటి గోపినాథుని మహోత్సవానకు అగస్తీశ్వరుని పూరిగం దొళ్ళ నాగసరాల వారికి చెనుకర యిచ్చి శాలివాహన శకవరుషంబులు 1723 విరాధికృతు సు॥ వైశాఖ శు 11లు దొండ్డపాటి గోపినాథుని దేవాలయం వద్ద శాసనం వేయించినారు —

శ్రీమతే రామానుజాయ నమః

తరువాత యీ గ్రామం శ్రీమద్వేదమార్గ ప్రతిష్టాపనాచార్యులైన తిరుమల శ్రీ యః పత్యాచార్యుల వారి కొమాత్రె కొనేటమ్మ గారికి నందన్నాల పినవారసింహ్వా రాజయ్య గారు ధారవోశయిచ్చిన దొ॥ గ అగ్రహారం గొండ్డపాటికి ప్రతిసామమైన శ్రీ నృశింహ పురానకు దొండ్డపాటి పొలిమెరను వంకెలో రాతిశాసనం వున్నది

అవి శిథిలమైనది యీ అన్వయం కొదూరి కరణాలు చెప్పినారు యిది గాక యిందుకు రెండో దాఖలా యీ దొంత్రపాటి గ్రామానుకు వాయివ్యం యీ గ్రామంలో చెన్నె మజరా వలసపల్లి గ్రామా నవ్వారు భావి వద్ద పశ్చిమ శాసనం వుండ్గా గాను అవి యిప్పుడు అగపడలేదు ఆ గ్రామస్తులు ఆశాసనం చదివి మాచిన గ్నాపకం చెప్పినది యేమంటె

శ్రీ మన్మహా మండ్లేశ్వర నంద్యాల నారశింహ్వ దేవ మహారాజులు గారు తిరుమల దొనూరి కొనమ్మగారికి దొంత్రపాటి గ్రామం సర్వా గ్రహారం

అని వ్రాశివున్నది—

౧ యీ గ్రామానుకు యీశాన్యం పశ్చిమ పరుపు దూరమున యర్రగుంట్ల అనె గ్రామం దొనూరి కొనయ్యగారికి యీ నంద్యాల నారశింహ్వ రాజుగారి ద్వారా గ్రహీతంగా యిచ్చిరి. యిందుకు దాఖలా యీ యర్రగుంట్ల గ్రామం యొక్క పొలిమెర చతుర్సీమల యిందు వలయు నామనపముద్రలు రాతిపైన చెక్కిడిగువ దొనూరి కొనయ్యగారి అగ్రహారం యర్రగుంట్ల అని ఆ ఆ పొలిమెర శెందా మెగ్రామం వేయుస్తున్నదొ ఆగ్రామం పెరంన్న వ్రాశినారు యీ దొనూరి కొనయ్య అనె బ్రాహ్మణుడె బాలభాగాతం అనె పద్య ప్రొకతం గ్రంథ చెశినాడు అందులో అరవీటి బుక్కరాయల ప్రకరణం తర్వాం శకాలైన నంద్యాలరాజు వంశావళి వ్రాశివున్నది—

౧ కామలాపురానకు తూర్పు రెండు పరువుల దూరమున వటూరు అనె గ్రామం నంద్యాల తిమ్మరాజుంగారి దినములలో బ్రాహ్మలకు

సర్వమాన్య అగ్రహారంగా యిచ్చి కుంతాల పట్నాల ప్రతినామం తిమ్మ
సముద్రం అని పేరుంచ్చి వుండిరి. యిందుకు దాఖలు పల్లెగ్రామానికి దక్షి
ణం పెంగసాల మల్లేశ్వరుని దేవాలయం ద్వారం వద్ద వుండే శాసనం
శాలివాహనశకవరుషంబులు ౧౪౨౭ అగునేటి ప్రమాది సంవత్సర
ఆషాఢ శు ౧౦లు వుదయగిరి రాజ్యాన చెల్లె వుండికోట శేషులవారు
పుష్పగిరి ప్రాంత్యం పెన్నమ దక్షిణం పెదపటాలికి ప్రతినామమైన తిమ్మ
సముద్రం అగ్రహారాను స్వామిహారాదులకు నామ్మ్యలగాను యిరా అగ్రహారి
కులు యిచ్చె ధారన్ను సమర్పించిరి

౧ తా॥ మలాపురానకు పడమర రెండు పరువుల దూరమున పం
డిళ్లపల్లె గ్రామం శ్రీమన్మహామండలేశ్వర గొబూరి తిమ్మరాజుగారి
కొమారుడు కొనయదేవ మహారాజులుంగారు పండిళ్లపల్లెను దేవ
బ్రాహ్మణులకు యిచ్చిన భూదాన ధర్మశాసనం క్రమమోల్లంఘనను సదాశివ
దేవమహారాయులు తిమ్మరాజయ్యగారికి నాయంకరానకు పాలిం
చ్చిన వుండికోటశీమలోని మాను అమరనాయంకరానకు సంప్రాప్తి
తిమ్మరాజయ్యవారు యిచ్చిన పండిళ్లపల్లె గ్రామాన దేవాలయం
చెను కుం॥ బ్రహ్మదాయం చెను ఖ ౪॥ ౪॥ వీరేశ్వరుని దేవళం
కట్టిన తిప్పు బత్తునికి చెను ౩ ౧ వృత్తియం ఖ ౨ః ౧. ౦న్ను గొబూ
రి తిమ్మరాజయ్య చెంన్నమ్మగారికి పుణ్యంగాను సర్వమాన్యంగాను
యిచ్చి పండిళ్లపల్లె గ్రామానకు దక్షిణం చెంన్నరాయని దేవళంవద్ద
శాలివాహనశకవరుషంబులు ౧౪౨౭ అగునేటి ఆనంద సం॥ ఫాల్గుణ
శు ౧౫లు శిలాశాసనం వేయించ్చినారు.

యీ శాసనం వదద్ద యీశ్వర సంవత్సరాన యీ గొబూరి తిమ్మరాజుంగారు శ్రీమన్మహామండలేశ్వర నందెల తిమ్మరాజయ్య దేవమహారాజులుంగారికి పుణ్యముగాను ప్రసన్న వెంకటేశ్వరునికి గొబూరి తిమ్మరాజుగారు ఆర గింపునకు చెను ౨॥౦ అఖండానకు చెను ౬3 బాటసరికి చెను ౬౭ న్ను అరవ వెంకటాద్రికి చెను ౨॥।న్ను సంమ్మెటూరి విశ్వేశ్వరునికి చెను ౬౮ న్ను భోజనపల్లె శ్రీనివాసయ్య గారికి చెను ౨।3 న్ను వెంకట రాయుని కావిలకట్టిన కాశి శద్వాజు బుద్ధరాజుగారికి చెను ౬౮ న్ను సాసరి సానిక్కు చెను ౬౧ తోళునాగసరాలవారికి మూడు వెళశాయుకు చెను ౬౮ న్ను యీ ప్రకారం సమర్పించి శాసనం వేయించినాడు.

యీ సదాశివదేవ మహారాయలు శాలివాహన శకవరుషంబులు ౧౪౬౪ ఆరభ్యం శాలివాహనశకవరుషంబులు ౧౪౯౨ పరియంత్రం వెరకు యీ రాజు ప్రజోత్పత్తి చేస్తూ వుండగాను కృష్ణదేవమహారాయలు అల్లుడు ఆది వారదప్పుడై వుండగాను శాలివాహనశకవరుషంబులు ౧౪౮౬ రక్తాక్షి సం॥లో దళవాయి బాదశాహులు నల్గురు ఏకస్థులై చతురంగబలసమేతులై దండుయెత్తి రాంగాను అళియరామరాజున్ను యుద్ధానకు సన్నద్ధులై కృష్ణాతీరమున యుద్ధమై తురకలు అలి అదిలశాహ బిజాపురం బాదశాహ నిజామశాహ కుతుబుశాహ వీరు అళియరామరాజును దంద్యతాపముంచి అపహరించి విజయనగరానకు వచ్చి రాజు నగళ్ళు పట్టణం యావత్తు దోచి దేవాలయములు కొన్ని కాలపెట్టి

సదాశివరాయలను విజయనగరంలో వుంచి, తాంను అవస్థానన్ను
వెళిపోయిరి యీకలాపన చాల దేశం నిపాతం అయ్యినది యీసదాశివ
రాయలవారి నంద్యాల తింమ్మరాజుగారి కార్యకర్తయైన పెంమ్మసాని
తింమ్మానాయుని పుంటికోటలో వుండెను యీకోటలో వురాన్నుపర
మర అయిదు పరువుల దూరవలన దొంతపాడు అనేగ్రామం జూపల్లి
మల్లానాయని కొమారుడు బొబ్బరాజును నాయంకరానుగా నడుస్తు
వుండగాను క్రమొదూత సంll శ్రావణ శు ౨ శుక్రవారము నాడు
దొంత్పాటి గ్రామాన కుంటె కేటినవారికి మాన్యం చెను ౨౹౦॥ యిచ్చి
ఆ గ్రామాన దేవాలయంలో శాసనం వెయింబ్చినారు అందులో శకం
లేదు పైనవ్రాశ్న జూపల్లి మల్లానాయుని శాసనంలో శకం ౧౪౨౩
వుంన్నది గనుక అతని కొమారుడు యీ బొబ్బరాజుగనుక యిందుకు
శాలివాహనశకం ౧౪౬౭ అవుతున్నది ——

పైనవ్రాశ్ని రాయదత్తమైనటువంటి అగ్రహారాలున్న వారివారికి
నాయంకరాన్ని నడిచె గ్రామమున్ను దేవాలయాన్ని మర్యాద
లున్ను దేశం తురకలచాత దోపు అయ్యినిమిత్తం కొన్ని గ్రామములు
పాడు అయి వుంన్నదున నగరవరి కవుండెను.

తరువాత తురకలు కొంత్తరాజ్యం పెనుగొండదుర్గం కింద చెల్లె
లాగున నిర్ణయం చేశి అందున శ్రీరంగరాజుగారిని పెనుగొండ
దుర్గం యందు వుంచి వుండిరి గనుక శ్రీరంగరాజుగారు పెనుగొం
డపట్టణముందు రత్నసింహాసనాధీశ్వరులైై పృధివిరాజ్యం చేయు

శేషము చంద్రగాను నంద్యాల నారసింహ్వరాజు ఘండికోటలో వుండేను వారి వారికి నాయంకరానకు నడిచినది వారు ధర్మం చెశ్చిదిన్నియూ కామలాపురం లాటాకులో శాసనం యీనకే సారాంశము

౧ కామలాపురానకు పడమర వక్ష పరువు దూరమున చదిపిరెలగ్రామం సూర్యవంశోద్భవ కౌశ్యప గోత్ర ఆపస్తంభ సూత్ర యజుశాఖాధ్యాయులైన శ్రీమన్మహామండలేశ్వర అప్రతివవల్లభ పెద్ద గంగరాజయ్య దేవ చౌడ మహారాజులుంగారి పౌత్రులున్ను శ్రీరంగరాజుగారి పుత్రులున్ను సోమవంశోద్భవ ఆత్రేయగోత్రులైన శ్రీమన్మహామండలేశ్వర అని వారణ శంఖారావ శ్రీనాథరాజు రామయ్య సామంతశృంగార మహాపాత్రులుంగారి పౌత్రులున్ను తైయ్యమంగారి పుత్రులైన ఆచి వెంకటాచార్యుల శిష్యులైన పుణ్యయుతులపవిత్రులైన పెద్ద నారసింగరాజయ్య దేవ చౌడ మహారాజులుంగారు చదుపురెల గోపాలకృష్ణనికిన్ని అగస్త్యేశ్వరునికిన్ని కాలువలు తొవ్వించెప్పుడు మైరావగా కొని యిచ్చిన ధర్మ శాసనం క్రమ మెట్లున్నను జావాంతులైన శ్రీమన్మహామండలేశ్వర నంద్యాల నారసింహ్వరాజయ్య దేవ మహారాజులుంగారు మా నాయంకరానకు పాలించిన ఘండికోటశీమలోని చదిపిరెల గ్రామమందు కాలువ బిలమై వుండగాను పూర్వపు కాలువలు జీరం అయి నీళ్లు పారవు గనక పౌచించి వెంన్న తలపెరలు పుట్టించి కాలువ తొవ్వించెప్పుడు కాలువలు జలసమృద్ధి గలిగి వూర్జితమై వుండేటందుకు శ్రీ గోపాలకృష్ణునికిన్ని అగస్త్యేశ్వరునికిన్ని సమర్పితంగా శ్రీవైష్ణవులమున్ను

బ్రాహ్మలకున్ను సహస్ర భోజనాలు పెట్టేటందులకు సమర్పించ్చి
యిచ్చిన ధర్మశాసన క్రమమెట్లున్నను మాపేరట శింగరాజుకాలువ
కింద్దను దండ్డు డొవను దక్షిణం నీరు పారి పంతిన నగరి మడి చెల్లాను
కొర్రైనా గుత్తైనా నగరివల్ల కొప్పువల్ల మడి ౨ ౧ కి వద్దు ౨॥
అక్షరాలాను యిరుస చెప్పను పుష్పాయులను యియ్య గలవారు
పెళ్లెలు పారు బడిద సంబంధపు మాన్యాలను జాతిపట్టు మాన్యాలను
కొర్రైనా గుత్తైనా భోగస్తమైన స్వయంకృషైన పరంకృషైన మడి
౨ ౧ కి వద్దు ౨॥ చెల్లను యియ్య గలవారు దేవబ్రాహ్మణ వరణి
చెప్పు మాన్యాలను కొర్రైన గుత్తైన భోగస్తమైన మడి ౨ ౧ కి వద్దు
౨॥ చెల్లను పుష్పాపుత్తుల యియ్య గలవారు మాయింట శింగరాజు
పాచెప్పు కాలువ కింద్దను నగరి మడి చెల్లాను మడి ౨ ౧ కి వద్దు ౨౦
చెల్లను కొర్రైన గుత్తైన పుష్పాపుత్తుల యియ్య గలవారం దేవబ్రాహ్మ
వరణి చెప్పు మాన్యాలను కొర్రైన గుత్తైనా భోగస్తమైన మడి ౨ ౧ కి
వద్దు ౨। చెల్లను యియ్య గలవారు యీ ప్రాక్షి మర్యాదను కాలు
వల కింద్దను నీరు పారి ముకాలు సంబంధిన సాగాధాన్యాలకున్ను
కారు కారును వచ్చిన ధాన్యం వల్లను శ్రీగోపాలకృష్ణస్వామికిన్ని అగ
స్త్యేశ్వరస్వామికిన్ని ప్రతిగాను శ్రీవైష్ణవులకున్ను బ్రాహ్మలకున్ను
కారు కారుకున్ను భోజనాలు పెట్టే గలవారం మంటపం కింద్దను దేవ
బ్రాహ్మణ వరణి చెప్పు మాన్యాలను స్వయంకృషులను సర్వమాన్య
శాయ గలవారు పరంకృషులను నగరి మడి నసవ సంబంధపు మా
న్యాలను జాతిపట్టు మాన్యాలను కొర్రైన గుత్తైన భోగస్తమైన కొప్పుల

కొల్చు వుప్పొ యులనుమతి ౫౧౩౫। వర్షు నెల్లను యెంటవచ్చిన ధా
న్యాలు తీసి యెటి యెంటాను ఆమెంట్ల కట్టి విరిదిగాను కొల్చు చేయిం
చ్చు కలవారు అని శాలివాహన శకవరుషంబు ౧౭౦౧ అగునేటి
బహుధాన్య సం॥ అషాఢ శు ౧౨లు శిలాశాసనం వ్రాయించ్చి గోపినా
థుని దేవాలయంలో వేయించ్చినారు

౨౨ తరువాత వీరవెంకటపతిరాయలు పెనుగొండ దుర్గమందు
రత్నసింహాసనారూఢుండై రాజ్యం చేయుచుండగాను కామలాపు
రం తాలూకులో నాలు వగైరా యిచ్చి వేయించ్చిన శాసనములు.

౧ కామలాపురానకు వాయివ్యం ౨॥ పరువులదూరమున
కొకటం అనేగ్రామాన శాలివాహన శకవరుషంబులు ౧౭౧౧ విరోధిసం॥
భాద్రపద శు ౫లు వుదయగిరి పడమట వాచతికి చెల్లెయుండిరాజు
శీమలోను వుండిరాజుకి తూర్పున పినాకినీనదికి దక్షిణం తీరమం
దున్న కొకటమనే అగ్రహారమందున్న చెన్నకేశవపెరుమాళ్లు యుందు
సకేలనాదునికి ఆ క్షిండాంవష్ణవాండ్లు తమకు అగ్రహారములు యిచ్చి
నందు దేవునికి సమర్పించ్చి వైనప్రాశ్న దేవాలయంలో శిలాశా
సనం వేయించ్చినారు ——

గనుక యీరాయల ప్రభుత్వంలో కొకట అగ్రహారం బ్రాహ్మలు
సర్వస్త వుండెను ——

౪ లాగడ అళియరామరాజు గద్ది అయ్యేప్పుడు దేశం నిష్టాపన్నై భూమి
బీడు పడినందున్న యీవెంకటపతిరాయలు కామలాపురం తాలూకాలో కొం
పులకు తాలుయిచ్చి ఆ ఆగ్రామాన శాసనం వేయించ్చినారు కామలాపురానకు

ఆరుపరువుల దూరమున పూరటూరు అనే గ్రామానికి దక్షిణం చెరువులో
తూముదాటికి వెయించ్చిన శాసనం శాలివాహన శకవరుషంబులు ౧౫౩౧
కిలకసు॥ ఆశ్వీజ బ౩లు వెంకటపతి రాయులవారి భండార్ం నాగప్ప
గారుంన్ను పూరటూరి అగ్రహారికి యుంన్ను కావులుకు తేలు యిచ్చిన
శాసనం మంద్దర బళ్లు దుంన్నెటందుకు కు ౧ కి గుత్త వ ౧॥ న్ను కావవి
వ॥ వుభయం వ౨ న్ను యెనిమిది యెండ్లు నడపగలవారు యెనిమిది
యెండ్లు వెళన పెనుగంటు గర మెర్యాదగలవారం అనిప్రాశివుంన్నది

యీశక సు॥లోనె రెండో శాసనం గ్రా పూరటూరి అగ్రహారిమటుం
న్ను భండార్ం నాగప్పగారుంన్ను బస్వాబత్తుడు అనే కాశెవాడు రా
మెశ్వరుని అంత్రాళమండపం కటించినందుకు చెను ౩౧ సర్వమాన్యంగా
యిచ్చి గ్రామాన వెంకటరమణుని దేవాలయం వద్ద శాసనం వెయిం
చ్చినారు

౨ యీ పూరటూరు గ్రామానికి తూర్పు వకు పరువు దూరమున
పెద్దనపాటి గ్రామాన గోపినాథుని దేవాలయానుకు తూర్పువీధిలో
వుండె శాసనం అక్షరాలు శిధిలమై వుండెది ప్లవసు॥ కార్తిక శు౩లు
బాకట సం భండార్లాల కర్తులైన చిన భండార్ం నాగప్పయ్యగారి
మరిది బాకటసం తింమ్మయ్యగారు కోడూరి పెద్దనపాటి కాపులు రెడ్డి
కరణాలకు మంద్దర బళ్లు దుంన్నెటందుకు యిచ్చిన శాసనం దుంన్నిన
సు॥ ఆరభ్యంగాను యెనిమిది యెండ్లు దనకాను చెను ౩ ౧కి గుర వెళ్ళ
నుయిర్ర చెవికి బళ్ళు దుంన్నిన యెండు ౧వ ౧॥ రెండు యెండుకు వ౩
మూడో యెండు వ ౪ నాలుగో యెండు వ ౫

వెళ్ళను కావలి కుంద్వర బిళ్ళకు యెనిమిది యెండ్లు దనకాను అర్ధకావలి యుత్ర చెలకు ఆరు యెండ్లు దనకాను ఫలం బెట్టిక చెలమున యెండు అర్ధ కావలి ॥ యీ ప్లవ స॥ మార్గశిర శు ౧౦లు యిందకూరు అనే గ్రామాన యీ భండార్యం సాగప్ప నాయని గారున్ను తిమ్మయ్య గారున్ను యిందు కూరు కాపులు కౌలు యిచ్చిన వివరం చెదుదున్ని అందుకు జలు స॥ ఆర భ్యం గాను చెల్లి తీసు కొంన్నారు. ఆ స॥ ఆరభ్యం చెసుకొనిగి గుత్త కిన్ని కావలి క ॥ వుభయం క ౨॥ కి యెనిమిది యెండ్లు దనకాను యిచ్చి గ్రామానికి తామ్ర శాసనం వేయించినారు

యీ శాసనంలో శకం లేదు యితర స్థళాల దాఖలా ప్రకారం యీ రాజు ప్రభుత్వానకు యిందు శాలివాహన శకం ౧౬౭౩ అవుతున్నది

3 యీ వెంకటపతి రాయల ప్రభుత్వం లో యీ కాయలా పురం తాలూకు జిల్లె రంగపతి రాజు గారు వివాహితస్తు వుండగాను కామ లా పురానకు వుత్తరం వక పరువు దూరమున సంఘమ్మ టూరు అనే గ్రా మాన చంన్నకేశవుని దేవాలయం యెదుట వుండే శాసనం శాలివాహన శకవరుషంబులు ౧౬౭౨ అగునేటి విశ్వావసు సంవత్సర శ్రావణ శు ౧౬ శు శ్రీమన్మహామండలేశ్వర జిల్లె చినరంగపతి దేవమహా రాజు లుంగారి ఆనతిని కాడిల రఘునాథ నాయనింగారి ముద్ర కర్తృ దుగ్గ రాజు నారప్పను. చంన్నరాయుని స్థానం వారున్ను చంన్నరాయని పొలం కుందరు బిళ్ళ మున్నె కాంపులకు యిచ్చినసాగుబడి వివరం చేదుదున్ని న మెడు ఆరభ్యం గాను యెడు ౧కి ౯౧కి ౯కి గుత్తాను కానికొక

నేను యేడు యేండ్ల దనుకాను చెల్లించగలవారు అంత్రనుండి యీ యెస్థళాసను ఆస్థళం మర్యాదలను పోందటి గుత్తాను కానుకను చెల్లింప్పు గలవారు అని వ్రాశివుంన్నది —

శ్రీ కామలాపురానుకు పడమర పధి పరువుల దూరమున వుప్పువూరు అనె గ్రామాన కోటలో యీశ్వరుని దెవాలయం వద్ద శిథిళమైన శాసనం వుప్పువూరి అగ్రహారిమలుంన్ను వెంకటపతి రాయల భండ్హారం నాగప్పనాయనిగారుంన్ను వుప్పువూరి గ్రామాన చెరువు శిథిళమై వుంట్టె మళ్ళా ట్టొవ్వింపిన కాపులుకు దసవందం మాన్యం యిచ్చి శాలివాహన శకవరుషంబులు ౧౫౩౪ అగుసేటి పరిధావి సం॥ చైత్ర శు॥ ౧౦ లు శిలాశాసనం వెయింప్పినారు

౭ యీ జిల్లెళ్ల రంగపతి రాజుగారు యీ పెనుగొండ్ల వెంకటపతి రాయలనాడు కామలాపురం తాలూకంన్ను యింకా కొన్ని తాలూకాలు విచారిస్తు వుండి పూర్వం వెనుకా కామలాపురాన వుంన్న కోట బిలమై వుండగాను యీ జిల్లెళ్ల రంగపతి రాజుగారు ఆ కోటకు వుత్తరం గ్రామానికి పడమర మంటి కోట కట్టించిరి అని కామలాపురం వరగాలు వాడుతుంన్నారు యీ జిల్లెళ్ల రంగపతి రాజుగారి కొమారుడు అళ్లవుబిళరాజుగారికి కామలాపురం రెడ్డి మనివి శాయగాను కామలాపురం పార్వతిదెవికి మది వుత్తమ స్థళం ౨౪ సమర్పించి శాలివాహన శకవరుషంబులు ౧౫ అగుసేటి పింగళ సం॥ శ్రావణ ౧౨ లు కామలాపురం గ్రామానుకు పడమర పాతాళ సోమెశ్వరుని ఆస్తానమండపం స్తంభానుకు శాసనం వ్రాయించినారు —

యీ జిల్లెళ్ల రంగపతి రాజుగారి అధికారంలో యీ కామలాపురం

తాలూకులో దేవ బ్రాహ్మణ్యాల్కు నడిచె గ్రామములు అర్ధాంశం నడిం, చ్చి నారని అల్లిదొన గ్రామ కవివెలలో వుంన్నది —

యీా వెంకట్రపతి రాయుల నాటి శాసనములు గ్రామాన ఘండెవి వైన కేంద్రుపై శకం వ్రాశాను అవి చదివేటప్పుడు నంబలు కన్న అంకెలుప్రకారం చదవవలెన్ను వాటికి పాంత్రం దిగువ వ్రాశాను

౧ కొనేటు శకం ౧౭౧౧ విరోధి సు॥

౨ పెద్దనపాడు శకం ౧౭౭౩ ప్లవ సు॥ యీా శకంలోనే యింకొద మారిగా వఖ శాసనం

౩ సంమ్మెటూరు శకం ౧౭౭౨ విశ్వావసు సు॥

౪ వురటూరు శకం ౧౭౩౧ కీలక సు॥

౫ వుప్పులూరు శకం ౧౭౩౪ పరిధావి సు॥

౬ కేసుబా కామలాపురం శకం ౧౭౩౯ పింగళ

యీా ప్రకారం చదవవలెన్నది యీా వెంకట్రపతి రాయుల దినములలో వుండి కొట దుర్గం యిందు వండ్యాల నారశింహ్మా రాజుగారి తట్టున పెంమ్మసాని తిమ్మ్నా అధికారం చెస్తు వుండగాను యీా కొమలాపురం తాలూకాలో నుంన్ను అతని అధికారం నడిచెది ఆవిజనులు వాడు వుంన్నారు పైను గాంధ్ర వెంక… …తి రాయులవారి ఆజ్ఞానుసారంగా నడుచుకొనె వాడు

తరువాత చిటివెల సంస్తానికుడైన మట్లకొమార అనంత్త రాజుగారు చిటివెలు తాలూకు చంన్నూరు తాలూకు కోమలాపురం

తాలూకు యీ తాలూకాలు తన స్వాధీనం చేసుకుని కొంత్త సంస్థాల రాజుల అనుమతి నిన్న కొంత్త బళత్కారు గానున్ను సాధించ్చి అప్పుడు యీ కామలాపురం తాలూకు వుజ్జాడుగా వున్నదున కాపుల్కు కౌలుయిచ్చి శిలా శాసనం వేయించ్చినాడు యిందుకు దాఖలా కామలాపురానిక్కి వుత్తరం వక్కు పరువు దూరమున సంమటూరు అనే గ్రామాన చెన్నకేశవుని దేవాలయం ప్రాకారం లో తట్టుగాను సంవత్సాళ్వార్ గుడి గోడకి వుండేది

రుధిరోద్గారి సం॥ కార్తీక శు ౧౦లు శ్రీమన్మహామండలేశ్వర మట్ల కొమార అనంత్త రాజయ్య దేవ చోడ మహారాజులయ్యవారి కార్యకర్తలైన అనిమెల రఘునాథయ్య గారు సంమ్మటూరి కాపులు యిచ్చిన వ్యవసాయక్కు సాగుబడి శాసనం క్రమ మెట్లున్నను సంమటూరి పొలు మందరి జెళ్ళుదుంన్నెటందులకు సాగుబడి యిచ్చిన వివరం చెను ౯౧కి గుత్త కిర్రా తెల్ల ౪ కున్నిన సం॥ ఆరభ్యం గాను యీ మర్యాదను మేడు యెండ్ల కాలు తప్పక నడప గలవారు యెనిమిదొ యేటికి గుంట గరుగు యెర్రబిళ్ళ స్థళ మర్యాదను గుత్త కొల్ల పెట్టి గలవారు చేటిగుత్త నడిచి మూడు యెండ్ల దాకాను కానికె అసవెచ్చం నెలబడి కాపదవ సాలు మానినారు అని వ్రాసివున్నది యిందులో శకం లేదు యీ అనంత్తరాజు గారి యెలుబడి యితర స్థళం యెక్కడ దాఖలా ప్రకారం యిందుకు శకం ౧౫౪౭ అవుతున్నది యిదిగాక యీ గ్రామానికి పడమర రెండు పరువుల దూరమున యెర్రగుడిపాడు గ్రామాన చెన్నకేశవుని దేవాలయం యెదుట ధ్వజస్తంభం అరుగు రాతికి శాసనం శిధిలమై వున్నది

అందులో శ్రీధన స॥ అనిన్ని మట్ల కొమార అనంత్తరాజు అని
యింత్తమాత్రం తెలిశ్నది వత్తా అక్షరాలు శిధిలమైనది గనుక తెలియ
లేదు ఆ శాసనముంన్న కొలు శాసనం వుండవలెను యింద్కు శకం
౧౫౪౦ అవుతూంన్నది యీమట్ల అనంతరాజుగారి ప్రభుత్వంలో
బ్రాహ్మల అగ్రహారాలమున్న దేవుండ్లమునడిచె గ్రామములుంన్న కొంద్ద
రికి అర్ధాంశం కొంత్త బాడుభాగం యీప్రకారం నడిపించ్చినారని
అల్లిదాన అగ్రహారీకుల వంశజులైన బ్రాహ్మల వద్ద వుంన్న లిఖితలలో
వ్రాశివుంన్నది యీ అనంత్తరాజుగారికిన్ని వుండికొండలో వుంన్న
పెంమ్మసాని తింమ్మానాయునికిన్ని విరుపడి కొమలా పురాన్కు వారు
ష్పం మొనిమిది పరువులు దువ్వూరు తాలూకు చిలమకూరు నిడిజువ్వికి
పశ్చిమం పెంమ్మసాని తింమ్మానాయునికి నిడిజువ్వికి తూర్పు ప్రదె
శం అనంత్తరాజుగారి యీప్రకారం నిర్ణయం చెసుకుని ప్రభుత్వం
చెశినారని జనులు వాడుకుంన్నారు యీ జివెళ్ల రంగపతిరాజు మట్లా
వచ్చి కొంన్నిదినములు యీ తాలూకు చెశెను యీమట్ల వారు జివెళ్ల
వారు యీప్రకారం దుత - వుండెను

తరువాత దేశం మ్లెచ్ఛాక్రాంత్తమై ఢిల్లీ బాదశాహ తట్టునుంచ్చి
మిరుజుమలా అనెనవారు దక్షిణముపయి జరులై మొకెరరు అయివచ్చి
వుండికొండ దుర్గం సాధింన్చి వుండికొటకు లోనైన తాలూకాలు జప్తి
చెశి అప్పుడు యీ కొండులాపురం తాలూకు వుండికొటకు హాశీలు ఆకునువయి
నడుస్తూవుండెను బ్రాహ్మలకు నడిచె అగ్రహారములు నగరవారి వల్లనందున
బ్రాహ్మలు విదెశగతులైన వారుపోగా నిలిచినవారి కొంత్త భూమి భట్ల

వృత్తిగా యిచ్చినట్లు మనగరను దాఖలు చేసుకొంన్నారు

౨౪ తరువాత మోరాసైదు పాసెను యితనికే నెకే నామఖాను అనేవాడు వుంది కోట దుర్గంలో వుంది నుభేదారి చేస్తు వుండగాను యితని దినములలో వేయించ్చిన శిలాశాసనముల సారాంశవివరము

౧ కొ ములాపురానుకి దక్షిణం పడమట వుదరాలయుంచ పెదచె ప్పల్లి గ్రామాన అగస్తేశ్వరుని దేవళం ఆస్థాన మండపంలో స్తంభంపైన వ్రాశి వుండేది

శాలివాహన శకవరుషంబులు ౧౬౪౪ అగునేటి శుభకృతు సం॥ మార్గశిర బ ౧౩ లు శ్రీ దర్పనానిగారు బహు యిజ్జతు దస్తగామోమో రుసైదమ నన సాహెబు సరహాలాతు ముపాల్లి వొంతి హోయు గారు చెప్పల్లి పొలిమేర రెడ్డి వింగారెడ్డి పాపిరెడ్డి కాపులు పుత్తబుచ్చి రెడ్డి మోపూరి వోబళరెడ్డి గొసుల గంగయపాపిరెడ్డి 7 గారి శిధ్యప్ప యెరాశిబంన్ను మొదలైన కాపులకున్ను కరణాలు ముద్దురాజుపెరు మాళ్లు చెదరాల తిప్పరాజు మేంట్ల యిల్లప మొదలైన కరణాలుకి యిచ్చిన కౌలు శాసనం క్రమమెట్లు ంన్నను మా గ్రామానుకు సంగది గ్రామాలలో పొలం కొలిచే పుద ప్రకారంగా వేయిచ్చి పుద తూములు కొంచ్చమైన నిమిత్యం దినాం వారు సంగది గ్రామాలలో తెల్లుయి గ్రామముంన్ను చూచేటందువల్లను కాపులు నిర్వహించ్చవెనే నానా దేశాలకుంన్ను విడిచి పొలిరి గనుక్కె కౌలు యిచ్చి గ్రామానుకు రాచేటిన వివరం విరాతు పొలం చేను మళ్లు వాములాపురం నదిచే యిరువైనాల్గు మరార పుదప్ర కారంచేను తూము నారు కుంటల ప్రాప్తిన మదిరాళ్లు

పధి కుంటల ప్రాప్తిన కొలిపించ్చి యిపించ్చమని రాజేటి యీప్రకారం
పొలం చెటమళ్లు కొలిపించ్చి యిపించ్చమని మూని ఖావాను అపించి
ధరాజీ అంత్రోపంతులను శెలవు యిచ్చి ఆచంద్రార్కస్థాయిగా
నడిచెటట్టుగాను కొలిపించ్చి యిస్తిమి గనుక్కె యీపద్ధతిన తప్పవ
నడపించ్చగలవారు పొలిమెర వాంన్హాటు రెడ్డి వరకోటి వాంన్హాటు
చెటమళ్లు యీపుడు ప్రకారము కొలిపించ్చినడిపించ్చగలవారం
యీకాలత ప్రకారం అరఘుడ యీమంటపం వుత్తరంపు జగతిని
వాళాసు వెయుంచ్చినారము అనివ్రాశివుంన్నది ——

౧ కామలాపురానుక్కె పడమర వషు పరువు దూరమున కామ
లాపురం సంముటూరు చదివికెర్లె పాశిగలవాడు యీకేసుబాలా
చెర్లె మజరా రాజుపాల్లెం చెనుపట్టు యీభూమిలో అరణ్యమై
వ్యాఘ్రమలు నివాసశాంయిందానును ఆస్పదంమైన చేడుపాండవ
జేడు మండ్యరజేడు వుండ్డగాను యీరాస్తైదు మీరాశా పసెను సావాజా
ఆ అరణ్యాంచ్ఛెదించ్చి అవేడ తనపెరుతో మీరాపురమనే గ్రామం
యెర్పుచేశ్ గ్రామం రెడ్డి వరణాలుక్కె సర్వకం పరస్థలంవార్కె కొలు
నిర్ణయం చేశి శాసనం వెయుంచ్చిన ప్రవేరణం వ్రి చేడుపాండవ
జేడు మందరజేడు యెనిమిది యెండ్లు దనుకాను ౯ ౧ కి గుత్తకాన్నం
శ్రీ ౭ రెండు రూకలు రెండో సు॥ పులిజేడును యెర్పుచేశ్న చెలను
మూడు యెండ్లు దనుకాను ౯ ౧ కి శ్రీ 3 మూడు రూకలు వెళ్లినను

కౌలు చేశినారము మా కౌలు నమ్మి సుభాన బ్రదివేది అనివి శ్రావ
ను సంవత్సర మాఘ శు ౧౩ బుధవారం యీ మీరాపురం గ్రామ
నమేన్ను పాగెరుమ వుత్తరం చెనులో శాసనం వెయించ్చినారు యిం
ద్దులో శకం వెదు యితర్లైన గ్రామముల దాఖలా ప్రకారం యిం
దుం శకం ౧౫౮౭ అవుతున్నది అపటినున్నుంచ్చి ఆగ్రామానకు
మీరాపురమనె నామమను కలిగి పత్యేకం మాజె అయ్యింది యిందు
ఆయగాండ్లలో రెడ్లున్ను మాలవాండ్లు యీ పున్నె ఒయులు
మాత్రం ప్రత్యేకం యేర్పడ్డారు వేరే ఆయగాండ్లు వేసుబా కావులా
పురం వా బాధ్యస్తులై వున్నారు —

౧ కొమలాపురాన్కి తూర్పు దషు పరువు దూరమున
తప్పెట అనే గ్రామానికి పడమర యీ సైదు మీరాహుసేను సాహె
బు చెర్వు తొవ్వించ్చి ౧ వారి శ్లోకాలలో శాసనం వెయించ్చి అం
దుల అన్నీయు సారాంశం తెనుగులో వ్రాశ్నది. శాలివాహనశక
వరుషంబులు ౧౫౭౦ అగునేటి సళసు నిజశ్రావణ శు ౧౫
భానువారమందు దుప్పలి వెంకన్న శ్రీపతిరాజు నిలప్పు తప్పెట
గ్రామం రెడ్డి కరణాలు తప్పెట గ్రామాన కొలువల శిథిలమైనవి
చెర్వు కట్టించవలెనని స్వదతుమాతి పసహా యిజ్జతు అహాలి
దస్తగావో మీరా సైదు హుసేను తరపద్దారు సాహెబులవారికి
తెలుపుకొంగా దేవబ్రాహ్మణ కరణీకె భట్టవృత్తి జాతి కట్టు మాన్యాలు
పోగా నిలిచిన పొలం నీరార్గంబ్బం దివాణాముకు రెండ్లు పాళ్ళు దస
వందం వకేపాలు నిర్ణయం చేశి యిచ్చిరి గనుక ఆదసవందం ౧౦

దుప్పల్లి వెంకన్నకు పాతిక్యాపరకా శ్రీపతి రాజు నిలిప్పిరి పాతి
క్యాపరకే పాలు వుభయం ముప్పాతికే పాళ్ళు పోగా నిలిచిన పాతికే
పాళిలో ఉన్న ఆరు పాళ్ళ వివరం మర్రెడ్డి పాట్లయ పాలు ౩ ఆవా
గ్గయ పాలు ౧ కరణాల పెద్ద పాలు ౧ బాత్రయగారి బాడి రెడ్డి పె
ద్ది పాలు ౧ మర్రెడ్డి ముంమయ్య పాళు ౨ మోటపోతు పాపయ
పాలు ౧ కరణాల పెద్ద పాలు ౧ వేరణం బుచ్చన్న పాలు ౧ ఆవుల
గురవయ పాలు ౧ కరణాల పెద్ద పాలు ౧ పాలగిరి నల యల్లయ పాలు ౧
వేరణం అప్పయ పాలు ౧ కరణాల పెద్ద పాలు ౧ పాలగిరి పాపిరెడ్డి
గారి యల్లయ పాలు ౨ ఆ పెద బుట్టయ్య పాలు ౧ ఆ చిన బుట్ట
య పాలు ౧ ఆ పాపయ పాలు ౧ వేనుపత్తిరి చినపుల్లయ పాలు ౧
పాతిరెడ్డి బాదయ పాలు ౧ గండికోట యరగయ పాలు ౧ కరణాల
పెదపాలు ౧ ఉంత్తు పెద్ద పాళ్ళు ఆరింటి జనులు పదహార్లరు
౧౬ యీలాగున నిర్ణయం చేసి నారాయణ సాగరమనే చెరువు
నిర్మిస్తిమి గనుక యీ భాగ ప్రకారం మీ పుత్ర పౌత్ర పారంపర్యం
ఆచంద్రార్కంగా అనుభవింప్పగలవారు ॥ అని వ్రాసి వున్నది —
యీ మిరాసైదు మసేన సాహెబు వెనెవ నామజాను
అనే బిరుదాలు గనుక యితని పేర వేదపవద్ద నేవేనామపేట అని వ్రాసే
వేటించెను యితడు బహు ధర్మ మార్గాన్ని అనుసరించి ప్రభు
త్వం చేసిన అధికారం సాగించ్చె వారు గనుక నేవనాబుఖానున అనే
... రు యిచిరి

౨౭ ఢిల్లీ పాదుషహా వారి తట్టున నుంచి తరువాత ౧౭౹౹ షహా రఖాను అనేవాడు షుంది కోటలో ప్రభుత్వం చేస్తువుండెను

గొలకొండ్లలో తానేశావా బాదశావా వద్ద అకదెంన్న మాదంన్న గారు సర్వాధికారులై వుండ్గ యీ దక్షిణ ప్రాంతాన్ని పొది లింగప్ప గారు వచ్చి సబాగిం చేస్తు వుండిరి అని జనవాడికె వేలదు యిదిగాక దుపూరి తాలూకాలో కొంన్ని శ్రోత్రియ గ్రాంటులు అక్కంన్న మాదంన్నగారి మున్నాంత్రమున పొదిలింగప్ప యితనికె లింగ్గా సంగ్రసు గారు బ్రాహ్మలు శ్రోత్రియంగా యిచ్చిన వాటిలో శాలివాహన శకవర్షంబులు ౧౬౦౪ దుందుభి సం॥ అనివుంన్నది.

౨౮ తరువాత నావుద ఖానుని వారు సుబాగిరి చేస్తువుం డ్గగా వెంకట సంస్తానం నిర్మితుడైన యింమ్మడి నారసింహారెడ్డిగారి- యిచ్చిన గ్రామముల వివరం-

కామలాపురం తాలూకు	చంనూరి తాలూకు
౧ వుప్పలూరు	౧ రంపతాడు
౧ పొరదుత్తి	౧ మెంవెల్లి పాలెం
౧ తమ్మారపల్లి	
3	2

యివి వక సం॥ నడిచినవి

యీ గ్రామములు వారికి యిచ్చిన శాలివాహన శకవర్షంబులు ౧౬౦౮ ప్రభవ సం॥ అని వుప్పలూరి వేణుగోపాలవద్ద వైశ్యుడు వుంన్నది చంనూరి తాలూకు రెండు గ్రామములు వక సం॥ నడిచి జప్తి అయ్యింది కామలాపురం తాలూకు మూడు గ్రామములు జోడిగా

నడుస్తు వుండెను —

యీ దావుదు ఖానుని దినములలోనె కొమలాపురాన్కి పడమర నాల్గ పరువుల దూరమున కొండూరు గ్రామానికి ఆగ్నేయం అర పరువు దూరమున కొంత భూమి వుండ్డగాను ఆ భూమి నఘు షకీరి పింగాడాను యిచ్చినందున ఆ పిరజాదా అనేకదయిండ్లు వేట్టుకొని భూమ్ని సాగు చెసినందు చాత ఆ గ్రామాన్కి తురకపల్లె అనె నామము వచ్చి ఆ పిరజాదాకు జాగిరుగా నడుస్తు వుండెది. యీ దావుదు ఖానుని వారి దినం లోనె యిసాజీయు మాజీ భాకరా పుల్లి కనాటము బాలా ఘాట పాయన ఘాటు కొనుగో దెశముఖుల కని వారి నాయకులు సాజీయు మాజీ బాకరా పంత్లులవారు శాలివాహనశక వరుషంబులు ౧౬౨౨ అగుచెటి విక్రమ సంవత్సర వైశాఖ శు ౧౫లు కొమలాపురాన్కు యీశాన్యం రెండు పరువుల దూరమున యెటూరు అనె గ్రామం బ్రాహ్మలుకి శ్రోత్రియం అగ్రహారంగా యిచ్చి తమధర్మ అయ్ని భాపాజీ మహాదేవపురమనె నామాభిధానము చెసి శ్రోత్రియం యెడు ౧కి చెసుస్న ౯౦ తొంభై యెనిమిది వరహాల్కి తిసుకొని అగ్రహారంలొ యిరువై రెండు వృత్తులు నిర్ణయం చెసి యిస్తిమి గనక సదరహి పైకం దివాణాముకు చెల్లించుకొని ఆచంద్రార్క స్థాయిగాను అనుభవించెదన మొహారదసకతు తొ మదా దానపత్రం వ్రాసి యిచ్చినారు—

యీ దావుదు ఖానుని దినములలోనె ఆరకొడు సుభెదారు

రైన సాహుల్లా ఖానుని వారికి యీ కొమరాపురం తాలూకాలో

జాగీరు యిచ్చిన గ్రామములు

౧ మీరాపురం ౧ తిప్పలూరు ౧ సంమ్మాటూరు

అంతు గ్రామములు ౩ యిదిగాక చెంనూరు తాలూకాలో కొంన్ని

గ్రామములు నడుస్తువుండెను

౨౮ తరువాతను నవాబు అబదుల్లానబీ [illegible] వరకు

సభేదారి చేస్తువుండగా నుంన్న పూర్వం నడిచె అగ్రహారాలు

జప్తి అయి కొంన్ని స్థలాలలో అల్పా స్వల్పంగా నడిచినది

జాగీరు గ్రామములున్ను కొంన్ని దినములు జరిగినది శాలివాహన

శకవరుషంబులు ౧౭౨౮ అగునేటి పరాభవ సం॥ మున నగర

పురం పానుగల్లుంఢం సంస్థానికులైన పాటియుప కొత్త కృష్ణారెడ్డి

గారికి యీ కొమరాపురం తా॥ కాలో జాగీరుగా యిచ్చిన గ్రామ

ముల వివరం —

౧ కోకటం ౧ యెర్రగుడిపాడు ౧ పుంతె ౧ కొలవల్లి

౧ పైందికాలువ ౧ నల్లపింగ్లె పల్లె ౧ తుమ్మలూరు ౧ కొం

దూరు ౧ చినచెప్పలి ౧ [illegible] ౧ గంగవరం

అంతు ౧౧ గ్రామములు యీ నవాబు అబదుల్లానబీ

ఖానుని ప్రభుత్వం లోనే ఆనంద సం॥ వరకు నడిచి [illegible]

లో జప్తి చేసినారు. యీ అబదుల్లానబీ ఖాను ప్రభుత్వంలోనే

బందా హుసేను ఖానుడు అనేవాడు చెంనూరు కామ [illegible]

ము వున్నారు॥ యీ మహమ్మదు తాటాకాల యొక్క వ్యవహారం చేస్తు
వుండ్రగాను అతనివద్ద అధికారదక్షుండై నిటూని గోపాలయ్య
అనే బ్రాహ్మణుడు వ్యవహారం విచారిస్తు వుండేవాడు యీ బంద్యా
హుసేన ఖానుడు దినదినాలలోనే వేసబాకాయిలా పురం కోటలో వక్కు
హావెలి కట్టించెను యీ బంద్యాహుసేన ఖానుని యొక్క అధికారం
బహు దారుణముగనున్న సర్వదా జనులను తహాశీలు చేయుచు వుండ్రే
వాడు వక్కు వ్రాళ రాత్రి సమయమందు తహాశీలు కా కాన్ను
జనులవెని పట్టిన్ను అతనివద్ద వుండ్న జిలేబుదారుల్ జేయబంద్యు
లు తీసుకొని స్తంభాలకు కొట్టుతా వుండే ఆరద్యా వింటేగాని వుండే
ప్రవృత్తికొండు అనగా కేవళం దుర్మార్గకానికి ప్రవృత్తింజి
నడుస్తు వుండేవాడు యీ మహమ్మదు అబదుల్లా నబీ ఖానుడు ప్ర
భుత్వం చేశ్నది శాలివాహన శకవరుషంబులు ౧౭౬౦ అగునేటి
వ్యయసంవత్సరం ప్రారంభం యీ మహమ్మదు అబదుల్లా శాలి
వాహన శక వరుషంబులు ౧౭౮౨ రాక్షస సం॥ వరకు యేలుబడి
చేశెను యీ మహమ్మదు అబదుల్లా నబీ ఖానుని కొమారులు

౧ అబదుల్లా మహమ్మదు ఖాను యితనికి ద్రిష్టి మంద్రగము
బుద్ధి శహాబు అని వాడేవారు యితడు పెద్దదు గనుక
బడే మియ్యా అనిన్ని వాడేవారు —

౧ మొసఫ ఖాను వురఫు మొబారు మియ్యా

౧ అబదుల్లా హమీద ఖాను యితనికి గధవడం జాగీరు

౧ అబదుల్లా కాదరు ఖాను యితనికి ఘంటికోట జాగీరు

౧ క్షేమము వీరాయ్యా

యిదిగాక కొందరు కోమాళ్ల వలను

౨౮ తరువాత యీ కోమాళ్లలో అబదుల్లా మహమ్మదుఖాను వుర్ఫ గుత్తి నవాబు ప్రభుత్వం చెస్తు వుండగాను కొద్ది సం॥ము వరకున్నూ జీషతె సింగు అనే సరదారుడు మహారాష్ట్రుల తర్ఫున్నుచ్చి ఫౌంజుతో కూడా యీ దేశమునకు వచ్చి చెరా బరారా చేసి దేశం నిపాతం కానె ౦ యీ గుత్తి నవాబు దినములలో యితని తమ్ముడైన వేముమీరాయ్యా అనేవానికి కోమలాపురం గ్రామాన్ని వైగుతి యెనిమిది పరువుల దూరమున తాలూకు మజకూరు కొండ్లాది అనే గ్రామం జాగీరుగా యిచ్చి వుండెను. యిదిగాక పుంటి కోటలో నవాబు అసబజా గోలకొండ్ర వారి తర్ఫున నవిరుల్లా ఖాను అనే కిల్లేదారుడు వుండినందున అతని జంబుల మధ్య తాలూకాలో పుంటి కోటవరకు పరమర కిల్లేపట్టి గ్రామములు కిల్లేదారుని పరంగానే నడుస్త వుండగాను యీ కామలాపురం తాలూకాలో ఆ కిల్లేదారునికి జాగీరుగా యిచ్చిన గ్రామముల వివరం-

౧ పెదచెప్పల్లి ౧ చినపుత్త ౧ జంగంపల్లి ౧ పెద్దనపాడు

ఈ నాల్గు గ్రామములు యీ గుత్తి నవాబు దినములలో కొన్ని నడిచెను. తరువాత యితని తమ్ముడైన వేముమీరాయ్యామి యీ నాల్గు గ్రామములు జాగీరు యిచ్చెను యీ గుత్తి నవాబు దినములలోనే

యీకామలాపురాన్కి పడమర తరపున మీరాపురం సంమటూరు దగ్గిరా గ్రామములు లాలా నధులాలా అనేవాడు వ్యవహారం చేస్తు వుండ్గా గాను యీ లాలా దినములలోనే మీరాపురం గ్రామాన తింమ్మారెడ్డి కొమారుడు యర్రమరెడ్డి ఆ గ్రామాన శివాలయం నటించ్చి ఆస్తానమంటపం రాతిదూలంపైన వ్రాయించ్చిన శిలా శాసనము యొక్క సారాంశం శాలివాహనశక వరుషంబులు ౧౬౬౬ అగునేటి అక్షయ సం॥ జేష్ఠ బ ౨ లు రామలింగస్వామి దేవాలయం కటించబనంద్ను యీ లానధులాలాం దినములలో ఆ రెడ్డి విగ్రహాలు కొని ప్రతిష్ట చెశ్ని నిమిత్తం వంశ్కె వద్ది చేను ౧ జంచ్చి వారి తోట నారువ దొడ్డి తో మాదా మ ౧ వ్రుభయం చేను తోట సహా గాను ౧ మ ౧ యీ భూమి ఆరెడ్డికి యిస్తె దేవునికి నడిచస్తు వుండెను

యీ శక సం॥ లోనె యీలాలాం షాల్లి శం ౧౩ లు చేను ౧ తోంట ౧ దేవుని అఖండ దీపారాధనకు యిచ్చి పైన వ్రాశ్ని మాలం వద్దనె కొండా దూలాన్కి శాసనం వేయించ్చినారు —

యీ అబదుల్లా మహమ్మదుఖాను వురఫ గుడినవాబు ప్రభుత్వ చెశ్నది శాలివాహనశకవరుషంబులు ౧ ౬ ౬ ౮ అగునేటి ప్రభవ సం॥ వరకు యెంఝ ౧ చెశెను

30 తరువాత యీ అబదుల్లా మహమ్మదుఖాను వురఫ గుడ్డినవాబు వారి తంమ్ముడైన మెంబా వీలాయమ్స్ వురఫ మెనుసను ఖానుదు

ప్రభుత్వం చేస్తూ వుండగాను కావలా పురానుకు పడమర మీరా
పురం అనే గ్రామం సైయిదు జలాలుద్దీన అనే పేరు జాదాశు జాగిరు
-గా యిచ్చి యీ మొబా మియాను కందనవోలి నవాబు హిమ్మ
తు బాహాదరున్ను విస్త్వభయులు యేకీస్తులై నాసరజంగు
దండుతో కూడా ప్రాగ్దేశస్థైన కడగు కెంద్ర పుదచేరి అనే పట్న
ణం వద్ద కృత్రిమం చేసి ప్రమోదూత సం॥ లో నాసర జంగు తల
కోశినాడు నాసర జంగు పట్టున్నచ్చి హిదాయతు మొహదీను ఖాను
సైన్యము కూడా కదపను ఆజ్ఞాయం రెండు ఆమడదూరమున
రాయభోట అనే గ్రామం వద్ద దిగివుండగా యీ హిమ్మతు బాహ
దరు మొబా మియాను విస్త్వభయులు హిదాయతు మొహదీను ఖాను
తో యుద్ధము చేసి హిదాయతు మొహదీను ఖానున్ని చంపిరి

యీ హిమ్మతు బాదరున్ను ఆ యుద్ధములోనే చనిపోయెను
హిదాయతు మొహదీను ఖాను కాలికి పైన వీరిగి తన దేశానకు పోయిరి
యీ మొబా మియాను ప్రభుత్వం చేసినది శాలివాహన శకవరుషంబులు
౧౬౭౦ అగునేటి విభవ సం॥ ఆరభ్యం శాలివాహన శక వరుషంబులు
౧౬౭౪ అగునేటి అంగీరస సం॥ వరకు ౫ యేండ్లు చేసెను

యీ మొబా మియాను ప్రభుత్వంలోనే నరసాపురం హనుమద్దుం
సంస్థానికులైన చినవెంకటాద్రి రెడ్డి మందితో కూడా కొలుస్తూ వుండే
గనుక వారి జీవనము గాను పైన వ్రాసిన పెదవెంకటాద్రి రెడ్డికి పూర్వం
నదుస్తూ వున్న హైదరాబాదు వద్ద రాగ్రామములు ౧౧ న్ను జీవనముకు
విభవ సం॥ లో యిచ్చి ప్రజోత్పత్తి సం॥ వరకు నడిచి అంగీరస సం॥ లో జప్తి

చెశినారు

31 — తరువాత యీ మొంబా మియ్యా అన్న హామిదఖాను

ని కొమారుడు మజీదుఖానుడు ప్రభుత్వం చేస్తు వుండ్గగాను యీ

శ్వర సం॥ మున [illegible] మరాటివారి తట్టు నుంచ్చి బళవంత్రాయుడనే

సరదారుడు ఫౌంజు తో కూడా వచ్చి కదపకు తూర్పు రెండురెండు

పరువుల దూరమున బంత్రీ పేనువదవ్న వుభయుల యుద్ధమై బళ

వంత్రాయుడు యుద్ధములో మజీదఖానున్ని చంప్పి యీదేశం

దోచెను. యీ మజీదఖానుడు ప్రభుత్వం చేశ్నిది శాలివాహన శకె

వరుషంబులు ౧౬౨౭ శ్రీముఖ సం॥ ఆరభ్యం శాలివాహన శకె

వరుషంబులు ౧౬౨౯ యీశ్వర సం॥ వరు ౭ యెండ్లు చేశెను—

32 తరువాత మళ్లా మొంబా మియ్యా ప్రభుత్వంలో

మరాటీల తట్టు నుంచ్చి ప్రధాని సం॥లో రెంబాలు గోపాలరాయుడు

వచ్చి దేశం దోచుకొని పోయెను యీ మొంబా మియ్యా ప్రభుత్వం

చేశ్నిది శాలివాహన శకెవరుషంబులు ౧౬౩౦. అనుదేటి అను

దేటి బహుధాన్య సం॥ ఆరభ్యం శాలివాహన శకెవరుషంబులు

౧౬౩౭ అనుదేటి విక్రమ సం॥ వరు 3 యెండ్లు చేశెను

తరువాత యితడు రెండు యెండ్లు రాయిలాగా వుండె పట్టి హాశిం

ఖానునికి పేటివుంచెను—

33 తరువాత పైనవ్రాశ్ని మజీదుఖానుని కొమారుడు

హాశిం ఖానుడు ప్రభుత్వం చేస్తు వుండ్గగాను చిత్రభాను సం॥లో

కసుబా కావులా పురం గ్రామం దీను దారు ఖాను తన జమాదారుకి
కి జీతాలు వేం గాను కసుబా కావులా పురం వెళి యిచ్చి వుండ్గ గా
వల్లా మాలిం ఖానుడు ఆ జీతాలు దారుండ్ని పంపించ్చి గ్రామంలో
సరకారు వ్రవహారం నడిపించ్చ వలెనని పంపించ్చినంత్తట యీ
తనఖా దారుడైన దీను దారు ఖానుడు తనకు తనఖాకు యిచ్చి
గ్రామంలో మీరు రావద్దం పనిలేదని తిరగపడి సరకారు వారిని
గ్రామం వెలపటికి సాగన్పించ్చగాను యీ సమాచారం మాలిం ఖానుడు
మాని దండ్లుతో మేరాకా వచ్చి కావులా పురం కోటకు దక్షిణంగా
దిగి వుండ్గ నంత్తట యీ కోటలో వున్న తనఖా దారుడు జజాలు
గుండ్లు చలాయించ్చగా ఆ గుండ్లు మాలిం ఖానుని పల్లకికి తగ
లితె పల్లకి విరిచి గుఱ్ఱం స్వారి అయి ఘోంజును కోటమీద వాల్లా
ము విడిచినంత్తట మంది కోట వాల్లా చూసి తనఖా దారుడైన దీను
దారు ఖానుని తలకోట వారిట వద్ద కొట్టి కోట తన స్వాధీనం చేస
కొనెను యీ చిత్రభాను సం॥లోనె ఆదవాని బసాలతు జంగ్లు
వత్తు సారి యీ దేశం లొకి వచ్చి పాయును ఓంమ్మట విరోధి సం॥లో
బాహాదరు వచ్చి దేశం దోచ్చి శిద్ధవటం దగ్గిరదిగి మాలింఖానుని
చూత పంజీ రూకలు తిసకొని బాహాదరు తిరిగి తనదెశాన్కు
పోయును మళ్లా జయ సం॥ లోను బాహాదరు తట్టున్నుచ్చి యీ
గెల శావరా రాయుడనె సర్దారుడు వచ్చి యీ దేశం దోచరి యీ
సం॥లోనె బసాలతు జంగ్లున్ను వచ్చి వుండెను గన్కు మాలింఖానుడు

బాహాదరు మత్రాశి పంపించ్చి మంమ్మాశం నిమిత్యం పై యీ గెలశాయా రాయుంణ్ని పిల్చ్యి నంప్పించ్చి వుండెను ౧సాలతు జంగ్గు దుష్వారి తావు దిగి వుంతగా యీ గెల శావా రాయుడు బసాలతు జంగ్గుతో కూడా లడాయి చెశినందున బసాలతు జంగ్గు నిభాయించ్చ లెక తెచి పొయెను

టింమ్మాట మళ్లా బాహాదరు వికారి సం౹౹ చైత్ర మాసము నవ లింబానుని తప్పించ్చి. దుర్గాం వద్ద ఫౌంజుతో కూడా దిగి బద్ధగా యీసైన్యం లోనె మూసెను మీయర్ల గఫూర మీయర్ల వుభయులు. ఆసైన్యానక్కు శెనాధిపతులై వుంతి బాహాదరు చిత్రకల్లు దుర్గాం న్నుజ్చి ఫౌంజుతో కూడా వచ్చి దుర్గాం వద్ద వుంన్న వాలింఖానుని ఫౌంజుతో యుద్ధం చెశి కొంతవిర్ పరాగ చెశి బాహాదరు ప్రవెశించ్చి ఫౌంజుతో కూడా వుటావుటిగాను సిద్ధవటాన్కు పొయి చివటి వనంలో దిగి సిద్ధవటం కొటం కొట తనస్వాధీనం చెసుకుని వాలింఖానుని పెటి శ్రీరంగపట్నానక్కు తీసుకొపొయెను

యీవాలింఖానుడు ప్రభుత్వం చెశ్నది. శాలివాహనశకవరుషంబులు ౧౬౮౭ విషు సం౹౹ ఆరభ్యం. శాలివాహనశకవరుషంబులు ౧౭౦౧ వికారి సం౹౹ చైత్ర శు౧౫ వరకు ౧౫ యెండ్లు చెశెను యీవాలింఖానుని ప్రభుత్వం లోనె బిసమిల్లా సాహెబు అనెపిరజాదాను జాగీరుగా ఇచ్చి గ్రామముల వివరం.

౧ కొడూరు ౧ మాచనూరు ౧ యిందుర్తూరు ౧ మానుమని

గుత్తి -

యీ నాల్గు గ్రామములు వ్యయ సం॥ లగాయతు అక్బేరు ప్రభుత్వం పాలించారు వికారి సం॥ పర్యంత్రం నడిచినది యీమయీజా ప్రభుత్వం వారి ప్రభుత్వంలో వెముల పాళెగాళ్లు యీ కామలాపురం తాలూకు గ్రామములు దోచుతు వుంటె వారు —

34 యీ వికారి సం॥ లోనె బాహాదరు ప్రభుత్వం ఆరభ్యం. శాలివాహన శక వరుషంబులు ౧౭౦౪ శుభకృతు సం॥ వరకు ౪ యేండ్లు చేశెను యీ వికారి సం॥లో మీరాపురం గ్రామం మిరజాదాకు నడిచెది ఇప్పట్టి అయ్యినది ——

35 తరువాత యీ బాహాదరు కొమారుడు టిప్పుసులతాను ప్రభుత్వం శాలివాహన శక వరుషంబులు ౧౭౦౫ శోభకృతు సం॥ ఆరభ్యం శాలివాహన శకవరుషంబులు ౧౭౨౧ సాధారణ సం॥ మార్గశిర శు ౩ వరకు యేండ్లు ౧౬ నెలలు ౯ చేసెను యితని ప్రభుత్వంలోనె పరా సం॥లో యీ కామలాపురం తాలూకు నాల్గు తుకిడిలు చెన్ని వివరం -

౧ పసుబా కామలాపురం తుకడి

౧ వల్లూరి తుకడి

౧ పైరింది కాలువ

౧ కొంమ్మది తుకడి
―
౪

అంత్తు నాల్గు తుకడిలు చేశి యిందుకు వేరె వేరె ఆమీనాలు
దార్లకు నినర్ణయం చేశెను.

౩౬ తరువాత శాలివాహన శకవరుషంబులు ౧౭౧౭
సాధారణ సం॥ మార్గశిర శు ౪ లు యీదేశం మొంగలానవాబు
నిజామల్లీఖానుని వారి స్వాధీనమై శాలివాహన శకవరుషంబులు
౧౭౧౭ రౌద్రిసం॥ మార్గశిరమాసం వరుకు యేండ్లు ౧౦ చేశెను.
యీప్రభుత్వం లోనె రాక్షస సం॥ వైశాఖ శు ౧౫ లు కామలా
పురానకు తూర్పు రెండు పరువుల దూరమున వల్లూరు అనె గ్రామం
వేముల సంస్థానికుల తట్టు నుంచి గురికాడు తాళ్లపల్లె వెంక
పతి నాయుడు మందితో కూడా వచ్చి గ్రామం దోచి మూడు దినములు
ఆగ్రామం లోనె వుండి పోయెను

కసుబా కామలాపురం గ్రామం వేములవారి తాలూకు
గురికాడు వీరప్ప అనేవాడు మున్నూరు మందితో రాక్షస సం॥
జేష్ట శు ౧౧ లు తెల్లవారి ఝామున వచ్చి కామలాపురం ఆమీనాలు
వెంగళరెడ్డి యొకరె యిల్లు చుట్టుకొని ఆ ఆమీనాలు శిరస్తాదారు
కరణాలు వగైరా కొందరి యిండ్లు పాతపేట సహా దోచుకొని పో
యిరి. అప్పుడు యీ గ్రామం లోను దుండి వుండలేదు యీ తాలూ
కాలో వేములవారి వుపద్రవం విస్తరించి వుండెను యీ మొగలాయి

ధొరతనం లోనె మిరాసాపురమనే గ్రామం సుబుతాసాహెబు అని
సాహెబువారికి జాగిరుగా నడుస్తు వుండెను. లోగడ టిప్పుసులతాను
ప్రభుత్వం లో కామలాపురం తాలూకు నాల్గుతుకడి చెన్నది పూర్వ
ప్రకారం కామలాపురం వఖు తాలూకా గానె చెసిరి——

32 తరువాత శాలివాహనశక వరుషంబులు 1233 అగునేటి
ప్రజోత్పత్తి సం॥ వరకు కుంపిణీ వారి ప్రభుత్వం జారిగా నడుస్తు
వున్నది మిరాసాపురం గ్రామం జప్తి చెసిరి యీ ప్రభుత్వం లోనె
రక్తాక్షి సం॥ లోను వరుషాలు యెక్కువ కురిశి పినాకిని పాపఘ్ని
యెటికి విస్తారం ప్రవాహం వచ్చి అప్పుడు కామలాపురం వద్ద కుం
పిణీ వారి దండు మొకాము చెశి వుండ్డగాను వారి సామానుకొండ్డ
జనులు గుర్రాలు మొదలైనవి నదిలో కొట్టుకుని పొయెను

అంత్తు ప్రభుత్వం కాలాలు 32

యీ కసుబా కామలాపురంలో వున్న దెవాలయాలు మన్ని
తాలూకాలో వుండె దెవాలయములకు పూర్వం చక్కగా నడిచెది
తురకాణ్యంలో అల్పాస్వల్పం మాన్యాలు నడుస్తు వుండెది వు
వాటిక్కి ఆ గ్రామం రెడ్డి కరణాలు గ్రామ మొత్తాన వసులు చెసి నడి
పిస్తు వుండె వారు కుంపిణీ ధొరతనం అయ్యిన తరువాత గ్రామఖర్చులు
రాయదాలకు రెడ్డి కరణాలుకు యింత మాత్రమున్న స్వతంత్రము

యియ్యాలేదు గనుక దేవుంళ్లకు నడిచె వుత్సవము బంన్ను నిలిచ్చి
కొంన్ని గ్రామముంన దేవాలయములు శిథిళమై పోయి వున్నది.
అల్పా స్వల్పం దేవళం పూజ చెశె వారికి నడిచె మాన్యం ఆ ఆ
గ్రామం కైఫియతు లొ వ్రాశినాను యీ కొమరాపురం తాలూకు
లొ వుండె దేవాలయములుకు వేంపరిశివారి ప్రభుత్వంలొ యిస
దీను నిర్ణయం చెశి యిచ్చిన వివరం కింద్దిరాలు వరహాలు.

కసబా కొమరాపురం ——————

౨౪ వరదరాజస్వామికి యెడు ౧కి

౫౦ రథోత్సవానుకు

అంతు వరదరాజస్వామికి ౭౪ వరహాలు యిదిగాక నడిచెమాన్యం

చెన ౪.౦।౦ ము॥ ౯౪।౦ వుభయం ౯౪॥౦

౧౨ ఆంజనేయులుకు యెండు ౧కి యిదిగాకమాన్యం తాం॥

౯౧

పాతాళ సొమెశ్వరునికు యెడు ౧కి యిదిగాకమాన్యం

చెను ౯॥। మది ౩౩౧౭౪॥౦ ౭॥౦ వుభయం ౭॥౦॥౦ —

పెదచప్పలి దెవాలయములు నడిచెది

౮౬ చంన్నకెశవస్వామికి —

౩౬ యెండు ౧కి

౫౦ వుత్సవాలుకు

౧౨

౮౬ అగస్త్యేశ్వరునికి మొదు ౧కి ౩౬ వృత్తిమాన్యం క్షేం వుభయం యిందుకై నడిచె మాన్యాం. ఆగ్రామంకై ఫియతులో వ్రాశినాను -

యీ కొమలాంపురం తాలూకు గ్రామములో దేవాలయాలు విస్తారంగా వున్నవి వాటిలో కొన్ని దేవాలయాలు శిథిలమైనవి పూర్వం వాటికి మర్యాదలు నడువకనందువల్ల శిథిలమైనవి యీ తాలూకాలో శాసనము లున్ను విస్తారంగా వున్నది అవి శాసనం వహిలో నకలు వ్రాశినాను అందువల్ల యీ కసుబాసర్కైఫియతులో వాటి వాటికి ఆ ఆ ప్రభుత్వంలో నడిచె అగ్రహారాలు న్ను నాయంకరాను నడిచిన గ్రామములు మాత్రం దాఖలా దొరికినమట్టు వ్రాశినాను.

యీ కసుబా కొమలాంపురంలో చెల్లె మజరాలు.

౧ గ్రామానికి తూర్పు వరదరాజపురమనేది యీజై తొండ్లనాడు వేదపవద్ద వుంటె పుట్టుంపల్లె కాపరస్తుడైన సొంనం రెడ్డి వెంగారెడ్డి వరదరాజస్వామి పేరట పల్లె వేయించెను యింకి పల్లెవేట్లు మాన్యం చెను ౯॥ నడుస్తు వున్నది-

౧ గ్రామానికి దక్షిణం గ్రామవెరణమైన బస్వరాజు గోపాలుడు తనతండ్రి అప్పయ్య పేరట అప్పయ్యపల్లె అని వేయించెను యితనికి పల్లెవేట్లు మాన్యం చెను ౯౩ నడుస్తు వుంది టిపు సులాను

ప్రభుత్వం లో యీ గ్రామం వెంగళశెట్టి దగ్గిర పేష్కారి చెప్పి
వుంది మాన్యం జప్తి చేశినాడు —

౧ గ్రామానికి నైరుతి వెంకటేశ తిమ్మయపల్లె నూరు యీశాన్యం మెండ్లనాడు గ్రామకరణమైన బప్పరాజు తిరువెంగళప్ప పేటించెను యితనికి పల్లె పేట్లు మాన్యం నడుస్తు వుండి జప్తి అయ్యె

౧ గ్రామానికి నైరుతి రామచంద్రాపురమనేది మయూలా పాలెం ఖాసుని ప్రభుత్వమున ఖరసు(లో వెంచనపల్లె రామప్పశ్ట ప్ప అనే బ్రాహ్మణునికి రామలాపురం శెట్టి వెరణాలు దానపత్రం వ్రాశి యిచ్చినది ఆయన ఖందికే చేశి చెను ఖ 1 ౩౭౧౦ యిందు పంద్ర మోది 3 మూడు వరహాలు ఆ ఖర సు(ఉగాయతి సాధారణాసు(పరియంత్తం నడిచెను యీరావల విరోధికృతు సంవత్సరం లో జాస్తి అయ్యినది ౧౦౧౭ వృథయం మూడు వరహాలు ౧౪ పదిహే రూకలు ప్రకారం శ్రోత్రియం మంపరి ప్రభుత్వం లో నడిచ్చి వరం అయ్యి తరువాత వరంమట్లు వెంటిరాలు ౧౭౦౧- కి శ్రోత్రియదార్లకు మంయాయతి చెస్సినది వెంటిరాలు ౨॥౦॥= గావ సరహారు ౨॥౦॥≡ యీప్రకారం నడుస్తు వుంన్నది యింద రామచంద్రాపురమనే నామము ———

౧ గ్రామానికి పశ్చిమం నూరు మెండ్లనాడు గ్రామకరణం తిరువెంగళప్ప తనపేరట పల్లె పేటించెను ఆధార భూమి యాశె

యెండ్లు పరియంత్రం అగ్రాయం బస్తీగా వుండ్రి పోదు అయ్నది
తరువాత బాపాదరు ప్రభుత్వం లోను గిరిరాయడు అనేవాడు
నేను తిరుగా పల్లె వేటస్తన్నాను శ్రోత్రియం గా యియ్యమని
అడిగితె కామలాపురం రెడ్డి కరణాలు సులతాను ప్రభుత్వంలో
దానపత్రం ౧౨ వరహాలకు వ్రాసి యిచ్చిరి ఆదారభ్యం సా
ధారణ సం॥ పరియంత్రం అదే ప్రకారం నడిచినది తరువాత
మొగలాయిలో విరోధికృతు సం॥ లోను జాస్తి 3 మూడు వరహాలు
వృధయం ౧౫ వరహాల ప్రకారం దుందుభి సం॥ పరియంత్రం
నడిచి రుధిరోద్గారి సం॥ లోను తరంభారి అయినందున శ్రోత్రియ
దారున్ని వేంతిరాలు ౮౦ వరహాలభూమి యిచ్చి గ్రామం జప్తి
చేశినారు ఆభూమి తరవే జాస్తిగాని నలభై తొమ్మిది వర
హాలు వుత్పత్తి కావడం అందు అయ్న ఫలం శ్రోత్రియదారుడు
అనుభవిస్తు వున్నాడు —

౧ గ్రామాన్ని కాయివ్వ అప్పలరెడ్డి పల్లె వేటినది
అప్పయుపల్లెలో వున్న కాపులు కొల్లా దికొంద్ర్యు రయితులు
అప్పయుపల్లెలో వుండడాన్ని అసమాధానమై సరకారు వారితో
నున్న గ్రామం రెడ్డి కరణాలు తెమున్న మాకు యివేగ్రూత
మైనా జాగా చూపితె పల్లె వేట్టుకొని వుంటేము అనిమందవించి
నంత్తేట వారి జాగా చూపితె వారు పల్లె వేటించ్చె టుందరు

ఆరంభం చేశినప్పుడు గ్రామం రెడ్డి అయ్యిన వెంగళరెడ్డి
తన తండ్రి పేరిట అప్పళరెడ్డి పల్లె అని నామాభిధాన వుంచ్చు
మని చెప్పినందున అదే ప్రకారం నామము వుంచ్చిరి యీ వెంగ
ళరెడ్డి అనే వాడు మొంగలాయి తమాసునకు యీ కామలాపురం
తాలూకు ఆమీలుదారుడై వుండెను. అతని తల్లి అంకెమ్మ
అనేదాని పేరట అని వక పేటను అకెడనె కటింరి గనుకా
యిందుకు అంకెమ్మ పేట అని వాడుతున్నారు—

౧ గ్రామానికి వుత్తరం కొమ్మూరి వారి పల్లె అనేది అరువై
యెంక్క నాడు మెమ్మూరి వాడు అనే వాడు కటించ్చినది

యీ రెండు పల్లెలమున్ను పల్లె కట్టుమాన్యం లేదు—

౨

యీ రెండు పల్లెలున్ను కసుబా కామలాపురానకు అర
పరువులో వున్నది యిదిగాక

యీ కసుబాకు తూర్పున వరదరాజపురం అనే అగ్రహా
రం తిమ్మనూరి రాఘవపంతులు అనే వ్యాపారి గ్రహస్థు శాలివా
హనశక వరుషంబులు ౧౬౬౨ అగునేటి మన్మథ సం॥ లో కామ
లాపురం రెడ్డి వేరంగాలకు అర్థితె భూమి చూపి దానపత్రం
వ్రాశి యిచ్చినందున బ్రాహ్మలకు ౧౨ పంద్రెండు నిషకరుషకె
సర్వాగ్రహారం చేశి యిచ్చిరి తదారభ్యా సర్వాగ్రహారంగ్గా నడు

బాల్కి అనుకుదగా నడుస్తు వున్నది

యీ వెసుబా కామలాపురంలో వుండె కాలువల వివరం —

౫ ప్రాచినం కాలువలు బిలమై పొయ్యినది —

౧ వెంకటన్న కాలువ

౧ లింగప్ప కాలువ

౧ పొంత కాలువ

౧ పాపన్న మొటి కాలువ

౧ ముత్తిరెడ్డి కాలువ

౫

యీ అయిదు కాలువలున్ను సదాశివరాయుల శాసనము-లో యీ కాలువ కింద్ది మళ్లు అని దాఖలా వున్నది యీ కాలువలు యిప్పుడు బిలమై పొయ్యినది గనుక్కు వీటికి తవిపెట్లే ఫలానా స్థళం అని తెలియవెదు యిదిగాక పెదకాలువ అనెది అనెకాదు లొప్పింబ్చివుంటె యీ పెదకాలువ

తుంపలి అమడు ఉద్దికొద్దారి సు॥ పరియంత్రం వుంది రత్నా సు॥ లొ వెల్లవ నదుల విస్తరింబ్చి వచ్చి కాలువ యిసుకబెట్టి పూడి పొయును రఘు నాయకుల కాలువ వెసుబాలొనె తవిపెర వున్నది చెర్వులొ నిళ్లు వుండె పరియంత్రం దొడ్డారి చెర్వులొ నిళ్లు ల్లాకుంటె ఆ కాలువ పారకం వెదు.

యీపైన వ్రాశిన కాలువలు మున్ను బీలమై పోయినది
నీళ్లు పారడం లేదు యిందులో రఘునాయకుల కాలువ మాత్రం
కొన్ని దినములు నీళ్లు పారుతు వుండేది కలదు ——

నవీనందు రస్తు వుండే కాలువలు —

౧ తాళ్ల కాలువ తలిపెర కాలువ పూర్వం యీ గ్రామపు
రెడ్డి కరణాలు తొవ్వించ్చినది తలిపెర కసబా పొలంలోనే
వున్నది మయాంగా అమలలో

౧ పెదకాలువ బదలు పాపన్న యేటికాలువ రక్తాక్షి సం॥
[illegible]పని అమలులో దురస్తు చేశిరి -

౧ అప్పయపల్లి కాలువ పూర్వ మయాంగా ప్రభుత్వ
లో వుండి వుండినది తలిపెర యీ గ్రామం రెడ్డికరణాలు
తొవ్వించ్చి

౧ రామచంద్రపురం శ్రోత్రియ కాలువ శ్రోత్రియదారుడు
అక్కితల శ్రీనృశింహ్వాచార్యులవారు తొవ్వించ్చినది మంపని
అమలు శుక్ల సం॥ లోను ది॥ తలిపెర చినచెప్పలి పొలంలో
వున్నది ——

౮

యీ నాల్గు కాలువల తలిపెల్లు కసుబా కామలాపురాన్కు
దక్షిణం యీ కసుబాకు పడమర తొర్రూరు గ్రామాన్కు —

నైరుతి మూడు పరువుల దూరమున వెంటపల్లి అనే గ్రామం వద్ద పాపఘ్ని యేటికి అడ్డాకట్ట కొద్దిగాకట్టి ఆనీళ్లు చెర్వులోకి వస్తున్నది —

యీ రాయలాపురం తాలూకు గ్రామములలో యేటి కాలువలు తవిపెర యేటివద్ద పాపఘ్ని తీరమున వుండే కొన్ని గ్రామముల వద్ద యిసుక భూమి వున్నదున అక్కడ తవిపెర చేశ్ని దిన్ని వివరం —

౧ పినాకిని నదిలో వుండే కాలువలు —

౧ కోరటూరు ౧ సంవటూరికి

అంత్తు ౨

పాపఘ్ని యేటి లోనుంన్ను తిరమున వుండే దిన్న —

౧ కొండూరు ౧ తుంమ్మలూరు ౧ పాలదుర్తి

౧ బాబలి ౧ మాచనూరు ౧ పైడికాలువ

౧ చినచెప్పలి ౧ పెదచెప్పలి ౧ చినపుత్త

పెదపుత్త ౧ చదిపిరెల ౧ వెంబాకె

౧ కోపాలు ౧ తప్పట ౧ దల్లూరు

యీ ౧౫ పధహేను గ్రామముల వుంన్న కాలువలు వెలదు యిందులో పెదచప్పళికి నాల్లు అయిదు కాలువల వుంన్నవి యీకావేరువల్ల వర్రి యీపైన వ్రాశ్ని గ్రామములలో విస్తారంగా

వర్రి పండెది నేలను యీ కాలువల కైఫీయతు ఆ ఆ గ్రామ కైఫీయతులో వ్రాసి వున్నది —

యీ కసుబా కామలాపురంలో వుండె వనాంత్రాల వివరం —

౧ కసుబాలో వుండె వనాలు

౧ గ్రామానికి తూర్పు దెశాలు వల్లా గిరి కృష్ణప్ప బాహాదరు కమాంవిసలోను శార్వరి సంవత్సరంలో వెయించ్చిన నెరెడు వనం

గ్రామానికి తూర్పు బుక్కరాజు గిరియప్ప మయా కాం హాలీంఖాను ప్రభుత్వంలో మన్మథ సంవత్సరమున వెయించ్చిన మామిడి వనం —

౧ గ్రామానికి తూర్పు బుక్కరాజు శెషాచలంగారు తాను కమాంవిసు కీలక సంవత్సరంలోను నెరెడివనం —

౧ గ్రామానికి ఆగ్నేయం గ్రామ కరణాలు గోపాలు వరదయ్యగారు మయానా హాలీంఖాను ప్రభుత్వంలోను విళంబి సంవత్సరమున మామిడి చింత నెరెడు మిశ్రితమైన వనం —

౧ గ్రామానికి తూర్పు చల్లారెడ్డి కృష్ణమరెడ్డి వారం పని అమలు ప్రభవ సంవత్సరంలో వెయించ్చిన నెరెడివనం —

౧ గ్రామానికి దక్షిణం యీ చల్లారెడ్డి కృష్ణమ్మ

యీ ప్రభవ సం|| లోనె వెయించ్చిన నెరెడివనం —

౧ గ్రామాన్కి తూర్పు ఫకీరు మురాదినుటిప్పుసుల తాను కమావిసు శుభకృతు సం|| లోను వెయించ్చిన మామిడివనం

౨

౨ మజరా పల్లెలలో వుండె వనాంతరాలు

౧ అప్పయపల్లెలో కోమటి నామా వెంగన్న బాహాదరు లో శుభకృతు సం|| లోను వెయించ్చి నెరెడివనం

౧ వెంకటమ్మపల్లెలో కోమటి తాలబాలు మేంపటి కమావిసున దుందుభి సం|| లోను వెయించ్చిన నెరెడివనం.

౧ తిరువెంగళాపురంలో గిరిరాయుడు అనె వాడు టిప్పు సులతాను అమలులో పరాభవ సం|| లో వెయించ్చిన నెరెడి వనం —

౧ అంకమ్మపేటలో వెంగళరెడ్డి సులతాను అమలు ప్లవ సం|| లో వెయించ్చిన చింత్త మామిడి నెరెడి వనం

3 వరదరాజపురంలో ————

౧ నారాయణా అనె వాడు మయాణా అమలును విరోధి సం|| లోను వెయించ్చిన చింత్తవనం —

౧ సానురెడ్డి లింగారెడ్డి సులతాను అమలులో కీలక సం|| మున వెయించ్చిన చింత్త నెరెడివనం ——

౧ ముళ్లగిరి కృష్ణప్ప బాహాదరు అమలు శోభకృతు

యీ కామలాపురం తాలూకా గ్రామములో పినాకినీ పాపఘ్ని పారెరు యీ తీరమున కొంన్ని గ్రామములలో వనాంత్తరాలు చింత్తవి నేరేడివి మామిడివి జువ్వివి వుంన్నది గాని వాటిలో వుత్తమమైన మధురయుక్తమైనటువంటి మామిడిపండ్లు కావడం లేదు కేవళం పుల్లగా పండ్లు అవుతుంన్నది గనుక విశేషమైన వుత్తమమైన ఫలాలు ఫలించ్చడం లేదు.

యీ కసుబా కామలాపురం లోను సరాబారం అయ్యేది కలదు యీ తాకా కొంన్ని గ్రామములలో చోటి పుష్పుల అయ్యేది కలదు యీ తాలూకా కొన్నిగ్రామ చాబలి అనే గ్రామములో యినుము అయ్యేరాళ్లు వుంన్నది గాని కొలిమిపెట యినుము జెసేది లేదు ——

యీ తాలూకాలో పండె ధాన్యాదులు

౧ వర్రి ౧ యఱ్ఱజొన్న ౧ తెల్లజొన్న ౧ కొర్ర

౧ ఆరికెలు ౧ సజ్జలు ౧ గోధూములు ౧ రాగి

శనగెలు ౧ నూాలు ౧ పెసలు ౧ వేంద్లు

౧ ఆలసందులు ౧ సాములు ౧ పత్తి ౧ ఆముద్యాలు

౧ వులవలు ౧ నీలి ౧ పొగాకు ౧ మిరపకాయులు

వగైరా కూరగాయలు

తెల్లగడ్డలు యఱ్ఱగడ్డ్లు సహా అవుతుంన్నది

యీ తాలూకా గ్రామములలో కొంన్ని గ్రామాంత్రాన అచ్ఛ్యా వస్త్రాలు

౧ దుపట్లు నాల్గు రూపాయిలపాటివి.

౧ శెల్లాలు ౧ బాదిలు ౧ రూమాళ్లు పెటంబ్రువి

౧ సాదా తెల్లవి ౧ దోవతులు ౧ అగోస్త్రాలు ౧ చీట్లు

యిందులో శెల్లాలు ౬ రూపాలపాటివి దోవతులు ౫ రూపాయి రూమాళ్లు 3 రూపాలవి చీట్లు నాల్గు రూపాయిలవి అవుతున్నది

యివి అచ్ఛ్యా గ్రామములు ——————

౧ కసబా కామలాపురం

౧ వుప్పలూరు ౧ పెద్దపుత్త ౧ చినపుత్త

౧ పైంది కాలువ ౧ చినచెప్పల్లి ౧ కొంమ్మాది

౧ యిందుదాగు ౧ పాయసంపల్లె ౧ చదిపిరాలా

౧ పెద్దనపాడు ౧ హానుమనిగుత్తి ౧ పొట్లదుర్తి

యీ తాలూకాలో దుర్గాలు లేదు చిగువ కోటలు కొంన్ని మంటివి కొంన్ని రాళ్లవి వున్నది. అవి యోగ్యమైన కోటలు కావు కొంమ్మాది అనే గ్రామానవుండే రాతికోట వరాత్రం స్వల్పంబలంగా వున్న కాని భారికోట బలమైనది కాదు.

యీ తాలూకాలో గొప్ప పర్వతాలు లేవు. వుప్పలూరి

పడమర వుప్పువారి కొండ్రు అనే వున్నది అందులో వృక్షాలు సా మాన్యమైనవి కాని యిండ్లు కట్టడానికి యోగ్యమైనవి లేదు యీ కొండలోనె పశ్చిమం వల్ల సరహద్దు వనములో వుండే కొన్ని మామిడివి చింత్తవి వుశిరికెవి గారివివి అవుతున్నది. అల్లిదావ ల్యాట పల్లెవద్ద వుండె పర్వతలో వృక్షాలు వుండ్రదానిక్కి అప్ప దపై పర్వతం కాదు సామాన్యమైన గుట్టలు యిందులో వరు షా కాలలో గడ్డి మాత్రం అల్పాస్వల్పంగా వుట్టున్నది

యీ తాలూకాలో వుప్పులూరు అనే నౌ సంస్తానిములకు పాళెంగా నడుస్తువుండి వెంపరికె వమావిచున కొన్ని దినములు నడి చ్చి కింపణి వారు ఆ జమీందారుంన్ని పిల్పనంపిస్తె రావేష్యం దినందున ఆగ్రామం జప్తి చెశి నారశింహ్వా నాయుడు అనే జమీం దారుంన్ని బళ్లారి లో కైదు చెశినారు.

యీదేశం తురకాణ్యం అయ్యిన తరువాత యిచ్చిన శ్రోత్రియం గ్రామములు వివరం ——

—౧ మాజె గ్రామములలో

౧ కొండ్రాపురం అనంత్తాచార్యులకు ——

౧ పాసాదెవరపల్లి నరహరి సోమయాజులకు

——

—౨

౧౮ మజరాలలో వుండెది —

౧ చడిపిరెలలో మజరా గొపాళపురం నరహరి సొమయాజులకు

౧ యిందుకూరిలో మజరా అయ్యవారికి వల్లి బల్లారువారికి

౧ వల్లూరిలో మజరా అంకెపల్లి వెంకటగిరి సొమయాజులకు

౧ వల్లూరిలో మజరా యిసుకపల్లి అంబా.శాస్త్రుల్లకు

౧ గంగవరంలో మజరా మద్వరాయపల్లి మద్వరాయునికి

౧ సంమటూరి మజరా నడుమపల్లి శింగాచార్యులకు

౧ చెప్పల్లి మజరా బ్రాహ్మణకాలవ అనంత్తరావు సొమయాజులకు

౧ చప్పల్లి జరా బాదిరెడ్డిపల్లె నరహరి సొమయాజులకు

౧ కొప్పోలు మజరా పుత్తచినపల్లె శెషభట్లకు —

౧ కామలాపురం మజరా రామచంద్రాపురం శ్రీ నరశింహులు వారికి —

౧ వెలదుర్తి మజరా గొవింద్దరావుపల్లె గొవింద్దరాయునికి

౧ మాచనూరి మజరా కొత్తపెట సుబ్రహ్మణ్యాచార్యులకు

౧ మాచనూరి మజరా. బింద్దురాయుపల్లె బింద్దురాయునికి

౧ వల్లూరి మజరా వామన సొమయాజిపల్లి శ్రీనరశింహులకు

౧ పెద చెప్పల్లి మజరా అప్పరాయునిపల్లె బచ్చారాయునికి

౧ చెపపల్లిలో వాతమది అవధానం సోమేశ్వర సోమయా

జులు

౧ పొదదుర్తిలోని బండికే భైరవ సోమయాజులు

౧ పానమని గుత్తిలోని వేట్లు గుత్త వెంకటరాయుడు

౧౮

౨౦ వీటి శ్రైష్ఠియతులు ఆ ఆ గ్రామం శ్రైష్ఠియతులో దాఖలు

చేసి వ్రాశినాను.

౧ యీ కామలాపురం తాలూకాలో ఆ ఆ నదీ తీరమున వుండె

గ్రామములు పినాకినీ నదీ తీరమున వుండెది . పాపఘ్ని నదీ తీరమున వుండెవి

౧ పొట్లదుర్తి ౧ పానమని గుత్తి ౧ కొండూరు ౧ తుమ్మలూరు

౧ కోవేడం ౧ సంమటూరు ౧ పైండిగోలువ ౧ వరాచనూరు

౧ యిభరామపురం ౧ గంగవరం ౧ జంగంపల్లి ౨ పెదపుత్త చినపుత్త

౧ వెదనూరు ౧ చెటూరు అనె ౧ పొదదుర్తి ౧ ల్యాంటపల్లి

గ్రామం మండ్యు నదీ సంగమానకు తూర్పు ౧ బాబావి లాంబాలా

అంతు గ్రామములు చకి మండు నదీ సం ౧౧

గమం చెటూరు గ్రామం పాగా. ౨ యిందులో కాలవ.

యిందులో కోవేడం సంమ్మటూరుకు మాత్రం విస్తారంగా వుంన్నది.

కాలవ లేదు

మండ్యు నదీ తీరమున వుండెది పాగెరు తీరమున వుండెది

౧ మినతటూరు ౧ చెంటూరు ౧ కొలవలి ౧ వెలదుర్తి

౧ త్రిపురవరం ౧ కొండముట్లూరు ౧ వ్యరటూరు ౧ పెదనపాడు

యిక్కడ మూడు నదులు ౧ కొడూరు ౧ తిప్పలూరు

సంగమ స్థళం ౧ సంతెసల ౧ పందిళ్ళపల్లె

౮ ౧ యర్రగుంటపాడు ౧ మీరాపురం

యిందుక్కు కాలువలు లెదు ౧౧

యిందుక్కు కాలవలు లెదు పెదనపాటి వద్ద మాత్రం కొన్నిదినాలు కాలవ పారుతున్నది ——

యీ నదులు వుత్పత్తి అయి వచ్చేది

౧ పినాకిని నదీ నంద్దిదుర్గ మున్నుచ్చి పూర్వభాగమున ప్రవ- హించి కొటవద్ద పర్వతము ఛెదించ్చి జంబులమడుగు దువ్వూరి తాలూకా విూదుగాను కామలాపురం తాలూకు వచ్చి పూర్వభాగమునై నెల్లూరి వద్ద సముద్రగామిని అవుతున్నది——

౧ పాపఘ్ని నదీ నంది దుర్గం లొ వుత్పత్తి అయి వదరి తాలూకు వద్ద పర్వతము ఛెదించ్చి, వచ్చేది గనుక్కు సామాన్య జనులు ఘంది నదీ అనిన్ని వాడుతున్నారు అక్కడి నుంచ్చి వెంపల్లి తాలూకా విూదుగా కామలాపురం గ్రామాలలొ వెళి వేసుబా

౧ పాగేరు అనే నది కామలాపురం తాలూకా వుప్పలూరు చెర్వు లో నుంచి వచ్చి మరువాను ఆ పర్వతం వంకను కలిసి పూర్వాభిగామి అయి యీ తాలూకా గ్రామముల మీదుగా వెళ్లి కామలాపురాన్కి తూర్పు పినాకినిలో సంగమం అవుతున్నది. యీపాగేరును పింగళాబా అనె పెద్దలు వాడుతున్నారు. సామాన్య జనులు పాగేరు అనే వాడుతున్నారు.

౧ మండ్వతి అనే నదికి జనుల అపరిజ్ఞాతం వల్ల మేండునది అనేది నందవరం శీమలో వుత్పత్తి అయి అక్కడి నుంచి కొయిల కుంట దువ్వూరు తాలూకాలో వెళ్లి తాలూకా మజరూరు వెదరూరు మీదతూరు మధ్యగా రామేశ్వరం వద్ద పినాకినిలో సంగమము అవుతున్నది

యీ కామలాపురం తాలూకాలో చేరిన గ్రామములు.

సంమతు కసుబా కామలాపురం ———

౧ కసుబా కామలాపురం	3 వరాజీ హనుమన గుత్తి
౧ అయ్యన	౧ అయ్యని
౨ మజరాలు	౨ మజరాలు
౧ వరదరాజపురం	౧. వెంకన్నపల్లి కొట్టు గుత్త

౧ అపయపల్లి

౧ రామచంద్రాపురం

౧ వెంకటంపల్లి

౧ తిరువెంగళాపురం

౧ అక్కంమ్మపేట

౧ మేప్పూరు వానిపల్లె

౨

౭ మౌజె చదిపిరాల

౧ అయిను

౪ మజరాలు ——

౧ చల్లతింమ్మయపల్లె

౧ అంకయపల్లె

౧ గోపాళపురం శ్రోత్రియం

౧ శివశంకరపురం

౧ మౌజె తప్పారపల్లె

౨ మౌజె దొండ్లపాడు

౧ అయిను

౧ మజరా వలసపల్లె

౨

౨ మౌజె గంగవరం ——

౧ బిసమిల్లాబాదు

౨

3

౧ మౌజె నల్లసింగపల్లె

౧ మౌజె గొల్లపల్లి

౧ మౌజె పాశగలపాడు

౧ అయిను

శింగరపల్లి మౌజెలోనె దాఖలు

౧

౨ మౌజె పందిళ్లపల్లె

౧ అయిను

౧ మజరా బొగ్గులవానిపల్లె

౨

౨ మౌజె పొట్లదుర్తి

౧ అయిను

౧ మజరా వెంకటాపురం

౨

3 మౌజె వెదురూరు

౧ అయ్యిన

౧ మజర్హా మద్య్వరాయపల్లి
శ్రోత్రియం

౨

౧ అయ్యిన

౨ మజరాలు

౧ రాజపాళెం

౧ నరసారిపురం

౩ ౨

౬ వకాజై కౌవటం

౧ అయ్యిన

౫ మజరాలు —

౧ తిరపతిగారిపల్లె

౧ రెగడిపల్లె బెచిరాఖు

౨

౧ వెంబనగారిపల్లె

౧ కోదండ్డరామాపురం

౧ చినపరెడ్డిపల్లె

౫ ౬ ౫

బస్తీ బెచిరాఖు
౫ ౧

౪ వకాజై సంమటూరు

౧ అయ్యిన

౩ మజరాలు

౧ చినంప్పరెడ్డిపల్లె

౧ నదిమిపల్లె శ్రోత్రియం

౧ తారగారిపల్లె

౩ ౪

౨ వకాజై యిభరామపురం

౧ అయ్యిన

౧ మజరా శెద్యంపల్లె

౨

౧ వకాజై మీనరాపురం —

అంత్తు కేసుబా కామలాపురం సంమతు గ్రామాలు ౪౪కి

౧౬ వరాజె మజరాలు

౨౩ అయిన్న

౪ శ్రోత్రియం

౧ కట్టుగుత్త

౨౮ కి

బస్తి చెరకాను

౨౨ ౧

సంమ్మాత్తవల్లూరు ——

౧౦ వసుబావలూరు

౧ అయిన్న

౯ మజరాలు

౧ విశ్వనాథపురం

౧ పెంచ్చికెలపాడు

౧ కొత్తపల్లె

౧ బలజ లింగ్గయపల్లె

౧ యుసకపల్లె శ్రోత్రియం

౧ అంకెపల్లె శ్రోత్రియం

౧ వాబన సోమయాజుల పల్లె శ్రోత్రియం

౧ నాగెపల్లి

౧ వెంకటాపురం

౯

౧౦కి

౩ వరాజె మిరతురు ——

౧ అయిన్న

౨ మజరాలు

౧ అచ్చునపల్లె ౧ సంన్నంపల్లె

౨

౧ వరాజె కొంమ్మాలూరు అయిన్న౧

మజరా నంద్దలూరు వసుబా దాఖలు

౧ వరాజె ముటూరు

౨ వరాజె త్రిపురవరం

౧ అయిన్న

౧ మజరా తిప్పాయపల్లె

౭ అయిను

3 శ్రోత్రియం

———
౧౦

౨ మౌజె తప్పట ——

౧ అయిను

౧ మజా

౧ చరుకపల్లె

పుల్లారెడ్డిపల్లె ౧ కొత్త

పల్లె యీ రెండు మౌజెలో

దాఖలు

౨ మౌజె పెద్దపుత్త

౧ అయిను

౧ మజరా రాళ్లపల్లి

———
౨

అంత్తు సంమతు వలూరు

3౯ మొల్లుబస్తి ——————

౧౧ అయిను మౌజె

౨౪ మజరాలు

౨౦ అయిను

౪ మౌజె కొప్పాలు

౧ అయిను

3 మజరాలు

౧ పుత్తచిన్నయపల్లి శ్రోత్రియం —

౧ బూదరెడ్డిపల్లె

౧ గొల్లపల్లి

3/౪

౨ మౌజె చినపుత్త

౧ అయిను

౧ మజరా తింమ్మాపురం

———
౨

౧ మౌజె వెంబాకా

౧ అయిను

౬ మజరాలు

౧ చిన్నవెంబాకా ౧ కొత్త

పల్లె ౧ రావిగామానిపల్లె

౧ అగ్రహారం ౧ దుంగయపల్లె

౧ నరసంన్నగారిపల్లె

అంత్తు ౬

౭

౪ శ్రోత్రియం

౩౪

/౩౧

సంమతు పైండికాలువ ————————

౪ మౌజె పైండికాలువ

౧ అయ్ను

౩ మజరాలు

౧ శింగ్గవారిపల్లె

౧ గొసులవారిపల్లె

౧ రాచవారిపల్లె

౩ / ౪

౨ మౌజె సుంకెసుల

౧ అయ్ను

౧ కొండెరెడ్డిపల్లె

౨

౪ మౌజె కొమూరు

౧ అయ్ను

౩ మజరాలు ————

౧ వెంభం నారప్పపల్లె

౧ మౌజె జంగ్గంపల్లె

౧ మౌజె యర్రగుంట్ల

౧ మౌజె జంబాపురం

౨ మౌజె మరకపల్లె

౧ అయ్ను

౧ మజరా అగస్తలింగ్గపల్లె

౨

౧ మౌజె తిప్పలూరు

౨ మౌజె యర్రగుడిపాడు

౧ అయ్ను

౧ మజరా రాయణిపెట

౨

౧౧ మౌజె పెదచప్పల్లె

౧ అయ్ను

౧౦ మజరాలు

౧ దావిరెడ్డిపల్లె శ్రోత్రియ

౧ రామచంద్రపల్లి

౧ వులవలపల్లి

చింత్త గంగ్గయ్యపల్లి

కనకేపల్లి కంభం నారప్ప

పల్లి దాఖలా

౧ సోమసముద్రపల్లి యీరెండు

లోనే నారాయణపల్లి దాఖలై

వున్నది—

౧ వెంకటాంపల్లి

౧ లింగారెడ్డిపల్లి

౧ అప్పారావుపల్లి శ్రోత్రియం

౧ అప్పలయపల్లె

౧ దేవరసపల్లి ౧ నసరతపురం

౧ వంకటాలమడి ౧ బ్రాహ్మ

ణాళ్ల శ్రోత్రియం

చెచిరాకు చెచిరాకు

౧౧ ౧౦

౧౦ మహాజె వంటనూరు

౧ అయ్యిన

౯ మజరాలు—

౧ వాసుదేవపురం

౧ కొత్తపేట శ్రోత్రియం

౧ వెంకటాపురం —

౧ బుద్ధయపల్లి

౧ బిందురావుపల్లి శ్రోత్రియం

౧ చెంరారెడ్డిపల్లి

కి వివరం

౬ అయ్యిన

౪ శ్రోత్రియం

౧౦

౯ అయ్యినబస్తి

౨ చెచిరాకు

౧౧

3 మహాజె ఉమ్మడివారు—

౧ అయ్యిన

౧ మాలమమెలపల్లె

౧ చౌటపల్లె

౧ అప్పకొండ్రపల్లె

౬

౧౦

౨ మౌజె బాబావి

౧ అయ్ను

౧ మజరా చినబావలి

౨

౪ మౌజె పొత దుర్తి

౧ అయ్ను

3 మజరా

౦ వెంకటాపురం

మౌజె నాఖలు

౧ కొత్తపల్లి

౧ యర్రపల్లి

౧ బాడికె బెచిరాకు

౩

౪

బస్తి బెచిరాకు

3 ౧

౨ మజరాలు

౧ నాగదుపల్లె

౧ గొపరాజుపల్లె

౨

3

౮ మౌజె చినచెప్పల్లి

౧ అయ్ను

౨ మజరా ——

౧ వెలుగువబండన పల్లె

౧ వేరద్దువారిపల్లె బెచిరాకు —

౧ రాచపాళెం

౧ బారాబలునపల్లె

౧ కొండ్రయపల్లె

౧ యరాతిగె పల్లె

౧ తిరుమలాపురం

౨

౧ అగ్రహారం కొంతడుపల్లి దాఖలా

. రావరాపురం వెసు బాదాఖలా

౮

బస్తి బెచిరాకు

౬ ౨

అంతర్ హైంది కాలువ సంమత్తు గ్రామములు ౯౬కి

౧౯ అయ్ను మౌజెలు ౪౧ మజరాలు —

౩౪ అయ్ను

౩౨ బస్తి

౨ బెచిరాకు

౩౪

౭ శ్రోత్రియం

బస్తి	బెచిరాకు
౪	౩

౪౧

[illegible]

సంమతు కొంమ్మాది.

౬ మౌజె కొంమ్మాది —

౧ అయ్ను

౫ మజరాలు

౧ బశిరెడ్డిపల్లి

౧ సరవరాజపెట

౧ అడవి చెర్ల్వాలాపల్లి

౧ వాలయపల్లి

౧ ముద్దిరెడ్డిపల్లి

౬ / ౫

౧ మౌజె కొత్తపల్లి

౩ మౌజె వెలదుర్తి

౧ అయ్ను

౨ మజరా

౧ గోవిందరాజుపల్లె

బెచిరాకు శ్రోత్రియం

౧ కొండారెడ్డిపల్లె

౨ / ౩

౧ మౌజె అంకిరెడ్డిపల్లె

మౌజె అల్లిదొన

౧ అయ్ను

౨ మజరా

౧ అల్లిదొన వాబయపల్లె

౧ వీరలపల్లి

౨

/౩

౩ కొడూరు ———

౧ అయ్ను

౨ మజరా

౧ బూమెపల్లె

౧ చెంన్నరాజపల్లె

౨

/౩

౩ మౌజె పెద్దనపాడు

౧ అయ్ను

౨ మజరా

౧ యల్లారెడ్డిపల్లె

౧ తుమ్మలపల్లె

౨

/౩

౫ మౌజె యెంద్రమోతు

౧ అయ్ను

౪ మజరా

౧ గడ్డం వారిపల్లె

౧ చల్లా వారిపల్లె

౧ గిరియపల్లెకు బెచిరాకు

బస్తి బెచిరాకు

౪ గిరియపల్లె

౧ అయ్యవారిపల్లె శ్రోత్రియం.

౪

/౫

౧ వతాజె పాయసంపల్లె

౫ వతాజె కొలవవి

౧ అయిన

౪ మజరా

౧ వంటిగారిపల్లె

౧ సొవుపల్లె

౧ దాదయుపల్లె

౧ చింత్రవింగ్లపల్లె

౪
౫

౨ వతాజె రింగాల

౧ అయిన

౧ మజరా మిట్టపల్లె

౨

౧ వతాజె ల్యాటపల్లె

౭ వతాజె వుప్పులూరు

౧ అయిన

౬ మజరా

౧ ఆముతోటపల్లె

౧ చినవరిపల్లె

౧ మరాళావారిపల్లె

౧ గోపాళపురం

౧ కొనాపురం

౧ వరాదంన్నగారిపల్లె

౬
౭

వతాజె పురటూరు

౧ అయిన

౫ మజరా

౧ వెలవారి

౧ పసపువెపల్లె

౧ రామాపురం

౧ వెంకటాపురం

౧ కొత్తపల్లె

౫
౬

అంత్తు కొంమ్ము ది సంమతు గ్రామములు

౪౫కి వివరం

౧ గ్రా వతాజెలు బస్తి 33 మజరా

౨ శ్రోత్రియాలు

౧ బస్తి

౧ బెచిరాకు

౨

౫౧ అయ్ను బస్తి

అంత్తు ౪౫ 33

శ్రోత్రియాలు వతాజెలు ——

వతాజె కొదండ్డరావరాపురం ౧ హిస్సా దెవరసపల్లె

అంత్తు కొమలాపురం తాలూకాకు ——

౪౯ అయ్ను వతాజెలు ౧౭౬ మజరాలు ౧౩౬కి వతాజె

౪౩ అయ్ను బస్తి దాఖలా అయ్నది ౧౦ పొగా బాకి

౨ శ్రోత్రియాలు ౧౦౫ అయ్ను

౧ బస్తి బస్తి బెచిరాకు

౧ బెచిరాకు ౧౦౭ 3

౨ ౧౨ శ్రోత్రియాలు

౪౯ అయ్ను బస్తి ౪౫ బెచిరాకు ౧ బస్తి ౧౩ బెచిరాకు ౪

కట్టుగుత్త వెంకటపల్లె

౧౨౬

అంత్యు ౧౮౯౬ కి వివరం ——

౧౬౫ అయ్యెను ——

౫౭ వరాజెలు

౧౦౮ మజరాలు

బస్తి బెచిరాకు

౧౬౫ ౧౦౫ ౩

౧౯ ~~[illegible]~~ శ్రోత్రియాలు

౨ వరాజెలు

బస్తి బెచిరాకు

౧ ౧

౧౭ మజరెలు

బస్తి బెచిరాకు

౧౩ ౪

౧౯

౧/౧౮౫ ౧ కట్టుగుత్త ౧౮౫

అంత్యు ౫౫ కి వివరం

బస్తి బెచిరాకు

౧౨౨

కి మౌజెలు	మజరాలు	మౌజె	మజరాలు
౯౮	౧౧౬	౧	౩

అంద్దు గ్రామములు

౧౮౯

ఇ తారీఖు ౧౪ యెప్రిలు సన్ ౧౮౧౭ ఫసలి మొస్తాజరం దరియాప్తి నారాయణరావు ముతస్సది యిలాకె కర్నల కాలన్ మెకెంజీ సాహెబు సరవియ్యారు జనరలు —।

శెప్టెంబరు ౨౮ తా॥
౧౮౧౭ సం॥

కోయిలకుంట

తాలూకా

సరకయిఫియ్యతు —

43

అభినవ జంబుద్వీపమున దక్షిణవారాశి కర్నాట దేశమున విఖ్యాతి వుండెనువంటి శ్రీశైల మహాక్షేత్రమునకు దక్షిణం అహోబళ మహాక్షేత్రమునకు పడమర గా ఆమడ దూరమున రేనాటి సీమలోని కోయిలకుంట తాలూకా వెంకగ్గ సరశైష్ఠియము ———

ద్వాపరయుగమందు ధర్మరాజులు వారు కౌరవుల వారితో జూదం ఆడి అపజయాన్ని పొందిరి గనుక లోగడ చేసిన శబధ ప్రకారం ద్వాదశ వరుషంబులు వనవాసము చేసి ఒక సంవత్సరము అజ్ఞాతవాసము చేయదానుకు అంగీకారమై ద్రౌపది యుక్తముగా భీమసేనాదులు సహాగాను భూసంచారం వచ్చి కుసుమాచల అహోబల యిత్యాది మహాస్థలములను సేవించుకొని యీ గ్రామాన్కి తూర్పున పరుగు దూరమున కుము ద్వతి తీరమందు భీమసేనుడి వల్ల శివప్రతిష్ఠ అయిన భీమేశ్వరులకి పూజ పునస్కారములు చేసి పోచూ వుండగా ధర్మరాజులవారి దేవతార్చన యీ వుంటే పాండురంగ విఠల మూర్తిన్ అనె సాలగ్రామం పూజ కొంటూ వుండి ఒక నాటి రాత్రి వ్యాళ ధర్మరాజులవారి స్వప్నములో యీ భూమి యందు మెము వాసం చేస్తున్నాము యిచ్చట బహుమంది భక్తుల ద్వారా పూజ కానవంశన కారణాము న్న వారి వారి అభిష్టములు యివ్వ వలశ్ని నిమిత్తములు వున్నవి అని చెప్పినందున ధర్మ

రాజులవారు తాము బహు దినములనుంచి దేవతార్చన చేస్తూ వున్నము వంటిది యెలాగున్ను విడిచి పోవదే నని వేసనాస్పదులయి వుందిరి. ఆ రాత్రిన్ని యధాప్రకారం నంన్ను యిచ్చటనే ప్రతిష్ట చేసి దేవాలయము కట్టించి పూజ చేయుసా మ్మారు చాలా సంతోషం పొందుతున్నాము వెంట కూడాను తీసుకో పోవదె నంటిరా తగ్గదివెదు అని చెప్పినందున ధర్మరాజులవారు విన్నవురు నాడు దేవతా అర్చన చేసి సాలగ్రామం పెట్టలో వేశి కట్టని పెట్టె తియ్యబోగాను చేతికి రాక భూమిని అంటుకొని వుండెను. కానా ప్రయత్నము చేశి చూచినా రాకపోయినందున ధర్మరాజుగారు పాండురంగవిఠలమూర్తిని అచ్చటనే ప్రతిష్ఠ చేసి కొంచపాటి దేవాలయమున్ను నిర్మించ్చి పోయి వుండిరి.

కలియుగమందు ధర్మరాజులవారి మనుమడు పరక్షిత్తు మహారాజు రాజ్యపరిపాలన చేస్తూ వుండిరి వారి కొమారుడు జనమెజయ మహారాజులవారు సర్పయాగము చేసి తద్దోషపరిహారార్థం మహాస్థలములయందు శివకేశవులను ప్రతిష్ట చేస్తూ యీప్రాంత్యం వచ్చి యిచ్చట ధర్మరాజులవల్ల ప్రతిష్టితమైన పాండురంగస్వామి దేవళాన్కు పూర్వభాగమందు మదనగోపాలస్వామిని ప్రతిష్ట చేశి రంగస్థలాన్కు పశ్చిమంగా జనార్దనస్వామిని ప్రతిష్ట చేశి పోయినారు.

అదువరుం యీస్థలము యందు విశేషముగా అరణ్యం బలసి శ్రేష్టమైన వృక్షములు మృగములతో పొంది

వుండ్గా అంబదేవరాయలనే రాజు రాజ్య పరిపాలన చేస్తూ
వుండ్గా యిపుడు వుండే కోవిలకుంటకు తూర్పు సమీపమందు
వేలవుళ్ల నగరం అనే పట్నము నిర్మించ్చుకొని వుండెను. అప్పుడు
యీ పట్నములోని చిన్నవాండ్లు పశువుల మేపతాన్కు అరణ్య
ముందు ప్రతిదినము న్ను పోయ్యేది కలదు గనుక్కు వకనాటియం
దు యిరా చిన్నవాండ్లు ఆ అరణ్యములో వక అత్యున్నతమైన
వృక్షము కింద్ర బిద్ది గుంతలు చేసుకొని గచ్చకాయలు ఆడుకొని
పోతు వుండెదికలదు. యీలాగున వుండగా మరివక దినం
యీ చిన్నవాండ్లు ఆవృక్షము కింద్కి పోకము నుపె వక
చిన్నవాడు యెదు తొమ్మిది సంవత్సరములు వయస్సు గల
వాడుగా శ్రీ షోడశకళా పూర్ణంగా ఆమాని కింద్దనే కూర్చుని
వుండ్డినందున యీగోపాలుడు యథావిధి ఆడ్లాడేటంద్కు
అచ్చటిక్కి పోయ్యేవర్కు ఆచిన్నవాండు కూర్చోని వుండేది
చూచి నివెవరవు యేమి నిమిత్తం యిచ్చట వున్నావు అని
యుచ్చరించగా మీరు యేమి నిమిత్తం యీస్థలమును గురించి
వచ్చినారో నేనున్ను అందు నిమిత్యముగానె వచ్చినాను అని
చెప్పినందున యిదువర్కు మేము యీస్థలము యందు బహు
దినములనుంచి ఆడ్లాడుకునెది కలదు. నిన్ను యెన్నడు మేము
చూడలేదే అని అడిగితే మేమున్ను మీరు యీస్థలముయందు
ప్రతిదినం వచ్చేది నాకు తెలియదు గనుక్కు నేను రావడం లేకుండా


వుంటేను. యిప్పుడు తెలశినందున నున్ను యిదు వరుకు నాతో
బహుమంది చిన్న వాండ్లు గచ్చకాయలు ఆడి శపథం చెసి పోంరి
పోయి యిప్పును ఆడెదిలేదని చెప్పినందుచెత నేను యీ ఆటల
యందు మిక్కిలి ఆసక్తి గలవాడను గనుక యీ వెసనం చెత యీ
అరణ్యమందు యెవరు అయినా దొరుకుదు రేమో అని వెత
కుతూ రాగాను యీ వృక్షం కింద బిందు గుత్తులు అగుపడి నందున
యిక్కడనె మీ రాక నిరీక్షించుకొని వున్నాను. అని చెప్పెరి గనుక
యీ పొయిన చిన్న వాండ్లున్ను చాలా సంతోషపడి వుభయు
లున్ను అస్తమానం పరియంత్రం గచ్చకాయలు ఆడగా అంన్ని
కాయలున్ను కొత్తగా వచ్చిన చిన్నవాడె గెలుచుకొని పోవును
గనుక వీరికి నిండా వ్యసనం అయి మరుసునాడు మరి పదిమంది
పోగు అయి యెలాగున్ను అయినా యీ చింన్న వాంణ్ని ఓడించి
వాణి వద్ద వుండెది అన్ని గ్రహించవలెనని యోచన చెసి బహు
చాతుర్యముగా అందరు కూడి ఆడిరి. ఆదినమున్ను యెన్ని
వ్యాపలు ఆడినాగాని యీ చిన్న వాంణ్ని గెలవజాలక యిది యెమి
విచిత్రమొ. యీ చిన్నవాడు మనిషిగా అగపడ లేదు. యిది కృత్రి
మంగా వున్నది. నిదానించవలెనని యోచన చెసి రేపటి దిన
మున్ను నీవు అగత్యముగా యిందు రావలెను. మెమున్ను వ
స్తాము అని చెప్పి యీవల సాగి వచ్చిరి. ఆ చిన్న వాడున్ను
సాగి పోయెను. వీండ్లు కొంత దూరం వచ్చి యీ చిన్నవాడు

యెదారిన పోచునాడో యితని నివాసస్థలము యెపట్టున
వున్నదో అని యిందులో వక చిన్నవాడు అతివేగముగా
పోయి ఆవున్నతమయిన వృక్షరాజమును యెక్కి చూచె
వరకు అరఘడియదూరములోగా యీ చిన్నవాడున్ను యిం
కా కొందరు బాలబాలికలు సహా నవరత్నఖచితమయిన
భూషణాదులతో అలంకారయుక్తులయి ఆడుకుం
టూ వుండగా యీ వృక్షము మీది వాడు చూచి భ్రమకొ
న్ని సంగతి వాండ్లకు యీ వర్త తెలియగలందులకు ఘట్టి
గా ధ్వని యిచ్చినందున యీధ్వని వాండ్లు విని తక్షణా
మందే మాయమయి యెవరికి అగపడకుండా పోయిరి.
యింత్తలోగా కొడుకు చిన్నవాండ్లున్ను ఆస్థలమునకు వచ్చి
ఆ అరణ్యమంత్తా వెదికినా గాని యెవరు తాను యెటు దృష్టి
గోచరము కాకపోయిరి గనుక యిట్లున్న మనము యీ అరణ్య
ములోకి వంటిపాటిగా రాకూడదు. యీ చిన్నవాడు అయితే మాన
వస్వరూపము కాదు. అని నిశ్చయించిన వారయి పట్టణమందున్ను వుం
డె త్తు తమ గృహములలో పెద్దలయిన వారికి యీవర్త
మానములు విశదముగా తెలియపరిచినందున వారున్ను మిక్కిలి
ఆశ్చర్యమున్ను పొంది ఆమరుదినం కొందరు పెద్దమను
ష్యులు యీ చిన్నవాండ్లతోకూడానే అరణ్యమునకు


పాపిష్ఠివద్ద యథాప్రకారము ఆ చిన్నవాడు ఖండుగా గచ్చుతో
యిలు వదిగట్టుకొని ఆవృక్షము క్రిందనే కూచొనివుండె వాడు యీ చిన్న
వాండ్లు కండ్లకు మట్టికి గోచరము యీ పెద్దమనుష్యులకు దర్శనం
యిచ్చునే చిన్నవాండ్లను అడిగినను గదా నేను మానవుణ్ణి కానని మీకు
అనుమానం తోచినది. అటువంటి అనుమానం మీకు పనిలేదు.
మీరు నన్ను స్నేహితుణ్ణిగా భావన చేసుకో వలెన్నది. నేనున్ను ఆలా
గునేనే మెచ్చి తాలుకనే నా విద్యా సామాన్యం మీకు యెరుక చేశివుండ్డ
గా యీ చెప్పున మీరు మీ పెద్దలను యిచ్చటికి వెంబడిగా పిల్చు
కొని రావచ్చును అని తిరిగి అదృశ్యమాయెను. యీ వృత్తాంతము
ఆద్యంతము లున్ను యీ పాయ్యివారు స్వపురానికి వచ్చి రాజు
వారితోనున్ను యింకా తగువారితోనున్ను యెరుక చేయగా
వారున్ను యిది యేమైనా విచారించవలశినది అని అనుమానంగా
వుండిరి. యీప్రకారం కొన్ని దినములు జరిగినంత్తట శ్రీమద్వాదవా
గర్ప్రతిష్టాపనాచార్యోభయ వేదాంత ప్రవర్తకులయ్యిన శ్రీమ
రాగర జ్ఞప్రా ఆచార్యులవారు దివ్యతిరుపతులు శేవించనిమి
త్తమయి శ్రీరంగము నుంచి వచ్చి యీ మమల్ నగరం ప్రవేశించి
వుండ్డగా ఆ దినం రాత్రి ఆచార్యులవారి స్వప్నములోనున్ను
ఆపురము యేలెడు రాజు యొక్క స్వప్నములోనున్ను నేను
పాండురంగ విఠలమూర్తిని. లోగడ ద్వాపరమందు ధర్మరా

రాజులవారు మామ యీస్థళమందు దేవాలయము నిర్మించి
వుందిరి యీవల తిరుపతి నంధున అచ్చోట వకే పుట్ట వుంన్నది
అందే వక్క నిమంజము వుంన్నది. ఆస్థళమంధు వకే యుంచి వున్నా
ము. వీరు యిచ్చట దేవాలయము నిర్మించ్చి పూజ పునస్కార
ములు నడిపించ్చంది అని కల్ప యియ్యగా యీలాగా వీరు
నిద్ర రమేలాంచి రాజువారు వుషఃకాలమందె ఆచార్యు
లవారి సాన్నిధ్యముగ వచ్చి యీ తోతర్ వృత్తాంతం విజ్ఞాపనం
చెయుగా వారున్ను తాము కనిన స్వప్నము కృతపరిచినందుమీద
ఆ మరుసటి దినం ఆచార్యులవారిని యింకరు తగువారిని
వెంట బెట్టుగొని ఆస్థళముకు పోయి చూచేవరకు వృక్షముకింద
వకె వున్న తమయ్యు నిమంజమున్ను పుట్ట సహాగా వుండెను
అకరద కామాటుల చెత త్రవ్వించగాను అచ్చటనె వకె జల
బుగ్గ వుద్భవం అయి అందులో నుంచి గొప్ప నారికెళ ప్రమా
ణమయ్యు సాలగ్రామం పైకె అగుపడినందున మిక్కిలి సంతోష
పడి తత్కాలం ధ్యాయ నిమిత్తం మేపేరము ఏర్పరిచి క్రమే
ణా చిత్ర విచిత్రమైన దేవాలయము నిర్మించి అచ్చటనె కో
నేరున్ను నిర్మించ్చి ఆపాంతురంగస్వామివారి కీ వుత్సవాల
వుత్సవాల్కు వావలక్ష గ్రామ భూములుగా ఏర్పరిచి యిచ్చి
నడిపిస్తవుంధిరని గ్రామస్థులు ప్రసిద్ధిగాను వాడుకుంటున్నారు.

అంబదేవరాయలు యీప్రాంత్యం రాజ్యం పాలించినం
దుకు దాఖలా యేమంటె యీ కోవిలకుంటె తాలూకు మొవుజే
ఆకుమళ్ల అనె గ్రామకరణం తింమ్మరాజువద్ద వక తాంమ్ర శాసన
పలకమీద తెనుగు అక్షరాలతో క్షైత్ర ఆయుకట్టు వ్రాశివుం
న్నది అందులో శకం ౮౬౬ యీశ్వర నామసంవత్సరం అని
వుంన్నది గాని అంబదేవరాయుంవారి శిలాశాసనవులుశకేం
౧౨౦౦ వెయ్యింన్ని యిన్నూటిమీద దాఖలావచ్చినది గాని
యింత్రవ లోగది శకములో అంబదేవరాయలువారి శిలాశాస
నములు యిదువరకు యెక్కడను దాఖలా రాలేదు. అయినాగాని
కరణం మజకూరు వద్ద వుంన్న రాగిశాసనము యెుక్క నకలుం
న్ను యీవల వ్రాయనయినది——



యీ ప్రతిమలు వుంశె ప్రభ రాగిపలకను అతికించి ఆ పలకమీంద వ్రాశివుంన్నది——.



సదరు ముద్ర ప్రభ వెనక్కె తంగం కిందవున్నది.

ప్రతిమల తపశీలు —

౧ హనుమంత్తుడు

౧ సూర్యుడు

౧ చంద్రుడు

౧ శేషతల్ప శాయి అయ్ని పాండురంగ స్వామి

౧ పానవట్టం సహా లింగం

౧ శంఖు

౧ చక్రం

౧ విఘ్నేశుడు —

౧ నంది —

యీ ప్రకారం వున్నది.

శ్రీ గణాధిపతయె నమః । శ్రీ శారదాంబాయ నమః । రా
మార్పణమస్తు ॥ స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహనశకం
బుల వర్తక కేయుగు ం చాంద్రమానేన యీశ్వరనామ సంవ
త్సర కార్తిక (బ ౧౦ ల శ్రీమద్రాజాధిరాజ పరమేశ్వర
శ్రీవీరప్రతాప శ్రీ అంబదేవరాయమహారాయలయ్యవారు ।
విద్యానగరమందున్ను రత్నసింహాసనారూఢులై । పృథివి
సాంబ్రాజ్యము చేయుచుండగా । జంబూ ద్వీపమయిన్న మహా
నంది నందాల ప్రాత్యా । జర్రి । మేందుర్ద । మోతిలి । పాందుర్ద ।
వితల । సంన్నిధి । కళవళ్ళ దుర్గం గ్రామానకు । రంగసన్ని
ధానంబునకు రాయలదేవుడు వచ్చి । యీగ్రామానకు తనకే
గణిమతురుగు విశ్వామిత్ర గోత్రుణ్ని । పెద్ద కేశవరాజును పిలు
నంప్పి వేయమన్ని ఆయన్నైత్ర వివరం అడిగితె తెలియించిన
వివరం కృతం । మి ౧౨౫ పుట్లు యీనాలు ౨౦ ఫలవృక్షాలు
౪౦౦ దేవాదాయం రంగేశునికి ఖ్యా యినాం ౧ ఫలవృక్షా
లున్ను యిందు అర్చకులు తిరుమలయ్య । సంగం శింగనికి
చె ఖ్యా యినాం ౧ ఫలవృక్షాలున్ను దుగు పౌరోహిత్యము
తింమ్మావధ్యులు చె ఖ నె రెడు. కావున. యమత్రయు । గర్భం
సివంన్న గారికి సముదాయంచె నుమిల పుట్లు యీనాలు ౨
వృక్షాలున్ను గణిమల నంద్గరీములు విశ్వామిత్ర గోత్రం కేశవగారికి
అర్ధనాము చె ఖ్యా యిగ వేస్వపు గోత్రం నందవరం రామయ
తిరువల తింమ్మయ శ్రద్ధమవింగ్ల యుగారికి చె ఖ్యా యినాం ౧ యిం
వంకి వృక్షాలు ౪౦ విశ్వవేవమురలు యిరలింగనికి చెఖ । బడిగిసింగనికి

చె ఖ। అగసాల శివనికి చె ౧౪ కేరాయుడు వలజా బాలనికి చె
ఖ ౧ రజుమయు యరశింహ్మునికి చె ఖ। అంబవాయు యరపాలనికి
చె ఖ। బాగం రామయ్యంకు చె ఖ। చవరయు యరామని చె ఖ ౧
పూర్వం గనక తత్రస్థళాలు కరణం పఖ ప్రకారం వ్రాయ్యాది-

వెనక వ్రాశరం

మరి లోతూర్పు వర్గం। గొల్లపాలమూరు తోర్కి చెరువు ఖ ౧ సంజీరాయునికి
ఖ। శిద్ధేశ్వరునికి ఖ ౧ యీ గ్రామానుకు శిలానిర్ణయం కటువళ్ల
కు తూర్పు। ఛోడుపాటికి మంద్ధ అవతల గడ్డను పాతురాయి।
ఆగ్నేయం గుండ్లమళకు కనుమ వృక్షం క్రింద పాతుశిల। దానికి దక్షి
ణా పశ్చిమం పాటిపాటికి గుళదారి తోర్కి। చలుక్ష్యలములకు రె
గటివంకె అంచున పాతువముగుత। దానికి పశ్చిమం పాతురాయి।
యన్గొనకి పాతుశిల। పైరుతప్పం ముదిగొంటివారి వనుకేముల పుటి
చింత్తమొంప్ప సంద్ధ పాతుశిల। కటువళ్ల పశ్చిమం ఉత్తరముకు
పొలిమెర రంగయ్యం। అంచుమెర। వాయువ్యం। అముడాల। చి
జినవెముల। జిర్బవ। అవ్వతల గడనని బవరాయి। వుత్తరం।
వెలగటూరికి వాగు। ఎవుకత యింత। మానికొండ క్రీశిల। యీ
శాన్యం కుండు అవతల రెగటిస్తాల బండ్లకు పూరితంగా। వులా
నకు। శ్రీమత్ మహారాయలయ్యవారు సంతోషముతో మెము వె
కవయ్యకకు మన్నించ్చి మాన్యం చింత్తమంప్ప పొలం సవదరించన
పొలిమెర చెరువు ఖ ౧ పుట్లు కరణి కటువళ్ల గ్రామం కరణీకం
దేశాహిత్యం సవదరదిన్న కరిగేశం అర్ధం। ఆమెమళ్ల కరణికం

యొక భోగం త్రివాచకం మొదలైనవి చేసియున్న సభాసమ్మతుడైన వారి సమ్మతంగా వెలుమళ్ల దగర శిలా నిర్ణయంగా మంన్నించినారు॥ యిందుకు యెవ్వరు ఆక్షేపించినా కాలో ఆవుల వధియించువారు వెళ్ళ చెయితప్పు వాంతప్పు మాది చదువని యిది యివెళ్ళ వేదనిరయి

మాతవల అక్షరాలు లేవు.

యీ తామ్ర శాసనంలో ప్రాచీన శకంలో విద్యానగరం రాజదాని అని వ్రాశినారు ఆదినంలో విద్యానగరం రాజధాని అయ్యేవుంది నట్లు శిలాశాసనముల దాఖలా యిదివరకు మెము చూడలేదు -

తరువాత మరికొన్ని సంవత్సరములు శ్రీగణపతిరాయలు రాజ్యం చెలినట్లుగా వృన్న రాగిశాసనం ఆమమళ్ళ కరణం మజమూరు వద్ద వున్న నకలుకు నకలు -

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు ౭౨౧ అగునేటి విజయనామ సం॥ ఆశ్వీజ శు ౧౨ సోమవారం మహానంది యీశ్వరుని సన్నిధానమందు శ్రీమహారాజాధిరాజ పరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీగణపతిదేవరాయ మహారాయలయ్యవారు పృథివిరాజ్యం చెయుచుండ్గా ఋగ్వేద యజుర్వేద సామ అథర్వణాల చాత జంబూద్వీపితమైన జరుగుచేటి యీగంటి యత్రముల ప్రాంత్యా నందెల శివరామూలం వెలుమళ్ళ పశ్చిమం అవుకు లొనివి చెన్నై ఆమమళ్ళ గ్రామం గణికుడు కరణం యెత్ర తిరుమలరాజు రెడ్డి మోటూరి చన్నయ్య నెరువాటి బాలయ్యగారిని వెంట బెట్టుకొని రాయలవారి పాదగని రాయలు సంతోషపడి మాకు ముసపటి మాన్యం కాలెవాడు

ఇచ్చిన వివరము.

శ్రీమత్ మహాగణపతి రాయలయ్యావారు కొలువు అయ్యి అశ్వ
పతి గజపతి సింహాసనల కీర్తి ధర్మంగా ఆశ్వలాయన కౌశిక విశ్వా
మిత్ర గోత్ర పవిత్రులయ్ని ఆమమల్లె నాగరాజు మనుమడు పౌత్ర
తిమ్మరాజుకు ఇచ్చిన యేకభోగంగా ఆమమల్లె పరిగినకం ఇన్నాం
చ్చి సారము యెనవరి ముందర అధ్యాయన అధ్యాపక దాన దాన సభ
ముందర శ్రీమద్వైదమార్గ ప్రతిష్టాపనాచార్యులైన ఆచా
ర్యులముందరను షట్కులగుణ సంపన్నులయ్ని బ్రహ్మణులముందర
ఆమమల్లె తిమ్మరాజుకు క్షేత్ర వివరము -

సర్వేల దిన్నె ఆమమల్లె పొలిమేరను చెను ౧ దాంకొంత
పొలిమేరను చెను ౧ ఉత్తరం మద్దెరాయి అంచున ౧ బూదిద
దిన్నె పొలిమేర చెను ౧౦ పూర్వోత్తరం పూరి అంచున ౧
చనుగుండ్ల పొలిమేరను ౧ గొడుగు పుష్పపత్రి శివవరం అం
చున ౧౨ యీతం ౧ మెరలు ౧కి ౧౦౧౦ పెళ్లను వర్తనలు
మగ్గానికి ర ౧ రూకు యీ ప్రకారం ఆమమల్లె పిరామిడ్ దూరం
వుండేగనక మన్నించి సారం మరికేటమల్లె గ్రామ పరిగినకందెశాలు
౪౪ గ్రామాలు నందవరం ౪౪ గ్రామాలు బాయలకుండ్ల ౬౪
గ్రామాలు మల్లపరాజుకు అర్ధం పాగా యుండుకు శిలా
నిర్ణయం అప్పగించాడు -

ఆమమల్లె సోమెశ్వరునికి పూర్వోత్తరం బెంచె చెను

ఖ౹౹ యిందుకు తపోధరుసు వరదయపెరుమాళ్లయ్యకు నమ
లప్రాటి తెరువున చేను ఖ౹౹ యిందుకు స్వాధీనం చిన్నయ్య దేవాదా
యం పురోహితుడు చిత్తావధ్యులు నకోండిదిన్నె చేను ఖ ౧
బ్రంహ్మాదాయం రెడ్డి మోటల చిన్నయ్య నెరవాటి బాలయ్యగారికి
భాగం క్షేత్రం వివరం సంగుపల్లె తెరువున ఖ౹౹ సంకెలసలపా
లిమెరకు ఖ౹౹ భాగం షంఖ్య కరణం చెప్పినట్లు పాయిస్పది విశ్వ
కేమర్లు కంవ్మార శివలింగనుకు యీనాశాస్త్రం చేను ఖ ౦౹
బతిగె రావు నిక్కి దానికుత్తరం చేను ఖ. ౹౹ అగసాల వీరనికి
దానికి ఆగ్నేయం చేను ఖ ౦౹౦ కిరాతమదు పాపన్నికి చమగూం
ధ్య పాలిమెరను ఖ ౧ యిదికాదని ఆక్షేపించినట్లు ఆయనాపు
నసమోదులు రజుమేడు యల్లనికి దానికి తూర్పు సాలవృక్షం
చేను ఖ ౦౹౦ అంబ్రప్పడు తిమ్మనికి దాని అంచున ఖ ౦౹౦
చకారుదు రమణానకు మంత్రవాగున ఖ ౧ ఆయవిపరం కరణం
ఆయకట్టునపాయిస్పది యిందుకు శిలానిర్ణయం అకుమళ్ల
నకేల దిన్నెలో మకెదమళ్ల వాగున రక్తవర్ణపుశిల। చను
గొండ్ల అకుమళ్లకు సాలవృక్షం కింద శ్వేతశిల। సంగుపల్లెకు ఆకు
మళ్లకు వాగు అవుతల నెలఖంరమగుడి। అకుమళ్ల అవుతు
పాలానకు। రెగడి పాలుశిల। శివవరం బగాతిద దిన్నె అంచున
క్రిష్ణపాలుశిల। కమలపూరు బొందలదిన్న బలువం కెనుపాలు
శిలకు పూరితగుగా నాటుగా చేను ఖ ౩ం పుట్లు అప్పటికి
లుకు కరణం రెఖ ప్రకారం మెరవతనలు సబాసుమ్మాతం దేశం

వారి సమ్మతం విరూపాక్ష శిలానిర్ణయంగా ఆచంద్రార్కంగా
అనుభవించేది - చెతప్పు వాతప్పులని చూడకనడిచేది యిది
యెవరు ఆక్షేపం చెసినా ఆవులవధ్ది సేయువారు

ఆకాశవాణి భూదేవత సాక్షి ——

పైన వ్రాయబడిన గణపతిరాయులవారి శిలాశాసనములు శకం ౧౧౦౦ వెయ్యింన్ని నూరు మీద దాఖలా వచ్చినదిగాని యింత్తను లోగడిది యిదువరకు చూడలేదు గనుక యీగణపతిరాయులు యెవరు అయ్యినది తెలియలేదు.

తరువాత శ్రీమత్త్రైలోక్యమల్లదేవమహారాయులవారు కల్యాణాపురమందు రాజ్యం చెయుచుండగాను

౧ విరసరు అవెరాజు వెం౹౹ పెరుసాములల విశ్వేశ్వరునికు వృత్తరం ౧ యిచ్చినారు. యిందుకు రుజువు యీపెరుసాముల గ్రామం పశ్చమాన శివాలయంవద్ద వుండె శిథిలమైన పాతకనడ శాసనము తెలుకె నవేలు దిగ్గ వ్రాయున యున్నది ——

స్వస్తి సమస్త భువనాశ్రయం శ్రీపృధివివల్లభ మహారాజాధిరాజ పరమేశ్వర పరమభట్టారక సత్యాశ్రయకుళ తిలకం చాళుక్యాభరణం శ్రీమత్త్రైలోక్యమల్లదేవర రాజ్యముత్తరోత్తరాభివృద్ధి ప్రవర్ధమాన మాచంద్రార్క తారంబరం సల్లుత్తమిరె సకవరుష ౯౯౧ నెయవిశ్వావసు సంవత్సరద శ్రావణ బ౹౹ ౩ ఆదివారదందు స్వస్తి సమధిగత పంచమహాశబ్ద సామంత వీరలక్ష్మీపతిం అమ్మమందె పురవరేశ్వరం. వీరమహేశ్వరం. సమర్థ దివిరాజితం

వ్యారిశవ పోషణా పరదు పరోన్న్య యమూర్తి అష్ట దిక్ప్రసువు
ద్రముద్రిత కీర్తి విగ్రహ కేసరి చాళుక్యవంశోద్భవం
అయ్యన సింహాసనాది సమస్త ప్రశస్త సహితం శ్రీమత్ మహాసామంత
విరరసరు త్రిమసామువె   తీర్థ దాళుము థిశిద విశ్వేశ్వర దేవ
శివసంత్రమణా   దక్షిణా దిన దాళుబట్టు దత్తి మత్తరు ^
యిదునళిద వరువారణా శి శురుక్షేత్ర దాళు శవివేయము బ్రాంహ్మార
ము నళరపాతకం ——

^ మహ్వేణా చాళుక్య మహారాజుగారు పాకనలు కర్ణనాడు రేనాడు
రాజ్యం చేయుచుండగా కెలులుగుడి కేశవదేవునికు పూజనిమిత్తం
పాన్గణి భట్లకు యిత్తమాన్యాలు యీనాము యిందుకు రుజువు కోవిల
కుంట్లకు నిరమదిశ్రమయ్యాలు మీల ఆరుపరుగుల దూరమున వెలుపాయు
లగుండ్ల గ్రామానకు వాయవ్యదిశాల శివాలయం శిలపడి వున్న
తావునవుండే పాశెవనదు శాసనం అందుకు నకలు దిగ్వ్రాసినది.

స్వస్తి సమస్త భువనాశ్రయం శ్రీ పృథ్వీవల్లభ మహారాజాధి
రాజ పరమేశ్వర పరమభట్టారక సత్యాశ్రయకుల తిలకం చాళుక్యా
భరణాం శ్రీ త్రైలోకమల్లదేవరు కల్యాణి నెలవిడినలు రాజ్యంసేయు
త్తమిరె తత్పాదపద్మోపజీవి స్వస్తి సమస్త ప్రశస్త సహితం శ్రీమత్
మహామండలేశ్వరం వంశోద్భవ చాళుక్య మహారాజరు పాకనలు వనడనాడు
రేనాడు మరాజ్య సుఖది సద్గోష్ఠియు వినిశయుల, రాజ్యం శెయుత్త

మిరె బాలుక్ష్య చిత్రె మహాలద లానె యువానంద సంవత్సరద యుత్త
రాయణ సంక్రాంత్తి నిమిత్త మికొమిగుడి ప్రభు ముక్తిరది మాది శిద
దవెవద దెవర పూజపు నస్కార వెక పూజారి వ్యాసిరా భట్టొగె వెళ్ళు
మెంట యదారియుయు కొట్టమత్తర్రు

యీ కొయిలమెంట శిమమ రెనాదు అనివాదువెలదు
శిలాశాసనములలో నున్న రెనాడు అని వ్రాశి వుంటున్నది. రెనాడు
అని ప్రసిద్ధనాదు దైయం కావడానుకు కారణం యేమంటె యీ భూమి
కృష్ణ భూమికి బైలుగా వుండేదిన్న కాదారభవై విస్తారం నిరా
రంబ్జం స్వల్పంగను రెనాడు అనెవాడుక

యీ అయి వుండ్డగా వెలుమళ్లలో రావణ హస్తములు
అనెది ప్రతిగృహమందు వెలసినందున బహుమంది జాడ్యగ్రస్తులయి
మృతమయిరి. కొందరు విదెశగతులయినందున ఆ వెలుమళ వారు ఆ
యినను అప్పటి గ్రామంలో శ్రీ పరాశరభట్టరు వారు చాలా ప్రబలిం
చి వుండురు గనుక వారి సంబంధీకులున్న నానామంది కాపురస్తు
లుగా స్వామివారి సన్నిధిలో యుండగా తాతాల శఠగోపరు స్వామి
గలుగునట్లుగా మరియాద వెలగజెసుకొని వుందురు. పాండురంగస్వామి
దెవళంవద్ద - గరుడ స్తంభ వించిన పెంటవుండును. గనుక ద్రావిడభాష
వల్ల కొవిలమంటపు పాదామని వాడికె ప్రశిద్ధి వల్ల ద్రవిడలు అ
నుకుంటూ వుందురు. యీ లాగున్న వుండగాను వెలుమళ్ల కాపులున్న
కామనవారు గడ్డంవారు అనెరెడ్లు సరమది శివమంచి త్స యిప్ప

దేవతులు మహాలంమ్మ అంకాళంమ్మ అనే దేవతలను బండ్లతో తీసుకుని తత్తిరవుంది కొవిలకుంటను తాంపుర సమీపంగా గ్రామం నిర్మించ్చి నందున్న అమ్మవారి దేవాలయము లున్న నిర్మించిరి గనుక ఆ గ్రామానికి లోగడ ద్రావిడ బ్రాహ్మలవల్ల వాడుకోబడిన కోవిలకుంట అనే నామాభిధానము సార్థకన్యం అయ్యినది అని గ్రామస్థులు చెప్పుచున్నారు. తరువాత గణపతిదేవమహారాజు కొన్నిదినములు రాజ్యాం చేసెను. యిందుకు దాఖలా విగరుతాలూకాలో శిలాశాసనములు వేయించిన నాడుమాద వున్నది.

తదనంతరం ఓరుగంటి కాకతియప్ప ప్రతాపరుద్రమహారాయులవారు రాజ్యం యేలుచున్నందగాను నూతనే వారనే బ్రాహ్మలకున్న పట్టుపల్లె వాడిచే బ్రాహ్మలకున్న లోగడ శలువళ్ల యూరుకు పరుగుదూరము భీమేశ్వరుని దేవళం - - మేముద్వతివీరమున భీమనపాదనే గ్రామం నిర్మి - సర్వాగ్రహారం ధారవాశి యిచ్చినారు. అని ప్రశిద్ధిగా వాడికే గలదు. యిదిగాక ఆ గ్రామం కోటలో గోపాలస్వామి దేవాలయం ముందర వకే శాసనంలో కాకతియ్య బిరుదు అని వున్నది. శత్రు అక్షరములు భూత్తిగా శిథిలమైనందున అన్వయం చవేగా వ్రేత్తంగా తావేదు. యీప్రతాపరుద్ర మహారాజుల యేలుబడిలోనే బ్రహ్మరాక్షస గండపెండార అంబదేవమహారాజుల కొమారుండు త్రిపురాంతకదేవమహారాజు యీప్రదేశము ప్రభుత్వం చేసు వుండగాను యీ వదు ప్రతాప రుద్ర మహారాజులుంగారి ఆజ్ఞచేత

వ్యారిక్తంగా నడుచుకొనెను గన్కు ప్రతాపరుద్రదేవ మహారాజు యీ గండ్ర పెండార త్రిపురాంతకరాజు ఘుండికోటను వుండగా జయించి ప్రతాపరుద్ర రాజుని కోమటారుంబైన జుట్లు యల్లంసెట్టి గొంకేయసెట్టిగారికి పట్టాభిషిక్తంనం చెశెయిందుకు దాఖలా చంనూరి గ్రామానికి దక్షిణం నాగనాథుని శివాలయం వద్ద శకం ౧౧౩౭ ప్రమోదూత సం॥ శ్రావణ శు ౧౦లు చంనూర్నరు అగ్రహారం చెశ్ని శిలాశాసనం వుంన్నది. వీరియొలుబడిలోనె పాండురంగ స్వామికి అష్టదిక్కుల యుండుగల గ్రామాలవగను కొంత్తభూమి యెర్పరచుకొని స్వామికొవిలె యీపుర సమీపంగా చింత్తవనము న్ను వకమెంట వున్నందున అచ్చుటనె గ్రామం నిర్మించి గ్రామాదులవగను యెర్పరిచినభూమి అగ్రహారాన్కు దాఖలు చెశి స్వామివారికి సకలవుత్సవాలు నడుపుతు వస్తువుందురు. మరికొన్ని దినముల్కు ఆగ్రామమున్ను కోవిలమెంటలో మిళితమయ్యినది అని ప్రశిద్ధిగా వాడుకొంటున్నారు. —

తరువాత వీర్కు రాయలు విజయనగరమందు రాజ్యపరి పాలనము చెయుచుండ్గాను దెవాలయములకు యధాప్రకారంగానె నడిపించినారు —

తరువాత శ్రీమత్ మహామండలెశ్వర హరిహరదేవ మహారాయలు రత్నసింహాసనారూఢులయి పృథ్వి సాంమ్రాజ్యము చెయుచుండగాను —

౧ శాలివాహ - - - ౧౬౨ విక్రమ సంవత్సరములో

కృష్ణ బగ్గగు వారి వారరాయలవారి పరమమిత్రుడైన వేశినాయని పౌత్రుడైన సాధణ భూపతికి పుత్రుడైన మల్లనాథ మహీపాలుడు కోవిలమంటకు నిరరుతి మూల వుండే ఆకుపాడు అనే గ్రామం ౧౪ వృత్తులు అగ్రహారం చేశి తమ తల్లి అయ్యా సామిదేవి పేరట అగ్రహారానకు సామతాపురమని ప్రతినామము నియమించి సర్వ మాన్యముగా బ్రాహ్మలకు ధారవోశి యిచ్చినాడు యిందుకు రుజువు యేమంటె సదరు ఆకుమళ్ల గ్రామ వేరణం తిమ్మరాజువద్ద తాంబ్రశాసనం

52 మూడు పలకలు వుంన్నది. నాగరం అక్షరాలు వ్రాశి వుంన్నది.

౧ శాలివాహనశకం ౧౨౨౫ శోభకృతు సంవత్సరములో భీమునిపాటి అగ్రహారికులకు కోవిలమంటకు పశ్చిమం మూడుపరుగుల దూరమునందె వేములపాడు అనే గ్రామము సర్వమాన్యంగా అగ్రహారం యిచ్చినట్లుగా వుంన్నది. యిందుకు రుజువు వేములపాడు గ్రామం పూర్వం కరణికం చేస్తూ వుండిన కరణాల వంశీకుడు వాసుదేవరాజు దనే బ్రహ్మస్త వద్ద గ్రామకవిలె వుంన్నది. అందులో వ్రాశి వుంన్నది. దానినకేలుంన్ను అలా వాదాగా వ్రాశి వుంన్నది. యిదిగాక భీమునిపాడు గ్రామం సర్వ అగ్రహారం నడుస్తు వుండందుకు మధ్య కొంచ్చు వ్యవహారములు వుండ్గా అగ్రహారికులు బుక్క వధియలవారి దర్శనానకు పోయినప్పుడు బ్రాహ్మలు అందరు వడియలవారికి ఆశీర్వచనం చెశేటప్పుడు యిందులో నూతకివారి వంశీకుడు పరబ్రాహ్మడు మంత్రశాస్త్రమందు ప్రబలుడయి వుండి అందరు కుడిచేత అక్షిం

రలు యిస్తే యితడు వామహస్తముచేత యివ్వబోగా సోమయా
జులు మొదులయ్యేవారు యీబాపున యివ్వవచ్చునా అని ఆక్షే
పించగా శాస్త్ర రీతిగా యిచ్చినాను. దక్షిణ హస్తముతో యిస్తే ప్రభువుకు
వుపాధి పొందును అనగా అది పరీక్ష యియ్యవలెనని చెప్పినందున
అపుడు వదియులవారికి వేప్పుకొంన్న శాలువ దిగవ వుంచమనగా అదే
ప్రకారం దిగవె వుంచినందున మంత్రాక్షితులు దక్షిణ హస్తము
చ్చి వెయ్యగా ఆశాలువ అగ్నిహోత్రునివల్ల భస్మీభూతమాయెను.
గనుక అపుడు రాయలవారు చాలా సంతోషం పొందినవారయి
వీరి అగ్రహారాలు వుపాధి లేకుండా చేశినందున అగ్రహారికులు
చివేరు వదియుల పేరట ప్రయోజన ప్రస్తవములలో వూరు వుద్ధరించి
చివరె వదియుల తాంబూలం అని యిప్పటికి యెత్తిపెట్టె మర్యాద
దు గలదు తదాప్రభృతి నూతకివారికి అన్నింతల వారనే నామధే
యం సార్ధకన్యాం అయినది.

౧ శాలివాహనశకం ౧౩౧౪ ఆంగిరస నామ సంవ
త్సర ఫాల్గుణ శు ౧౫ లు కామరసు కుమారుడైన లింగప్పకు పుత్రుడైన
దేవరసు అనే అతడు కావిలమంటకు తూర్పు ఆమడ దూరమున
పడిగెపాటి వూరికి దక్షిణం భావి తొవ్వించినాడు. యిందుకు రుజు
వు ఆభావి నరవకు వేశివుండ్యే శిలాశాసనం హశెవన్నదం నశెలు.
నమస్తుంగ శిరశ్చుంబి చంద్ర చామర చారవే త్రై
లోక్య నగరారంభ మూలస్తంభాయ శంభవే ॥ శ్రీరామదేవ శంకర
గొవిన పురదర్పతింద మూల సా - - - అక్షం రుణాది రక్షీసు

భావి యం బం ప్రాశ లాది యు - మేఱున బరం॥ శ్రీ కమళ జనుప్రా
కటంతిందు జన దిధమని అతని మోంప దిదాత్ర వేగయు కరుణాదె
లింగరసాత్మజ దేవ రాజగం॥ లింగరసగ బాయగ మంగదేవన
అష్ట పుత్రరు తెజనిసి సుఖ సంగది యవి మాపాదకె మంగెయద
యతం మోడ్ ద్రదనుమతదిందం॥ రెనాదు పడిగె పాతలు నానా
దిన నిరు॥ చరు సుజలం॥ శ్రీ

స్వస్తి శ్రీ శకాబ్ద గతాబ్దనెయ అంగిరస.
సంవత్సరద ఫాల్గుణ శుద్ధ సోమవారదలు స్వస్తి శ్రీమన్ మహామం
డలేశ్వర శ్రీ వీర ప్రతాప హరిహర రాయరు సుఖ సంకథా వినోదది
రాజ్యం గెయ్యుత్త మిగలు శ్రీ మన్ మహా ప్రభు మణి జగియ్యవాం
చెన్నూర మమార శ్రీ గిరి యు మూల స్థాన దేవర దివ్య శ్రీ పాద పద్మా
రాధన - మప్పయు దేవర ప్రసాది కామరస పుత్ర లింగప్పగ సమగ
దేవరస తొడిశిద భావిగె మంగళ మహా శ్రీ శ్రీ శ్రీ —

శ్రీ మన్ మహా రాజాధి రాజ పరమేశ్వర శ్రీ వీర
బుక్క రా పృథ్వీ రాజ్యము చేయుచుండ్న కాలమందు శ్రీ
మన్ మహా నాయంకాంచాయున్ దిం వాది పినకేశి నాయని గారి
కొడుకు అప్పబళ నాయనింగారు అనంతప్ప వది యుల ఆనతిని రెనాటి
లోపల పెదవెణాటుల గ్రామము ఏలె కాలమందు ఆగ్రామాన
పూర్వ దత్తమైన ధర్మగాడికి చెల్లె బిజవరి చెన్నుక్రి లోవై
వుండ్ర గాను గొవులు నిరుప్రావె. సంభుంధానుగ అధర్మగాడియు

తమెతె వాంకి పైన వ్రాశిన మెరకు యిద్దుము చెను శకం ౧౩౭౮ వెంయు నామ సం|| జెష్ట శు ౧౩ సం|| నాడు అవుబళ నాయునింగారు తుంగభద్ర తీరమందు సోమగ్రహణ పుణ్యకాలమందున్ను ధారవోశి యిచ్చినారు యిందుకు రుజువు మొవుజె పెద వెళ్ళా తులశ్ గ్రామానకు దక్షిణా సహా పంగా గాడిభావి వద్ద శాసనప్రాయి పడి వున్నది—

తరువాత హరిహరదేవ మహారాయుల కొమారుడు ప్రౌఢ దేవరాయులు విజయనగరమందున్ను రాజ్యం శెయుచుండగాను చెయించిన ధర్మము-

శాలివాహనశకం ౧౩౭౯ సర్వజిత్తు నామ సంవత్సరం మార్గశిర శు ౧౨ శనివారం సంగపట్నము యిందె భైరణ్ణ వీరలహరమం శ్రీగిరి నాథని తమ్ముడు భైరణ్ణ స్వర్గస్తుడై తెను అతని పెండ్లాము సోమమాంబ సహగమనం చెశెను వారిద్దరి పెరటను వట్టించిన మండపమున్ను మయిన్నొన్ని ఆ భైరణ్ణ వీరసామకెగారి పెరిటను నిలిపిన ప్రతిమెలమ అనెకకాలాలు పూజకొంచ్చున్న సంగపట్నము వూరికెగుచున్నంద్దున వారిమీద పద్యం-

అకటా మయిల్ల భైచరము నందుల గానగనైన దెటిదె
యకరాదిదప్పి యాగదవె యుత్తరా యల్లదె చూడు వుంగదె
నికటము కొంత్తరో వినుము శీలగళుందదపంబు భైరణా
అకటాద సోమమాంబ వేదుకై కొనివచ్చిన యానమానమె.

పైన వ్రాశిన మెరకు అవుకు నగరానకు దక్షిణం రెండు పరుగుల దూరమున వెం|| సంగపట్నమనె గ్రామానకు పశ్చిమం వెపటెట్టు కింద

గుండ్లపు దద్దనాన్కు పెట్టిన రాయిపైన వ్రాశి వున్నది.

తరువాత యీ ప్రౌఢ దేవరాయల కొమారుడు విజయ దేవరాయలు ఉన్న యీ విజయ దేవరాయల కొమారుడు ముమ్మడి ప్రౌఢ దేవరాయలు కొన్నిదినములు విజయనగరమందు పృథ్వి రాజ్యం చేస్త వుండిరి.

తరువాత శ్రీమత్ మహామండలేశ్వర మేదినీక్షితి పాలక సాళువ యిమ్మడి నరసింహ్వ రాయలు పృథివి సాంబ్రాజ్యము చెయుచుండగాను శ్రీమత్ మహామండలేశ్వర పావెపల్లి సమంత తిమ్మయ్య దేవమహారాజుల వారి ఆనతిని శ్రీమత్ మహామండలేశ్వర అప్రతిమల్ల వంకేరాజు పాపయ్య దేవ బాద మహారాజులు పైరాయుల
54 చవుదంమ్మను కొత్త భూమి మాన్యం యిచ్చినారు. యిందుమేరు రుజువు వేసబా కోవిలకుంటకు వుత్తరం పదుగుదూరమున మొవుజై బాళవరాశి అనె గ్రామం పూరు పాలెలి వద్ద లొ తట్టు భావి దగ్గర శిద్ధలకైన శిలాశాసనం వున్నది. అందులో వకే భాగం రాయి పగిలి పొయినందున శకం అగుపడదు. సంవత్సరం మటుకు శిద్ధార్థి అని వున్నది గనుక పైన వ్రాశిన నరసింహ్వ రాయల వారు ఆసంవత్సరానకు దిగరు దాఖలా వల్ల శాలివాహన శకం ౧౪౨౧ అవుతూ వున్నది —

తరువాత యీ నృశింహ్వ దేవమహారాజుల కొమారుడు శ్రీమద్రాజాధిరాజ పరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీకృష్ణదేవ మహారాయలువారు విజయనగరమందు వజ్రసింహ్వాసనారూఢులై పృధ్వి సాంబ్రాజ్యము చెయుచుండగాను - - -

౧ శాలివాహన శకం ౧౪౩౩ అగునేటి ప్రజోత్పత్తి

సం॥ కార్తీక శు॥ ౧౨ లు శ్రీమన్ మహా మండలేశ్వర అంత్రెబ్బరగండ్ర మంన్నవిభాళ ఎరు రాయ రావుత్త వేస్యాభుజంగ నానావర్ణ మండలీ కరగండ్ర పురిగోల సురత్రాణ మన్నపులి పాతెపల్లి బుక్కరాజు తింమ్మయదేవ మహారాజులు గారికి శ్రీకృష్ణరాయలవారు నాయంకరానకు పాలించిన అవుకు సీమలోని ముత్యాలపాడు అనే గ్రామము శ్రీ ఉరుగంటి కోట విశ్వేశ్వర దేవరకు సకలకైంకర్యాలు నడిచేటందుకు దాధన ద్వాదశి పుణ్యకాలమందు తుంగభద్రానదీ తీరమందు పాండురంగ విఠలేశ్వర సంన్నిధిని అష్టభోగ తేజస్వామ్యత యుక్త సహిరణ్యోదక దానధారా పూర్వకముగా విశ్వేశ్వర దేవరకు ముత్యాలపాడు గ్రామం యిచ్చినారు. యిందుకు రుజువు యెమ్మండేసు కసబా కోశిలమంటకు నిరుతిమూల ఆమడదూరమున బాజిపురమనే గ్రామం వూరి ముందర వీరభద్రుని దేవాలయంవద్ద మర్రిమానికింద శిలాశాసనం వున్నది. యీగ్రామానికి ప్రాచీననామము ముత్యాలపాడు యీవలదేశం తురకాణ్యాం అయినప్పుడు బాజీకి జహగీరు అయినందున వారు ఆవూరికి బాజీపేట అని పేరు వుంచుకొంన్నందున జనులు ప్రాచీననామము విడిచిపెటి నవీనమైన పేరుగా బాజీపేట అనే ప్రసిద్ధిగా వాడుకుంటూ వున్నారు.

౧౦ శాలివాహన శకం ౧౪౩౩ అగునేటి ప్రజోత్పత్తి నామ సంవత్సర పుష్య మాసమందున శ్రీ కృష్ణరాయలవారు అవుకు నగరానకు దక్షిణాం వుండే సంగపట్నమనే గ్రామం తమ పేరట శ్రీకృష్ణరాయపురమని ప్రతినామము పెంచి తుంగభద్రా తీరమందు

శ్రీ విరూపాక్ష సంన్నిధిని సర్వాగ్రహారముగాను బ్రాహ్మలుకు ౧౩
వృత్తులు చేశి సహిరణ్యోదక దానధారా పూర్వకముగా ధారవోశి యిచ్చి
నారు. యిందుకు రుజువు మొఖ్యంజె సంగపట్నములో తాడపత్రి అయ్యం
భట్లు అనే వైదికి బ్రాహ్మణివద్ద తాంమ్ర శాసనము నాగరు అక్షరాలతో
పలకలు అయిదు వుంన్నవి అందుమీద వరహా ముద్రాను వేయుబడివుంన్నది
దానికి నకలు అలాహిదా శాసనాల వహిలో వ్రాయబడి వుంన్నది—

55. ౧ శాలివాహనశకం ౧౪౩౩ అగునేటి యువనామ
సంవత్సర జెష్ట బ ౧ బృహస్పతివారానను శ్రీమత్ వతినెనికో
మారుంతం చంన్నము నాయునింగారికి శ్రీకృష్ణరాయలవారు రెనాటిశీమ
లోని కాశరవాడ గ్రామం నాయంకరానుకు పాలించివుంన్నగా ఆ
గ్రామాన పూర్వకి వుత్తరం నూతి ఖిలపడి వుండ్డగా కొణిదుల నాగిరె
డ్డి కొమారుడు పెదతిమ్మారెడ్డి మొదులయినవారు ఆ బావి చక్క
గా తొవ్వించి రాయి తెచ్చి కట్టించినందున పద్నెనిమిది తూము మాన్యం
తూము ౧కి మందులు ౧౦౦ తోట ౯ ౮ యీ చెను ధారవోశి యిచ్చినారు.
యిందుకు రుజువు కాశరవాడ కోటముందర శిథిలమైన శాసనం వుంన్నది.
౧ శకం ౧౪౩౮ యీశ్వర నామసంవత్సర ఆశ్వీజ
శు .. యి శ్రీమన్మహా మండ్లేశ్వర పొతెపల్లి తిప్పయ్యదేవ మహా
రాజుల కొమారుడు కృష్ణయ్యదేవ మహారాజుల పాలింన్ని యీగ్రామం
చెల్లుతూ వున్నట్టు కొంతపడియుంన్నది. యిందుకు రుజువు యిదుంజె
సదరహు కాశరవాడ గ్రామంలో కేశవస్వామి దెవాలయం ముందు శిథి
లమైన శాసనం వుంన్నది. అందులో శకసంవత్సరమున్ను పొతెపల్లి

తిప్పరాజు కొడుకు క్రిష్ణయ్యదేవ మహారాజులు అని యింత్రమటుకు అగుపడుతున్నది. గనుక యింతన్కిన్ని కొన్నాళ్లు చెల్లుతూ వుండ్డను-

౧ శాలివాహన శకం ౧౪౩౦ అగునేటి యీశ్వర సం॥ లోను శ్రీకృష్ణరాయలవారు మొ॥ పెదవెలుతుర్ల గ్రామానిక ప్రతినామం వెంగళాపురం అని వుంచి రాని వృత్తులు చేసి బ్రాహ్మణులకు ధారవోసి యిచ్చినారు. యిందుకు రుజువు ఊ॥ మ॥ తిమ్మానా యని వ్రాలు తరణం సుబ్బయ్యవద్ద రాగి శాసనం నాగరం లిపి వ్రాసి వుంటేది. మూడు రేకులు వున్నది. అందుల నవేలున్న అలా తెలుగా వ్రాసి వున్నది.

౧ శాలివాహనశకం ౧౪౩౧ అగునేటి స్వర్వధారి నామసంవత్సర కార్తీక శు॥ ౧౦ లు కొమ్మమంట సిద్ధేశ్వరదేవరకు వింగారెడ్డి కొడుకు నారప్పరెడ్డి కొంత భూమి మాన్యం యిచ్చినాడు. యిందుకు రుజువు కసబాలో సిద్ధేశ్వరిని దేవాలయం గోడకువేసి వుండ్డె రాయిమీద వ్రాసి వున్నది గాని రాయిపగిలి అక్షరాలు శిథిలమైనది.

కసుబా మజకూరుకు తూర్పు పరుగు దూరమున మొ॥ మప్పవళ్ల అనే గ్రామము బ్రాంహ్మణులకు అగ్రహారం చేసి కృష్ణరాయలవా ధారవోసి యిచ్చినట్టుగా గ్రామస్థులు ప్రసిద్ధిగా చెప్పుతున్నారు. యిదిగాకను ఆగ్రామం యొక్క కోటలో శివాలయం ముందర పాతివుంటె రాయిమీద వామన ప్రతిమ ౧న్ని తంపమ్ల అగ్రహారమని వ్రాసి వున్నది యింత్తేగాని మరేమి శకసంవత్సరము

౬ సమూదు చేశి పద్ధతి ప్రకారం వ్రాశి వుండవేదు. తెంఫమల్లి గ్రామం కైఫియ్యతులో అగ్రహారం అయ్ను వర్తమానం సవిస్తారం గావ్రాశి వుంన్నది.

౫౬ తరువాత నరశింహ్వరాయల కొమారుడు శ్రీమద్రాజాధిరాజ పరమేశ్వర శ్రీవీర ప్రతాప అచ్చుతదేవ మహారాయలవారు విజయనగరమందున్ను రత్న సింహ్వాసనారూఢులయి పృథివి రాజ్యం యేలుచుండగానూ —

౧ రాయలవారి తాపున సలగం తింమ్మయ్యా అనే వారు ప్రధానత్వం చేస్తువుండి. పాలెపల్లి తింమ్మయ్యా దేవమహారాజుకు త్నకు ద్వేషం వున్నందు చేత అవుకు నగరం పాలెపల్లెవారికి లూగడ క్రిష్ణరాయలవారు నాయంకరానుగా పాలింప్చి వుంన్నది యితడ నడవనిచ్చకుండా అచ్చుతదేవ మహారాయులవారితో చెనిపాని వాటలు కొండెం చెప్పి అవుకు నగరం పాలెపల్లెవారికి --వకుండా జప్తి చెయించినాడని వాడికె గలదు ——

౧ శాలివాహన శకం ౧౪౬౦ అగునేటి విళంబి నామ సంవ్వత్సరము ఆషాఢ శు ౧౧లు బాచరసయ్యగారి అంన్నకొమారుడైన రామప్పంగారికి — అచ్చుత రాయులవారు కసుబాకు యీశాన్యపు మూలను ఆమడ దూరమున మొఖదాన్నిపాడు అనే గ్రామం నాయంకరానుగా పాలించవుండ్డగా ఆగ్రామాన హాపురం వుండె కేశవమూర్తికి నగరుకళ్లుపని గర్భగృహాళము శిఖరము మొదలైనది మూళ్లు కొనచే కట్టిన హాశమల్లా బత్తుడు పాతాబత్తునిక్కి

ఖ ౧౪౦ చేను మాన్యం యిచ్చినారు యిందుకు రుజువు దున్నపాటి
గ్రామాన కోటలో మాధవస్వామి దేవళం ముందర శిలాశాసనము
పాతివున్నది——

౧ శా॥ శకం ౧౪౬౨ శార్వరి సం॥ చైత్ర శు॥ ౧లు
శ్రీమన్మహామండలేశ్వర యర్రగుడి రాచరాజు కొడుకు తిరుమలరాజు
గారికి యర్రగుడి గ్రామం చెల్లుతు వుండగాను అంబరాజు కొమారుండు
అనుమంతయ్య యరరగుడి గ్రామాన రాతిచవిడిందల చెయించ్చి దాని
పైన శాసనం చెయించ్చినారు.

యీ శాసనం యర్రగుడి గ్రామాన్కి తూర్పు విఘ్నే
శ్వరుని దేవాలయవద్ద రాతిచవిడిందలగాడికి వ్రాశివున్నది అందులో
శకం లెదు. శార్వరి సం॥ అని వ్రాశివున్నది. యీ రాజు స్థాపితశాసనము
లు యితరస్థలముల వున్న ప్రకారం శకం ౧౪౬౨ వ్రాసినాను.

తరువాత శ్రీ మద్రాజాధిరాజ పరమేశ్వర శ్రీ వీర
ప్రతాప శ్రీ సదాశివదేవ మహారాయలవారు విద్యానగరమందు రత్న
సింహాసనారూఢులయి పృధివి సాంమ్రాజ్యము చెయుచుండగాను -

౧ శకం ౧౪౬౯ సౌజ్యకృతునామ సంవత్సర
శ్రావణ శు ౧౦లు ఆత్రేయసగోత్రోద్భవులయిన్న సోమవంశాధీశ్వరు
లయిన్న శ్రీ మన్ మహామండలేశ్వర నంద్యాల నరశింగదేవ మహారా
రాజులవారి పౌత్రులయిన్న శింగరయ్యదేవ మహారాజులవారికి పుత్ర
లయిన్న అవుబళేశ్వరదేవ మహారాజులవారికి — సదాశివరాయల
వారు కోవిలకుంట శీమ నాయంకరానుమ పాలించువున్నందు,

యీ శీమలో మహారాజ ప్రయోజనాల్కు నడిచెది ఆడెవుల వట్టి గుత్త సామ్యాతలు మన్నించి ఆంకెలమ్మకు పరవు పారవేటకు ధారవోశి యిచ్చినారు యిందుకు రుజువు కసుబాకు తూర్పు అంకాళమ్మ దేవళం వద్ద శిలాశాసనము వున్నది.

పైనవ్రాశిన శక సంవత్సరములో పుష్య శు ౧౫ లు అవుబళరాజుకు పుణ్యంగా కలుగొట్ల రాజమరెడ్డి కొండ్డిరెడ్డి కొడుకు వోబళరెడ్డి రామయలింగ భోగమంటపం కట్టించెను. సదాశివరాయలుకు వోబళరాజుకు పుణ్యంగా కట్టించినాడు యిందుకు రుజువు కసుబాకు దక్షిణం వరుగున్నర దూరమున దుర్గా దేవాలయంలో శివని మంటపం పైగా దారుదూలం మీద వ్రాశి వున్నది.—

57 ౧ శాలివాహనశకం ౧౪౬౭ అనునేటి క్రోధి నామ సంవత్సరం కార్తీక శు ౧౦లు శ్రీమన్ మహామండలేశ్వర సోమవంశాధీశ్వరులయ్ని ఆత్రేయస గోత్ర పవిత్రులయ్ని ఆరవీటి బుక్కరాజుగారి ప్రపౌత్రులయ్ని రామరాజుగారి పౌత్రులయ్ని తిమ్మరాజుగారి పుత్రులయ్ని చినతిమ్మయ్యదేవ మహారాజులవారికి అవుకు శీమ సామ్రాజ్యం కరరాన్కు చెల్లుతూ వుండ్గాను అవుకు శీమలోని ఆకువాళ్ల అగ్రహారమందు బ్రాహ్మలు పెట్టె శ్రోత్రియం కొను కట్నములు మన్నించి సర్వమాన్యము చెశినారు. యిందుకు రుజువు ఆకువాళ్ల మారికావేరియందుట అరుగు మీద శిలాశాసనపు రాయి వ్రాశి వున్నది.

పైనవ్రాశి వుండె శకసంవత్సరం మాసం తిధి నాడు

సదరు బ్రాహ్మణ చినతిమ్మయ్యా దేవమహారాజులవారు గ్రామ నాయంకర
రాన్కి చెల్లె అప్పుడు శేమలోని అన్నవరమనే గ్రామం భట్టుపానుమంత్ర
రాజు కొండెరు సన్నభట్లకు అగ్రహారముగా యిచ్చి ఆగ్రామాన అగ్రహా
రీకులు చెల్లె శ్రోత్రియం గుత్తకానికెల సదాశివరాయలవారి అనతిని
మన్నించ్చి సర్వమాన్యం చేశినారు. యిందుకు రుజువు అన్నవరం గ్రామం
లో పానుమంత్రరాయని దేవాలయం అంన్నను శిధిలమైన శిలాశాస
నము వుంన్నది. అందులోని పద్యము—

విప్రదత్తంబైన వృత్తికి నాశించు
--- అలబ --- పట్టుకొనుట
దేవతాక్షేత్రంబు తెరువు బోవుట నన్న
ల్లిని గవయగ తలంచుకొనుట
అగ్రహార --- యములు ---
గురువును ---- కొనుట
భటకుటక్షేత్ర ఫల -- --
భాగ్యము కాపట్టు కొనుట
అనుచు నీరీతి -- యము - వనాదివి
ప్రాశిలా శాసనముల వైచె శాత్రి
రమణాతను నెలు భూమిలో రామరాజు
తిమ్మశాస్త్రి శిష్యుని చినతిమ్మ విభుడు—

౧ శా॥ శకం ౧౪౬౭ క్రోధి సం॥ కార్తీకశు౧౫లు

శ్రీమన్ మహామండలేశ్వర సోమవంశాధీశ్వరులయిన్న ఆరవీటి బుక్క

రాజు గారి పౌత్రులయ్యిన్ని రామరాజు గారి పౌత్రులయ్యిన్ని తిమ్మరాజుగారి

పుత్రులయ్యిన్ని జనార్దనయ్య దేవ మహారాజులుగారు త్రిమల నాయంకర

స్థానుకు చెల్లె అవ్వుకు సీమలోని బొడ్డిపల్లి సర్కారు కొండవీటి పాలెం తిరుమల

పురం అగ్రహారానకు చెను ఖ గరిన్ని అళహం పురానుకు చెను ఖ ౯౧౪

వెరసి ఖ ౯౧౪ యీ రెండు అగ్రహారములున్ను యెందులనగరి ని చెప్పె

నాకెలు శ్రోత్రియం మొదలయ్యినది దిగ్దేశాశివరా యలవారి ఆనతిని సర్వ

మాన్యముగా ధారపోసి యిచ్చినారు యిందుకు రుజువు బొడ్డిపల్లి నూరు

గ్రామాన కేశవ స్వామి దేవాలయం నడవలో పేరువు బండమీద శిలా

శాసనం వున్నది —

57 యిదిగాక ఆ గ్రామ కరణం వద్ద దివిలో నున్న దాఖలా

వున్నది: అందులోనకలు ఆ గ్రామం పై షిష్యాతులో తపశీలు వారిగా వ్రాసి

వున్నది:

౧ శా॥ శకం ౧౪౬౬ క్రోధి సం॥ కార్తీక శు ౧౨ లు

శ్రీమన్ ... తిమ్మయ్య దేవ మహారాజులవారు త్రిమల నాయంకర

స్థానుకు చెల్లె అవుకు సీమలోని కొలిమిగుండ్ల అగ్రహారములు చెప్పె

శ్రోత్రియం వేసిన్ని పానకలు రాయలవారి ఆనతిని సర్వమాన్యంగా

ధారపోసి యిచ్చినారు యిందుకు రుజువు కొలిమిగుండ్ల గ్రామాన హనుమంత

రాయుని దేవాలయం వద్ద శిలాశాసనపు రాయి నిలువబడి వు

న్నది.

58 ౧ శా॥ శకం ౧౪౬౮ పరాభవ నామ సంవత్సర ౧౪

శ్రావణ శు ౧౧లు శ్రీమత్ మహామండ్లేశ్వర నంద్యాల తిమ్మయదేవమహారాజులవార్కి సాయంకేరాన్ని పాలించిన ఉదయగిరికి చెన్నై ఘండికోట శివుకు చెన్నై: సర్వమాన్యపు అగ్రహారం వెలుదుర్లను ప్రతినామమైన వెంగళాపురం చన్నవెన్నేశ్వరుడికి శ్రీవత్స గోత్ర ఆశ్వలాయన సూత్ర ఋగ్శాఖాధ్యాయులైన వీరమరాజు కుమారుండు యల్లమరాజు పెదవెలుదుర్లను మగ్గాల దేత్తేది అతకొండ గుహాటి స్థావరము వీరమ రాజయ్య కేశవస్వామి దశమి మహోత్సవాన్ని ధారవోశి యిచ్చినారు. యీయదుకు రుజువు పెదవెలుదుర్ల గ్రామమందున్న కేశవస్వామి దేవాలయం గో-- దివ్వంరాయిమీద వ్రాశివున్నది—

౧ శాలి శకం ౧౪౬౯ అనునేటి ప్లవంగ సం॥ శ్రావణ బ ౩లు ఆత్రేయస గోత్రోద్భవులయ్యిన సోమవంశాధీశ్వరులయ్యిన దాన శాస్త్ర పారాయణులయ్యిన శ్రీమత్ మహామండ్లేశ్వర నంద్యాల శింగరాజుగారి పౌత్రులున్ను నరశింగరాజుగార్కి పుత్రులున్ను అయ్యిన అవుబళయ్యదేవ మహారాజుగారు వృకుకోయిలకుంట శీమ చెల్లుతూ వుండగాను వేసుబాటు వృత్తం రెండు పదుగుల దూరమున ఋ॥ దద్దనాల అనే అగ్రహారమును దికిపెట్టె శ్రోత్రియం మొదలయ్యినది మన్నించి సర్వమాన్యంగా చేశినారు. యిందుకు రుజువు సదరహి అగ్రహారము మారా ముందర గోపాలస్వామి దేవాలయం వద్ద శిధిలమైన శాసనం వున్నది. యిదిగాక అగ్రహారీకుల వంశీకులైన చిన్నంభట్ల వద్ద అరుతా టాన్స్కీకు రాగి నన్ను వ్రాశివున్నది. అందుకు అలావుదా వ్రాశివున్నది

శా॥ శకం ౧౪౬౯ ప్లవంగ నామ సంవత్సరం శ్రావణ బ॥ ౩ సో
మవారము నాడు అత్రేయస గోత్రోద్భవులయ్ని, సోమవంశాధీశ్వరు
లయ్ని దానశాస్త్ర పారాయణులయ్ని శ్రీమన్మహామండలేశ్వర
నంద్యాల శింగరాజుగారి పౌత్రులున్ను నరసింగరాజుగారి పుత్రు
లున్ను అయిన చిన అవుబళయ్య దేవమహారాజులుంగారు తమ
నాయంకరానకు చెల్లే కోవిలకుంట సీమలోని భీమునిపాడు అగ్ర
హారీకులు నగరికి చెప్పి శ్రోత్రియం మొదలయ్నది రఘుపతిరాజులకు
న్ను అవుబళరాజులకున్ను పుణ్యంగాను సర్వమాన్యం చేసినారు
యిందుకు రుజువు భీమునిపాడు గ్రామం కోటలో ఆంజనేయస్వామి
దేవాలయంలో శిలాశాసనం వున్నది. యిదిగాక అగ్రహారికు
లవద్ద తవిదెలో నున్న రుజువు వున్నది. అందుకు నకలు సహా
ఆగ్రామం కైఫీయత్తులో తపసీలు వారిగా వ్రాసి వున్నది.

౧ శా॥ శకం ౧౪౬౮ పరాభవనామసంవ
త్సరం మాఘ బ ౩ం శ్రీమన్మహామండలేశ్వర నంద్యాల తిమ్మయ్య
దేవమహారాజులవారు అమరానకు పాలించిన ఘండికోట సీమ
లోని ముద్దనూరు వుప్పలపాడు గ్రామాన్ని ప్రతినామమై మల్లి
సముద్రమందు విప్రుని నాగోజులు తమ ఆగ్రామాన యిచ్చె వర్తన
చెన్నకేశవస్వామికి మండపం కట్టకానుకున్ను అమృతపల్లె మన్ను
ధారవోసి యిచ్చినారు యిందుకు రుజువు వుప్పలూరు గ్రామాన పీర్ల
చావిడివద్ద శాసనం వున్నది —

59 ౧ శా॥ శకం ౧౮౬౯ ప్లవంగ స॥ములో శ్రీ
మత్ మహామండలేశ్వర నంద్యాల చిన అవుబళయ్య మహారాజులుగారు
తమకు చెల్లె కొతిలకుంట సీమలోని అబ్లూరుగ్రామం మంగళ్ళకు విజయ
నగరంలో రాయసింహాసనా మంగళ్ళకొలానికి తట్నం మన్నించి
యీప్రకారం అబ్లూరు మంగళ్ళకున్ను మన్నించినారు యిందుకురు
జువు అబ్లూరు వూరువాకిళ్ళ పశ్చిమంగా శిథిలమైన శాసనం వున్నది—

౧ పైనవాకిళ్ల శ్రీమత్ మహామండలేశ్వర నంద్యాలచి
న అవుబళయ్య మహారాజులుగారు తమకు నాయంకరానకు చెల్లె
కొతిలకుంట సీమను మంగళ్ళకున్ను మొదలయ్యింది రాయసింహా
సనమన్నించి నప్రకారం మన్నించినారు యిందుకు రుజువు వేసబా
లో అంకాలవాని బావడిముందర శిథిలమైన రాయి తునక మీద
వ్రాసి వున్నదిగాని శకసంవత్సరం అగుపడలేదు.

౧ శా॥ శకం ౧౮౬౯ ప్లవంగ నామసంవత్సరము
ఆషాఢ శు౧౧లు శ్రీమత్ మహామండలేశ్వర అచ్చిరాజు కొమారుడు
అనుమంత్రయ్యగారు తిరుమలరాజు గద్దెంరాజువారికి యెర్రగుడి
నాయంకరానకు చెల్లుతూ వుండగాను ఆగ్రామాన రాజు పుణ్యా
గాను చలివేంద్రకు నీళ్లు వెళ్ళే వారికి మడి ౯౧ సెను ౬౧ మాన్యా
యిచ్చినారు యిందుకు రుజువు యెర్రగుడి గ్రామాన వినాయకుని
దేవళం యెదుట చలివేంద్ర దానికి వ్రాసి వున్నది—
౧ శా॥ శకం ౧౮౬౯ ప్లవంగనామ సంవత్సరము

లో నంద్యాల శింగరాజుగారి పౌత్రులయ్ని నరశింగరాజుకు పుత్రు
లయ్ని అహోబళయ్యదేవమహారాజులవారు కోవెలకుంట్ల యేలుతూ
వుండగాను కసుబాకు వుత్తరం సమీపంగా హరి బెచిరాకు గా వుండె
గొబ్బూరు నూతల గ్రామం గంద్రపుచంద మీసరగండ భట్టు గోపరాజు
రామరాజు పౌత్రులయిన నృశింహరాజుకు పుత్రులయ్ని అనం
తరాజుకు సర్వమాన్యం అగ్రహారం ధారవాశి యిచ్చినారు. యిందుకు
దాఖలా తా॥ మజకూరు మొ॥ జోశ్యదరాశిలో వుండె దద్దనాల
చిన్నంభట్లవద్ద ఆగ్రామం కైఫీతు వున్నది. అందులో వకభాగం తా
మ్రపుమీద తెలుగు వ్రాతాను వకభాగం తెలియని అక్షరాలున్న
వ్రాశి వున్నది. అందుకు నకలు ఆలాహిదా వ్రాశివున్నది.

౧ శా॥ శకం. ౧౮౬౬ ప్లవంగనామసంవత్సరమందు
మొ॥ భీమునిపాడు అగ్రహారీకులకు కసుబాకు పడమర వేములపాడు
అనే గ్రామమున్న అగ్రహార సర్వమాన్యముగా సదాశివరాయుల
వారు ధారవాని యిచ్చినారని దద్దనాల చిన్నంభట్లు వేములపాటి అగ్ర
హారీకులకు యిచ్చినగ్రామకైఫీతు ఆయకట్టు మొదలయ్నది వ్రాశ్నతా
మ్రపుట పుస్తకంలో వున్నదిగాని ఆగ్రామంలోగల హరిహరరాయుల
వారిప్రభుత్వాలనె శకం ౧౨౯౧ స॥ అగ్రహారం చేశి యిచ్చినట్టు
గా భీమునిపాటి అగ్రహారీకులవల్ల వినబడినది యిదిగాకు వేముల
పాడు గ్రామంలోగల కరిణీకం చేస్తున్న వారి వంశజుడు వారిదె
వరాయనివద్దె గ్రామకైఫీతు హాగిద్దాల పుస్తకం ఆయకట్టు సహా

గా వ్రాసి వున్నది గనుక సదాశివరాయలనాడు అగ్రహారం యి
చ్చినా విరోధం తెలిసి వుంటె మన్నించి వుందురు -- ని విరి
అగ్రహారం దారవోసినట్టు తోచలేదు. ఆగ్రామం బాపయ రెండు
వేదిశల నటేయున్న ఆలాహాదా వ్రాసి వున్నది—

౧ శా॥ శకం ౧౪౭౦ కీలక నామ సంవత్సరం
మాఘ శు ౨ లు శ్రీమన్ మహామండలేశ్వర ఆత్రేయస గోత్రపవిత్రు
లయ్ని సోమవంశాధీశ్వరులయ్ని శ్రీకృష్ణ పాదారవింద ద్వితీయ్య
శేవములయ్ని నిస్సీమ భూదాన చక్రవర్తులయ్ని పరమధార్మికులు
లయ్ని పదవాక్య ప్రమాణజ్ఞులైన ఆరవీటి బుక్క రాజుగారి ప్ర
పౌత్రుడు తిమ్మరాజుగారి పౌత్రుడు తిమ్మరాజుగారి పుత్రుడు
చినతిమ్మ య్యదేవ మహారాజులు గారు పెండికొండ దుర్గం కింద
తాళ్ళ పొద్దుటూరి సీమలోని కొర్రగ్రామం తమకు శెల్లె అవుతూసీమ
లోని చినయమ్మగారి శేరణాలకు ప్లవంగ సంవత్సరాన క---కై
మాన్యాలమేన్న వృత్తిమాన్యాలమున్న వరిమళ్ళమున్న కొంన్నిపా
ళ్ళకు త్రివాచకంగా సర్వమాన్యంగా మన్నించి యిందుకు దాఖలా
చినయమ్మగారు గ్రామంలో యున్న కేశవస్వామి దేవాలయం ద్వారం
వద్ద శిలాశాసనం వున్నది—

౧ శా॥ శకం ౧౪౭౦ కీలక నామసంవత్సరం మా
ఘ శు ౧ ౨ లు కైన ప్రాశన ప్రకారం చినతిమ్మయ్యదేవ మహారాజులు
గారు తమకునాయంకరాన్ను చెల్లె అవుతూ సీమలోని నిడుచన

దట్ల గ్రామ కరణాలకు న్ను ప్లవంగ సం॥లో కరిణికె మాన్యాములు్
న్ను వృత్తిమాన్యాములున్ను వరిమళ్లు మన్ను కొన్ని భూములు మన్నించి
నారు యిందుకు రుజువు మొ॥ నిడుబనదట్ల గ్రామం చెన్నకేశవస్వామి
దేవాలయంలో ద్వార దక్షిణపు ప్రక్కను శిలాశాసనము వున్నది-

౧ శా॥ శకం ౧౪౯౨ అగునేటి సాధారణ

నామ సంవత్సరం చైత్ర బహుళ ద్వాదశిలు శ్రీమన్మహా మండలేశ్వర
ఆత్రేయస గోత్ర పవిత్రులయ్ను సోమ వంశాధీశ్వరులయ్ను శ్రీకృష్ణ
పాదారవింద ద్వితీయ్యా కేవములయిన నిశ్శంక ప్రతాప చక్రవర్తులయ్ను పరమ
ధార్మికులయ్ను పరవాక్య ప్రమాణజ్ఞులైన అరవీటి బుక్కరాజుగారి
ప్రపౌత్రులయ్ను తిమ్మరాజుగారి పౌత్రులయ్ను తిమ్మరాజుగారి పుత్రులయ్ను
చిన తిమ్మయ్యదేవ మహారాజులుగారు తమకు చెల్లె అవుకు శీమలోని ఇవ
యిం మ్మనూరను అహోబిలస్వామికి భూస్థితి యిచ్చినట్లుగా వున్నది
యిందుకు రుజువు గ్రామంలో ఆంజనేయస్వామి వద్ద శిథిలమైన శాసనం
వున్నది. అందుల అక్షరాలు పోయివుండెందువల్ల సరిగా అర్థయం కా
లేదు

శక ౧౪౯౨ సాధారణ నామసంవత్సరములో

పుండికోట శీమలోని పెదవెంకయలనకు ప్రతినామమైన వెంగళాపురం సర్వ
మాన్యపు అగ్రహారమందు హరిహరాదులు విప్రుని నోడుకొన్నత్తను ఈ
గ్రామాన వచ్చె కరణాలు ధారవాని యిచ్చినారు. యిందుకు రుజువు పెద

వేణుగుర్ల గ్రామాన కేశవస్వామి దేవాలయమునకు వుత్తరపు తట్టు శిధి
లమైన శాసనం స్తాలి పడివున్నది.

శా॥ శకం 1823 ఆనందనామ సంవత్సరమందు

శ్రీలక్ష్మీభూవరుండైన పతేలభూవరు -- భాగవతార్థసుండైన పారిద్ధి
నహరాయణుండైన రామరాజు పౌత్రుండై మూర్తిరాజు పుత్రుండైన
శ్రీకృష్ణమరాజుగారు కొవిలకుంట చెలతూ వుండగాను అందువుండే
పాండురంగ విఠలేస్వామికి చింతకుంట పొలిమేరను స్వామి తిరునాళ్ల
మహోత్సవాను - చేసుకుటన్న అవభృథస్నాన వసంత్సవైభవ దీక్షా
బిద్ది శావలకు కట్టిదైన వనమంటప స్థలమందు ఉమ్మాయి మహోత్సవా
లమందు చెనుకు 02 వుభయం 0కు గా1 పుష్పాల తోటకు కొవిల
కుంట పొలములో 9౨ వెరశికు గా1౭ స్న్ సూర్యోపరాగ పుణ్యకా
లమందు శ్రీకృష్ణానది తీరమందు ధారాపూర్వకముచ్చినారు యిందుకు
బుజువు కొవిలకుంటకు పడమర సమీపం పాండురంగస్వామి దేవాల
యంలో మహాద్వారమువద్ద చింత్రమాని దక్షిణం పడిపోయిన
శిలాశాసనము వున్నది. గాని అందులో శకసంవత్సరం వ్రాసిన మట్టుకు
రాయి తునకి యెక్కడనో పోయినది. గనుక విష్ణు వ్రాశిన శాసనం
దాఖలాచేస్తూ శకం సమూదు వ్రాశినాను.

1 శాశకం 1823 అగుకేటి ఆనందనామ

సంవత్సర శ్రావణ బ 30 లు మూర్తిరాజు శ్రీకృష్ణమరాజుగారికి—

కోవిలకుంట శీమ చెల్లుతూ వుండ్రుగాను తసుబాకు పశ్చిమం సమీపం
గా వుండే మొవుజె సవుదరదిన్నె అనే గ్రామము శ్రీమత్ మహామండలే
శ్వర సూర్యవంశ సంభవిత కాశ్యపగోత్ర ఆపస్తంబసూత్ర యజు
శ్శాఖాధ్యాయులైన గోబ్బూరి కొండ్రాజుగారి పౌత్రులు, తిమ్మరా
జుగారి పుత్రులు కొండ్రాజుగారు కౌండిణ్యస గోత్ర ఆపస్తంబసూత్ర
యజు శ్శాఖాధ్యాయులయ్ను సవదరదిన్న తిమ్మయ్యగారి పౌత్రులు
శ్రీరామయ్యగారి పుత్రులు కొండయ్యగారికి చౌదరదిన్నె వూరిముం
దర ధర్మగానికిపైన్ని నీళ్ళు ఇత్తె నిమిత్తం చెను ౧ తూం ౯-౻ం
-- మాన్యం యిచ్చినారు యిందుకు దాఖలా చవసరదిన్నె గ్రామంలో
గోపాలస్వామి దేవాలయం వద్ద శాసనం వున్నది.

౧ శా॥ శకం ౧౪౨౪ అగునేటి విరోధికృతునా
మసంవత్సరం ఆషాఢ శు ౧౫లు శ్రీమత్ మహామండలేశ్వర యఱ్ఱగుడి
తిరుమలరాజయ్యగారికి యఱ్ఱగుడి గ్రామం నాయంకరానా చెల్లు
తూ వుండగా కొపినాథస్వామికి నగరువేట్టిం౦చినందుకు తిరుమల
రాజుగారి ఆనతిని నాగరాజు బసువరాజుగారి ఆనతిని బసవ
రాజు కుమారుడు విఠలరాజు నగరువేట్టి వాకపల్లి ఖోజుకుతిమ్మా
బత్తుని కొడుకుల్లు భోజుపన్ను చెను ఖ౦॥౦ వరిమడి ౯౧ మాన్యా
యిచ్చినారు యిందుకు రుజువు గోపినాథుని దేవాలయం రంగమంటపం
గోడరాతికి శాసనం వున్నది —

౧ శా॥ శకం ౧౪౨౯ పరిధావి సంవత్సరములో

విప్రవినోదులు తమకు గద్దంరాజువారి యర్రగుడి విద్యా మహాజనములు
యిచె వర్తనలు యర్రగుడి గోపినాథునికి ద్రాకశాశి యిచ్చినారు యిందుకు
రుజువు రంగమంటపంలో తూర్పుగోడకు శాసనం వున్నది

౧ పైనవ్రాశిన గద్దంరాజు తిరుమలరాజు గారికి
యర్రగుడి గ్రామం చెల్లుతూ వుండగానె తిరుమలరాజుగారు ఆనతిని
గ్రామానికి దక్షణం వకపరుగుదూరమున కొండపైన వరన్నపల్లె చెంబరాము
గ్రామానికి వుత్తరంగా తిరుమలరాజపురమనె గ్రామం నిర్మించి పొలి
62 మేర ఆయకట్టు మాన్యాలు యెరుపరిచి మాన్యాలవారికి చెనుకు ౧-
గానె నిలిచినది పొలం ఖ ౧। సాగించి ఆపైది శ్రీమదఖిలాండ
కోటి బ్రంహ్మాండ నాయకులయిన యర్రగుడి గోపినాథస్వామికి ఆ
రునాళ్ల నైవెద్యానికి సమర్పించినారు యిందుకు దాఖలం సరప్పరా
వీరంగలకు వుత్తరం దిగవ పుట్టుబండపైన వ్రాశె వున్నది

౧ శాలి శకం ౧౪౨౩కి ప్రమాదీచనామ
సంవత్సరం ఫాల్గుణ శు ౧౩లు శ్రీమదఖిలాండకోటి బ్రంహ్మాండనా
యకులయిన అవ్వమ లక్ష్మీ చెన్నరాయునికి ఆత్రేయసగోత్ర ఆపస్తం
బసూత్ర అరవీటి బుక్కరాజుంగారి ప్రపౌత్రులయిన రామరాజుగారి
పౌత్రులు తిమ్మరాజుగారి పుత్రులు చినతిమ్మయ్యదేవమహారా
జులుగారు తమకు నాయంకరానకు వచ్చె అవ్వమనను అకెముళ్ల
పొలిమెర నున్న అవ్వమ విల్లూరు పొలిమెర సహాగాను చెనుకు ౧॥

వది పడవది ॥- యేకాదశి పుణ్యకాలమందు స్వామి తాంపుర మాన్యాల్లు
౨ అంత్రికు దక్షిణాం చింత్త గ సహాగా యిచ్చినారు యిందుకు రుజువు
అవుమల్లో లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయం యెదుట శిలాశాస
నం వున్నది.

౧ శా॥ శకం ౧౮౩౬ ఆనంద నామ సంవత్సరం
చైత్ర శు॥ ౧౦ లు విప్రవినోదులు గోవిందయ్య మొదలయ్యినవారు కోవిల
కుంటను మహాజనాలు తమకు యిచ్చె త్యాగవర్తనాలు కోవిలకుంట
పాండురంగ విఠలేశ్వరునికి శ్రీరామ జయంతినాడు సమర్పించినారు.
యిందుకు రుజువు ఆంజనేయస్వామి దేవాలయములో శిలాశాసనము
వున్నది.

౧ శా॥ శకం ౧౮౩౬ అగునేటి ఆనందనామ
సంవత్సరం చైత్ర శు౧౦ విప్రవినోదులు తమకు భీమునిపాడు
గ్రామంలో మహాజనాలు యిచ్చె త్యాగవర్తనలు భీమునిపాటి
గోపాలకృష్ణస్వామికి ధారవోశి యిచ్చినారు. యిందుకు రుజువు భీముని
పాడు గ్రామం కోటలో హనుమంత్తరాయదేవాలయం పైతట్టు రంగమం
టపం బంత్తమె ప్రాకి వున్నది

౧ శా॥ శకం ౧౮౩౬ అగునేటి ఆనంద
నామసంవత్సరం చైత్ర శు౧౧ గురువారం ఆత్రేయస గోత్ర
ఆపస్తంభ సూత్ర యజుశ్శాఖాధ్యాయులైన సోమవంశాధీశ్వరులయిన

శ్రీమత్ మహా మండలేశ్వర రామరాజయ్య పుత్రులయిన తిమ్మ
య్య దేవ మహారాజులు గారు శ్రీవత్స గోత్ర ఆపస్తంబసూత్ర యజు
శ్శాఖాధ్యాయులయిన తిరుమలయ్య గారి పౌత్రులయిన్ని అన్నమ
య్య గారి పుత్రులయిన అప్పు బళయ్య గారికి యిచ్చిన భూదాన
ధర్మశాసనం యెటువంటెనె. తిమ్మయదేవమహారాజులుగారు తమకు
శ్రీసదాశివదేవమహారాయలవారు నాయంకరానకు పాలించిన
గిద్దలూరు సీమలోని తాళ్ళపాడ గ్రామంలో ఖ౧ క్షేత్రం వుప్పువా
యలపల్లె పొలిమెరలో ఖ౧ వుభయం ఖ౨ రెండు పుట్ల క్షేత్రం
మున్ను తమ తండ్రి తిమ్మరాజయ్య గారికిన్ని తమ తల్లి -- అమ్మ
వారికి పుణ్యంగాను ధారవోసి యిచ్చినారు. యిందుకు రుజువు గ్రామం
వూరు వాకిటి శిలాశాసనం శిధిలమైనది వున్నది.

సదాశివరాయల ప్రభుత్వంలోనె ఘండికోట
మొదలయిన కొంత రాజ్యం గండికోట పెమ్మసాని తిమ్మానాయుడు
యేలుతువుండి కోవిలకుంటను దూరాగమున
తనపేరట తిమ్మానాయునిపేట అనే గ్రామం నిర్మించి వసతిపాటకట్టు
న్ను వెలయించినాడు యిందుకు రుజువు ఆవూరు గ్రామపేరిటారం
ప్రధమశాఖ బ్రాహ్మడు యల్లప్ప వద్ద వుండె తాపిశిలా ప్రాశి వుం
న్నది.

౧ శాలి శకం ౧౪౨౨ అగునాటి

ఆనంద నామ సం॥ పుష్య బ॥ - లు స్వస్తిశ్రీ ప్రవర్తత శ్రీస్వ
యంభువ శ్రీలింగ చక్రవర్తి శ్రీమల్లికార్జున మహాలింగదేవ
దివ్య శ్రీపాద పద్మారాధకులయిన శ్రీశైలాద్యసమాది దేవా పృథ్వి
మహాత్తుములైన శ్రీ అజాతి వీరశైవ బిక్షావృత్తి అయ్య
వారి శిష్యులైన సంగ్నాల పెద్ది వీరయ్య యిచ్చిన శాసనం
తమకు బిక్షవృత్తి అయ్యవారు పాలించిన యర్రగుడి గ్రామం భోగ
శ్వరుస్వామికి ధారవోశి యిచ్చినారు. యిందుకు రుజువు యర్రగుడి
గ్రామానుకు తూర్పున యెదుట విష్ణుశ్వరుని దేవాలయం వద్ద
నిలవపాతివుండే రాయి మీదవ్రాశినది—

౧ శాలి॥ శకం ౧౪౭౯ పింగళనామసం
వత్సరం ఫాల్గుణ శు ౧౧ లు శ్రీమత్ మహామండ్లేశ్వర రామరాజు
తిరుమల రాజయ్యదేవ మహారాజులుగారు తు - - ల పేట గ్రామం
మంగళవాద్యాలు పెట్టె కానికె - ములు మొదలయ్యినది మన్నించి
నారు

౧ శాలి॥ శకం ౧౪౭౯ పింగళనామసంవ
త్సరం ఆషాఢ శు ౧౧ లు దున్నపాటి చంబులదిన్నె యుసు వల్లం
గోపిశెట్టి కొమారుడు తిమ్మశెట్టి శ్రీ జనార్దనస్వామికి ౩౹౩॥
చేను మాన్యం యిచ్చినాడు. యిందుకు రుజువు గ్రామానుకు పడమర
సమీపంగా సోమవేషం గద్దెన జనార్దనస్వామి దేవాలయం

— ఇటువంటి సన్నదులు రాయిమూరంచ వ్రాసియున్నది—

౧ శాలి॥ శకం ౧౪౭౯ పింగళ నామ సం॥ ఫాల్గుణ
శు ౧౩ లు శ్రీమత్ మహామండలేశ్వర రామరాజు తిరుమలరాజయ్య
దేవ మహారాజులుంగారు ఆత్మకు నాయంకరానకు చెల్లె అవుకు
సీమలోని మంగళవాజుల్కు శ్రీ సదాశివరాయులవారు రాయ
సింహాసనానకు చెల్లె సీమలపల్లాను మంగలవాజలవార్కు కానుక
కట్నం మొదలయ్యినది మన్నించిన ప్రమాణ తామున్ను అవుకు సీమలోని
నిదుబనదట్ల గ్రామం మంగలవాజులు పెట్టె ఆసవెచ్చం దొమ్మరివన్ను
కానుక మొదలయ్యినది మన్నించినారు. యిందుకురుజువు వూరిముందర
కేశవస్వామి దేవాలయం మొదట శాసనం వున్నది—

64 ౧ శాలి॥ శకం ౧౪౭౯ అగునేటి వెళంబుత్తి
నామ సంవత్సరము మార్గశిర బహుళ శ్రీమత్ మహామండలేశ్వర
రామరాజు తిరుమలరాజయ్య దేవమహారాజులుగారు ఆత్మకునాయం
కరానకు చెల్లె అవుకు సీమలోని పారగ్రామం కొండెమ్మనూరు
మంగళవాజుల్కు శ్రీ సదాశివరాయలవారు విజయనగరం రాయ
సింహాసనానకు చెల్లె సీమలపల్లాను మంగళవాజుల్కు కానుక
కట్నం మొదలయ్యినది మన్నించిన ప్రమాణ తాముమన్ని కొండె
మ్మనూరు మంగలవాజులకె దొమ్మరివన్ను ఆసవెచ్చం మొదలయ్యి
ది మన్నించినారు. యిందుకు రుజువు గ్రామం చిన్నకేశవస్వామి

